


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 358 పేజీలు: 8+16 వెల: 8.00





రిపబ్లిక్ వేడుకలకు ముస్తాబైన తెలంగాణ శకటం

## భారత్ పర్వ్‌లో ప్రదర్శించే తెలంగాణ శకటం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి25:** జనవరి 26 భారత రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో రిపబ్లిక్ వేడుకలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించే భారత్ పర్వ్‌లో ప్రదర్శించే వివిధ రాష్ట్రాల శకటాల జాబితాలో తెలంగాణ శకటం కూడా చేరింది. ఒక రోజు ముందు(శనివారం) శకటాల ప్రదర్శన రిహార్స్ చేశారు.

# ఒకేసారి 4 కొత్త పథకాలు

>> జరిగేలా చూడాలని. గ్రామాల్లోని లబ్ధిదారులకు పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజమైన లబ్ధిదారులలో ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని, అనర్హులకు లబ్ధి చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిఎం సలహాదార్ వేం నరేందర్‌రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కమాండ్ కంట్రోల్‌లో జరిగిన సమీక్ష సమావేశ వివరాలను తెలిపేం దుకు మంత్రులు డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్‌సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహంచారు. నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరో సా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఈ పథకాలను జనవరి 26న లాంచనంగా ప్రారంభించబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకొని అర్హు లందరికీ లబ్ధి చేకూర్చాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. లక్షలాది సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి జనవరి 26న అత్యంత పరమ పవిత్రమైన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈ సంక్షేమ పథకాల అమలును ప్రారంభిస్తున్నామని తెలి పారు. ఇచ్చిన మాట మేరకు పథకాలు అమలు చేస్తున్నామని తెలి పారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని నూరు శాతం ఆ గ్రామంలో ఈ నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. లక్షలాదిగా వచ్చిన దరఖా స్తులను కంప్యూటర్లలో ఎంట్రీ చేసి అర్హులను గుర్తిస్తామని, మార్చి మాసం వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసా గుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా, భూమిలేని నిరుపేద, 20 రోజులపాటు ఉపాధి హామీ పనికి వెళ్లిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ఉదాత్త ఉన్నతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం సంక్షేమ రాజ్యం అని తెలిపారు. గ్రామసభలు నిర్వహించి అర్హత కలిగిన లబ్ధిదారుల వద్ద దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఆదివారం రాష్ట్రంలో 4 కొత్త పథకాలు ప్రారంభిస్తామని మరోసారి స్పష్టం చేశారు. రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పథకాలు ప్రారంభిస్తామన్నారు.

**అర్హులదరికీ పథకాలు:** అర్హులైన లబ్ధిదారులందరికీ పథకాలు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. వ్యవసాయయోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందిస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం అందిస్తామని పేర్కొన్నారు. ఆదివారం మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని వివరించారు.

**అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు :** రేపు మండలానికి ఒక గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రారంభిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందజేస్తామని చెప్పారు. ఎంపిక చేసిన గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలు ప్రారంభిస్తామన్నారు. ఇచ్చిన రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు.

**ఇది ప్రజల ప్రభుత్వం పేదల ప్రభుత్వం :** ఇది ప్రజల ప్రభుత్వం, పేదల ప్రభుత్వమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ 4 పథకాలు ఇస్తున్నామన్నారు. ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో చేస్తామని మంత్రి చెప్పారు. అనర్హులు ఎవరైనా సంక్షేమ పథకం పొందినట్లు తెలిసే వారిని జాబితాను తొలగిస్తామని పేర్కొన్నారు.

## నలుగురు కొత్త జడ్జిలు పదవీ స్వీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి25:** తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు శనివారంప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నంది కొండ నర్సింగ్ రావు, జస్టిస్ ఇ. తిరుమల దేవి, జస్టిస్ బి.ఆర్. మధుసూదన్‌రావుతో హైకోర్టుసీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.

## ట్యాంక్‌బండ్ వద్ద గద్దర్ విగ్రహం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** ప్రపంచ కళాకారుడు, కవి, రచయిత, ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తలపెట్టింది. తెలంగాణ ఉద్యమంలో కీలకభూమిక పోషించిన కళాకారుల్లో గద్దర్ అగ్ర భాగాన ఉన్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గద్దర్ పేరిటీ సినీ అవార్డులను ఏర్పాటుచేసి గౌరవించింది. అంతే కాకుండా ట్యాం క్‌బండ్, హుస్సేన్ సాగర్ పరిసరాల్లో గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి గౌరవించాలని ప్రభు త్వం భావిస్తున్నది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మున్సిపల్ పరిపాలన, పట్టణా భివృద్ధి శాఖకు మౌఖిక అదేశాలు జారీచేశారు. ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలాల ఎంపికపై జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

### పుణేలో కొత్త వైరస్ జిబి సిండ్రోమ్

**పుణే, జనవరి 25:** ప్రపంచదేశాలు ఇప్పటికే పలు వైరస్‌లతో సతమతం అవుతుంటే భారత్‌లో ఇపుడు కొత్తగా మరో వైరస్ బయటపడింది. తాజాగా మహారాష్ట్రలోని పూణె ఆసుపత్రుల్లో 73 కేసులు బయటపడ్డాయి. వీరిలో 14 కేసుల్లో తీవ్రత ఎక్కువ ఉన్నట్లు గుర్తించడంతో కేంద్రం కూడా అప్రమత్తం అయింది. కేంద్ర వైద్యఆరోగ్యశాఖనుంచి ప్రత్యేక ప్రతినిధిబృందంఇపుడు పూణెకు చేరుకున్నారు. ఇంటింటా సర్వేనుప్రారంభించారు. ఈ వైరస్ వివరాలపై ఇప్పటికే విచారణను ప్రారంభించారు. గులియన్ బార్‌సింద్రోమ్(జిబిఎస్) అనిచెపుతున్న ఈ వైరస్ చికిత్స తో నివారించుకోవచ్చని అధికారులు చెపుతున్నారు. నాలుగురోజుల్లోనే నాలుగురెట్లు కేసులు పెరిగాయి. ప్రాథమికంగా 26 కేసులను గుర్తించిన అధికారులు వీటిలోపెరుగుదలను కూడా గుర్తించారు. అయితే జిబిఎస్ కారణంగా ప్రాణహానిలేదని, ఇప్పటివరకూ మృతిచెందినట్లు ఒక్కకేసుకూడా నమోదుకాలేదు.

# జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

>> మాట్లాడారు. రాజీనామాలకు వైసీపీకి న్యాయం చేయలేకపోతున్నందుకే రాజీనామా చేశానన్నారు. జగన్ కు చెప్పే రాజీనామా చేస్తున్నానని ఆయన వద్దన్నారని.. పార్టీ అండగా ఉంటుందని చెప్పారన్నారు. కానీ తాను మాత్రం రాజీనామా నిర్ణయం మారదని చెప్పానన్నారు. తాను నీతి, నిజాయితీగా బతకాలనుకుంటున్నానని, చెడ్డపేరు తెచ్చుకోవడం ఇష్టం విజయసాయిరెడ్డి చెప్పుకొచ్చారు. ప్రస్తుత పరిస్థితుల్లో అబద్దాలు చెప్పకపోతే రాజకీయాలు చేయడం కష్టమని, అబద్దాలు చెప్పలేక రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానన్నారు. బెంగళూరు, విజయవాడ, విశాఖల్లో ఒక్కో ఇల్లు ఉంది కానీ.. ఇంకేమీ లేదన్నారు. తన కుమార్తె, అల్లుడికి వేల కోట్లు ఉన్నాయని వారి ఆస్తులు తనకు ఆపాదిస్తే ఏమీ చేయలేనని చెప్పుకొచ్చారు. చంద్రబాబును రాజకీయంగా వ్యతిరేకించాను తప్ప.. వ్యక్తిగతంగా వైరం పెట్టుకోలేదని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. చెన్నైలో ఉన్నప్పటి నుంచి పవన్ కల్యాణ్ తో పరిచయం ఉందన్నారు. కేసుల మాఫీ కోసం రాజీనామా చేశానని అంటున్నానని.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ కేసుల్లో అప్రూవల్ గా మారలేదన్నారు. కూటమి ప్రభుత్వం చాలా కేసులు పెట్టిందని.. అయినా ధైర్యంగా ఎదుర్కొంటానన్నారు. పోర్టు కేసుతో తనకు సంబంధం లేదని సాయిరెడ్డి చెప్పుకొచ్చారు. వైసీపీలో తన ప్రాధాన్యాన్ని ఎవరూ తగ్గించలేరన్నారు. జగన్ కేసులో అప్రూవర్ గా మారాలని తనపై ఒత్తిడి వచ్చిందని విజయసాయిరెడ్డి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. లుకౌట్ నోటీసులు కూడా జారీ చేశారని వివరించారు. తన రాజీనామాతో కూటమికే లాభమని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కాకినాడ పోర్టు అంశంలో తనపై కేసు నమోదు చేశారని చెప్పారు. తనపై లుకౌట్ నోటీసులు జారీ చేశారని తెలిపారు.

కేవీ రావుతో తనకు సంబంధాలు లేవని సాయి రెడ్డి స్పష్టం చేశారు. విక్రాంత్ రెడ్డిని కేవీ రావు వద్దకు తాను పంపించలేదని అన్నారు. సీఐడీ తనను విచారణకు పిలవలేదని తెలిపారు. రాజకీయాల నుంచి తప్పుకుంటే తాను బలహీనుడిగా మారుతానని... అలాంటప్పుడు రాజీనామా చేస్తే తనను కేసుల నుంచి ఎందుకు తప్పిస్తారని ప్రశ్నించారు. న్యూస్ ఛానల్ పెట్టే అంశంపై పునరాలోచన చేస్తానని చెప్పారు. బెంగళూరు, విజయవాడలో ఒక్కొక్క ఇల్లు, వైజాగ్ లో ఒక అపార్ట్ మెంట్... ఇవే తన ఆస్తులని తెలిపారు. బీజేపీ ఎంపీ పదవి గురించి కానీ, గవర్నర్ పదవి గురించి కానీ తనకు ఎవరి నుంచి ఎలాంటి హామీలు లేవని చెప్పారు. కాగా జగన్ మోహన్ రెడ్డి అత్యంత ప్రజాధరణ కలిగిన నాయకుడని, తనలాంటి లాంటి వాళ్ళు 1000 మంది పార్టీ మారిన..ఆయనకి ప్రజాదరణ తగదని విజయసాయిరెడ్డి అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని రాజ్యసభ చైర్మన్ కు అందజేయగా దానిని ఆమోదించారు. విజయసాయి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయినట్టు రాజ్యసభ బులెటిన్ విడుదల చేసింది. విజయసాయిరెడ్డి రాజీనామా వ్యవహారం ఇలా ఉండగా, వైఎస్ వివేకా ఘటనపై కూడా ఆయన స్పందిస్తూ మరికొన్ని సంచలన ప్రకటనలు చేశారు. వివేకానందరెడ్డి చనిపోయినట్టు తెలిసి షాక్‌అయ్యానని, వెంటనే అవినాష్‌రెడ్డికి ఫోన్ చేసి వివరాలు అడగగా, అవినాష్ మరో వ్యక్తికి ఫోన్ ఇచ్చారని, ఆ వ్యక్తి గుండెపోటుతో వివేకా చనిపోయినట్టు తనకు చెప్పారని సాయి రెడ్డి వెల్లడించారు. ఫోన్‌లో వచ్చిన సమాచారమే మీడియాకు చెప్పానని ఆయన స్పష్టం చేశారు.



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన ఇండొనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

## ద్వైపాక్షిక బంధం మరింత పటిష్టం

### భారత్, ఇండొనేసియా దేశాల అధినేతలు వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత్ ఇండోనేసియా దేశాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతంచేసుకోవాలని రెండు దేశాలునిర్ణయించాయి. రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్యరంగాల్లో పరస్పరం మేలుజరిగేవిధంగా ముందుకువెళ్లాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ప్రధానిమోడీ మధ్య జరిగినసమావేశంలో ఒప్పందం కుదరింది. సుబియాంతో మూడురోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లోజరిగే రిపబ్లిక్‌డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన తర్వాత ఇరుదేశాధినేతలు మీడియాతోమాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలకభాగస్వామి అని మోడీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తోపాటు ఇండోపసిఫిక్‌కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంతప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలు పటిష్టంచేసుకునేందుకు రెండుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించామని మోడీ తెలిపారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్ ఇండోనేసియా కలిసి పనిచేయబోతున్నట్లు చెప్పారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో చైనా నౌకల సంచారం పెరుగుతున్న నేపత్యంలో సముద్ర రక్షణను బలోపేతంచేసే దిశగా ఇరుదేశాలమధ్య కీలక ఒప్పందం జరిగింది.

## కొత్త ‘ఉస్మానియా’కు 31న శంకుస్థాపన

### అత్యాధునిక వసతులతో నిర్మాణం.. ఏర్పాట్లను సమీక్షించిన సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** రానున్న వందేళ్ల అవ సరాలకు తగినట్లు పూర్తి ఆధునిక వసతులతో ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఏ విషయంలోనూ రాజీపడొద్దని ఆయన అధికారులకు సూచిం చారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి ఈ నెల 31న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి నిర్మాణంపై తన నివాసంలో ముఖ్యమంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణాలతో పాటు బోధన సిబ్బంది, విద్యార్థి, విద్యార్థినులకు వేర్వురుగా నిర్మించే హాస్టల్ భవనాల విషయంలోనూ పూర్తి నిబంధ నలు పాటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆసుపత్రి భవన నిర్మాణాలు, పార్కింగ్, ల్యాండ్ స్కేప్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సీఎం తెలిపారు. ఆసుపత్రికి రాకపోకలు సాగిం చేలా నలువైపులా రహదారులు ఉండాలని, అవసరమైనచోట ఇతర మార్గాలను కలిపేలా అండర్‌పాస్‌లు నిర్మించాలని సీఎం సూచిం చారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, సహాయ కులు, పరామర్శకు వచ్చే వారి వాహనాలు నిలిపేందుకు వీలుగా అండర్‌గ్రౌండ్‌లో రెండు ఫ్లోర్లలో పార్కింగ్ ఉండాలన్నారు. డార్మిటరీ, ఫైర్ స్టేషన్, క్యాంటిన్, మూత్రశాలలు, ఎస్టీ పీలు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పిల్లలు విదేశాల్లో స్థిరపడుతుండ డంతో వారు వచ్చేందుకు రెండు మూడు రోజు లు పడుతోందని, అప్పటి వరకు మృతదేహా లను భద్రపర్చేందుకు ఆధునిక సౌకర్యాలతో మార్చురీ, బాడీ ఫ్రీజింగ్ నిర్మాణాలు ఉండాలని సీఎం సూచించారు. అవయవాల మార్పిడి.. అత్యవసర సమయాల్లో రోగుల తరలింపునకు వీలుగా హెలీ అంబులెన్స్‌లు వినియోగిస్తున్నం దున హెలీప్యాడ్ నిర్మాణం చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఆసుపత్రిలో అడుగుపెట్టగానే ఆహ్లాదకర వాతావరణం ఉండాలలని, ఆసుపత్రి కి వచ్చామనే భావన ఉండకూడదని సీఎం సూచించారు.

## ఇందిరమ్మ పేరుంటే ఇళ్లు ఇవ్వం

### కొత్త రేషన్ కార్డులపై సిఎంతో పాటు ప్రధాని ఫొటో ఉండాలి: కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మం జూరు చేసే ఇండ్లకు ఇందిరమ్మ పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మం జూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంటే రేషన్ బియ్యంపై ప్రధాని ఫోటో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. ఇకపై కొత్త రేషన్ కార్డులపై సీఎంతోపాటు ప్రధానమంత్రి కూడా పెట్టాల్సిందేనని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వా నికి ఉచిత బియ్యం ఎందుకు సరఫరా చేయాలని ప్రశ్నించారు. అవసరమైతే కేంద్రమే నేరుగా పేదలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేసే విషయాన్ని ఆలోచిస్తామని స్పష్టం చేశారు. దావోస్ వేదికగా లక్షల కోట్ల రూపాయల పెట్టబడులపై ఎంఓయూలు జరిగాయంటూ జరుగుతున్న ప్రచారమంతా హంబక్ అని కొట్టిపారేశారు. గత పదేళ్లలో 5 లక్షల కోట్ల రూపాయలకుపైగా పెట్టబడులు రాబోతున్నాయని అవగాహన ఒప్పందాలు చేసుకున్నారని, ఆచరణలో మాత్రం పదో వంతు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా... 2014 నుండి నేటి వరకు దావోస్ పెట్టుబడులకు సంబంధించి ఎంత మొత్తంలో ఎంఓయూలు జరిగాయి? ఎంత మందికి ఉద్యోగాలిస్తామన్నారు? ఆచరణలో ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో శ్వేత పత్రం విడుదల చేయాల్సి అని సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని ఎస్ బీఎస్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ సునీల్ రావుతోపాటు ఇద్దరు కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు.

## వారం - వర్జ్యం

తేది : 26-01-2025, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి రా.8.55
జ్యేష్ఠ ఉ.8.25
వర్జ్యం : సా.4.37-6.16
దు.సా.4.33-5.18
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** తెలివితేటలకు పదును పెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడుతారు. నూతన వస్త్ర కొనుగోలు.

**వృషభం:** గతంలో మీవలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమైనప్పుడు అందుబాటులో ఉండరు,

**మిథునం:** చిన్న చిన్న పనులకు కూడా ఎక్కువగా శ్రమించవలసి వస్తుంది. ఆశ్చర్యకరమైన విషయాలను తెలుసుకుంటారు.

**కర్కాటకం :** ప్రజా సంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. ఖర్చులు బరువుగా పరిణమిస్తాయి.

**సింహం:** నూతన ఆదాయ మార్గాలను ఈ క్రమంలో అన్వేషిస్తారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి.

**కన్య :** కీలక విషయాలలో గోప్యతను పాటించడం ఎంతైనా అవసరం, దూర ప్రయాణాలు.

**తుల :** మీ సలహాలు, సూచనలు కోరుతూ ఇతరులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. వస్తు సేకరణ.

**వృశ్చికం:** ఎంతసేపూ ఎదుటివారు మీకు హితవు చెప్పడమేగానీ, కనీసం మీరు చెప్పేది ఎవరు వినరు.

**ధనుస్సు:** గతంలో అమ్మే ఉద్దేశ్యంలో కొన్న స్థలాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడతారు. ఆదాయం పెరుగుతుంది.

**మకరం:** పొదుపుపైన దృష్టిని సారిస్తారుగానీ, అనుకూల ఫలితాలను అందు కోలేరు.

**కుంభం:** రొటీనే సంతకాలు, అగ్గిమెంట్లు, ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో నిదానం అవసరం

**మీనం :** ప్రతి విషయాన్ని కీడెంచి మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## పద్మ అవార్డుల్లో తెలంగాణపై వివక్ష

### ఇది చాలా అవమానం: సిఎం రేవంత్ అసంతృప్తి

**ప్రధాని మోడీకి లేఖ రాసే యోచన**

**ప్రభాత వార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి25:** పద్మ పురస్కారాల్లో తెలంగాణకు అవమానం జరిగిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన గద్దర్ (పద్మవిభూషణ్), చుక్కా రామయ్య (పద్మభూషణ్), అందెశ్రీ (పద్మభూషణ్), గోరటి వెంకన్న (పద్మశ్రీ), జయధీర్ తిరుమలరావు (పద్మశ్రీ) వంటి ప్రముఖులను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను అవమానించడమేనని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రులు, అధికారులతో జరిగిన సమావేశంలో ఈ అంశంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చర్చించారు. తెలంగాణకు పద్మ పురస్కారాల్లో జరిగిన అన్యాయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాయాలనే యోచనలో ముఖ్యమంత్రి ఉన్నారు. తెలంగాణ సమాజానికి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన గద్దర్, చుక్కా రామయ్య, అందెశ్రీ, గోరటి వెంకన్నలను గుర్తించకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమేనని సీఎం పేర్కొన్నారు. 139 మందికి పురస్కారాలు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కనీసం అయిదు పురస్కారాలు ప్రకటించకపోవడంపై సీఎం ఎ.రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం

**పద్మ పురస్కారాలకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు**

పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మ శ్రీ పురస్కారాలకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల నుంచి ఎంపికైన ప్రముఖులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. వైద్యరంగంలో విశేష సేవలు అందించిన డాక్టర్ డి. నాగేశ్వర్‌రెడ్డికి పద్మవిభూషణ్, సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన నందమూరి బాలకృష్ణకు పద్మ భూషణ్, ప్రజా వ్యవహారాల విభాగంలో మంద కృష్ణ మాదిగకు, కళలు, సాహిత్యం, విద్యా విభాగాల్లో కే.ఎల్.కృష్ణ, మాడుగుల నాగఫణిశర్మ, దివంగత మిర్యాల అప్పారావు, రాఘవేంద్రాచార్య పంచముఖిలకు పద్మశ్రీ పురస్కారాలు దక్కడంపై ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. తాము ఎంచుకున్న రంగంలో చేసిన కృషి.. అంకితభావమే వారిని దేశంలోని ఉన్నత పురస్కారాలకు ఎంపికయ్యేందుకు కారణమయ్యాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# అలక‘దందా’ వెనుక అంతర్జాతీయ ముఠా?

### గోల్‌మాల్‌లో మరో రెండు ఆస్పత్రుల పాత్ర

### 20కి పైగా కిడ్నీ ఆపరేషన్లు చేసినట్లు నిర్ధారణ

## ఇద్దరు వైద్యులు సహా 9 మంది అరెస్టు, మరికొందరు పరార్

### రాచకొండ కొత్వాల్ సుధీర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచ లనం రేపిన సరూర్‌నగర్ అలకనంద ఆసుపత్రి కిడ్నీ రాకెట్ వెనుక అంతర్జాతీయ ముఠా హస్తం వున్నట్లు తే లింది. ఈ గోల్‌మాల్‌లో మరో రెండు ఆసుపత్రుల పాత్ర వున్నట్లు నిర్ధారణ అయ్యింది. ఈ కేసులో ఇప్పటి వరకు ఇద్దరు వైద్యులతో పాటు మొత్తం తొమ్మిది మందిని అరె స్టు చేసినట్లు, మరికొందరు పరారీలో వున్నట్లు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్ బాబు శనివారం నాడు ఎల్‌బి నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో జరిగిన మీ డియా సమావేశంలో తెలిపారు. సరూర్‌నగర్‌లోని అలకనంద ఆసుపత్రిలో వెలుగుచూసిన కిడ్నీరాకెట్ ఆషామాషీ వ్యవ హారం కాదని, దీని వెనుక వైజాగ్‌తోపాటు తమిళనాడు, కర్నాటక, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వైద్యులతో పాటు వైద్య సహాయక సిబ్బంది పాత్ర వున్నట్లు నిర్ధారణ అయ్యిందని సిపి తెలిపారు. ఈ గోల్‌మాల్ రాకెట్‌కు డాక్టర్ అవినాష్ కీలక సూత్రధారిగా తేలిందని, చైనాలో వైద్యను చదివిన అతను పూణేలో సర్జరీలో డిప్లమా పూర్తి చేశాడని ఆయన తెలిపారు. ఇతను మొదట మా దన్నాపేట్‌లో జనని పేరిటగల ఓ ఆసుపత్రిని2023 ఏప్రి ల్ నెలలో లీజుకు తీసుకుని కొందరు భాగస్వాములతో కలిపి నిర్వహించాడని, అయితే నష్టాలు రావడంతో 2024 ఏప్రిల్‌లో మూసివేశాడని కమిషనర్ తెలిపారు. డాక్టర్ అవినాష్ జనని ఆసుపత్రిని నష్టాలో నడుపుతున్న సమయంలోనే వైజాగ్‌కు చెందిన వైద్య విభాగంలో సహా యకుడుగా వున్న లక్ష్మణ్ భేటీ అయ్యాడు. కిడ్నీ రాకె ట్‌ను నడపాలని, ఇందుకుగానూ ప్రతీ ఆపరేషన్‌కు రెండున్నర లక్షల రూపాయలు వచ్చేలా చూస్తానని, కిడ్నీ ఇ చ్చేవారిని, వాటిని స్వీకరించే వారిని తాను తెస్తానని, వైద్య సహాయ సిబ్బందిని కూడా తెస్తానని, మీరు కేవలం ఆసుపత్రిని సమకూర్చి ఆపరేషన్లు సవ్యంగా జరిగేలా చూస్తే చాలునని లక్ష్మణ్, డాక్టర్ అవినాష్‌ను ఒప్పించా డు. దీని తరువాత డాక్టర్ అవినాష్ మొదట జనని ఆసుపత్రిలో ఆ తరువాత అరుణ అనే మరో ఆసుపత్రిలో కిడ్నీ ఆపరేషన్లను అక్రమంగా నిర్వహించి రెండు చేతులా సంపాదించాడు. దీని తరువాత 2024 ఏప్రిల్ నెలలో జనని, అరుణ ఆసుపత్రులను మూసివేశాక డాక్టర్ అవి నాష్ కొత్తగా ప్రారంభమైన అలకనంద ఆసుపత్రి ఎండి డాక్టర్ సుమంత్‌ను కలిసి కిడ్నీ రాకెట్ గురించి వివరించి తమకుసహకరిస్తే ప్రతీ ఆపరేషన్‌కు లక్షా 50 వేల రూపా యలు ఇస్తానని హామీ ఇచ్చాడు. మీ ఆసుపత్రిలో కేవలం అక్రమ ఆపరేషన్లకు మాత్రమే వాడుకుంటామని డాక్టర్ అవినాష్ చెప్పడంతో అందుకు డాక్టర్ సుమంత్ ఒకే చెప్పాడు. ఈ క్రమంలో అలకనంద ఆసుపత్రిలో గత డిసెంబర్ వరకు 20 కిడ్నీ ఆపరేషన్లు జరిగాయని పోలీసుల విచారణలో తేలిందని కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. ఇప్పటి వరకు తమ విచారణలో తేలిన విషయాల ప్రకారం అలకనంద ఆసుపత్రితో పాటు జనని, అరుణ ఆసుపత్రులతో పాటు మరికొన్ని ఆసుపత్రులకు ఇం దులో భాగస్వామ్యం వుందని నిర్ధారణ అయ్యిందని కమిషనర్ చెప్పారు. మొదట అలకనంద ఆసుపత్రిలో అక్రమ కిడ్నీ ఆపరేషన్లు జరుగుతున్నాయనే సమాచారం ఆ ధారంగా దాడిచేస్తే కిడ్నీలు ఇచ్చిన తమిళనాడు వాసులు నస్రీన్ భాను, ఫిర్దోస్‌లతో పాటు కిడ్నీ మార్పిడి చేయించుకున్న కర్నాటక వాసులు రాజశేఖర్, కృపలతలు బెడ్ పై వున్నారని, వీరిని మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించామని ఆయన వెల్లడించారు. కాగా ఈ కేసులో అలకనంద ఆసుపత్రి ఎండి డాక్టర్ సుమంత్‌తో పాటు, అలకనంద ఆసుపత్రి రిసెప్షనిస్టు గోపిలను ఈ నెల 23వ తేదీన అరెస్టు చేయగా 25వ తేదీన ఈ రాకెట్‌లో కీలక సూత్రధారి అయిన డాక్టర్ అవినాష్‌తో పాటు ఆపరేషన్ల సమయంలో సహాయకులుగా వున్న కర్నాటకు చెందిప పొన్నుస్వామి ప్రదీప్, సూరజ్ మిశ్రా, నల్లగొండకు చెందిన సపావత్ రవీందర్, రమావత్ రవి, సపా వత్ హరీష్, పొదిల సాయిలను అరెస్టు చేశామని ఆయన చెప్పారు. ఈ కేసులో తమిళనాడుకు చెందిన డాక్టర్ రాజశేఖర్ పెరుమాళ్, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన డాక్టర్ షోయబ్‌ల హస్తం కూడా వుందని ఆయన తెలిపారు. కిడ్నీ ఆపరేషన్లలో డాక్టర్ అవినాష్, డాక్టర్ సుమంత్‌లతో పాటు వీరు కూడా పాల్గొన్నట్లు తేలిందని ఆయన వెల్ల డించారు. వీరిద్దరు, వీరికి సహాయం చేసిన సహాయకుడు లక్ష్మణ్ సహా మరికొందరు పరారీలో వున్నారని ఆయన తెలిపారు. వీరిని త్వరలో పట్టుకుంటామని, కిడ్నీ రా కెట్ వెనుక వున్న వారందరిని అరెస్టు చేస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కేసులో ఐదు లక్షల రూపాయల నగదుతో పాటు ఒక కారును, పది సెల్‌ఫోన్లను జప్తు చేశామని ఆయన తెలిపారు. కిడ్ని గ్రహీతల నుంచి రూ. 55 లక్షల వసూలు, ధాతలకు రూ. 4 లక్షలుమిగతా సొమ్మును వైద్యులు, సహాయకులు పంచుకునేవారు. ఇదిలావుండగా ఈ కేసులో కిడ్నీ గ్రహీతల నుంచి 55 లక్షల రూపాయలు వసూలు చేసే ముఠా ధాతలకు మాత్రం నాలుగు లక్షల రూపాయలు ఇస్తూ మిగతా సొ మ్మును వైద్యులతో పాటు ఇతర సిబ్బంది పంచుకునే వారని కమిషనర్ తెలిపారు. ఈ రాకెట్‌ను రట్టు చేసిన పోలీసులను కమిషనర్ అభినందించారు. ఈ సమావేశంలో ఎల్‌బి నగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు దిక్సూచి భారత్

>> ఆమె అన్నారు. రాష్ట్రాలపైనా ఆర్థికభారం తగ్గుతుందన్నారు. ఎన్నికల షెడ్యూలు నిర్దేశించే బిల్లు దేశ సుపరిపాలనకు నాందిపలుకుతుందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కాలంనాటి ఆలోచనా విధానాల శకలాలను రూపుమాపేందుకు ప్రధానిమోడీ ఆధ్వర్యంలో విశేష కృషిజరుగుతోందన్నారు. కొత్తఆధునిక చట్టాలు తెచ్చామని, ఐపిసి, సిఆర్‌పిసి, సాక్ష్యం చట్టం స్థానంలోనే బిఎన్ఎస్, బిఎన్ఎస్ఎస్, బిఎస్ఎలను తీసుకురాగలిగామని ముర్ము పేర్కొన్నారు. సంక్షేమానికిప్రాధాన్యం, ప్రాథమిక అవసరాలను తీర్చడం, అందరికీ పక్కా ఇల్లు, సురక్షిత మంచినీటి అవసరాలను తీర్చడంద్వారానే సమ్మిళిత వృద్ధిని సాధించగలుగుతామని రాష్ట్రపతి అన్నారు. అణగారిన వర్గాలయిన ఎస్సీ, ఎస్టీ, ఒబిసిలకు కూడా ప్రభుత్వ ఫలాలు నేరుగా లభిస్తున్నాయని ఆమె అన్నారు. దేశప్రజాస్వామ్య వ్యవస్థను మరింత పటిష్టం అయిందనడానికి వీలుగా మొత్తం 15 మంది మహిళా సభ్యులు కీలకపాత్రపోషించారని ద్రౌపదిముర్ము కొనియాడారు. దేశ ఆర్థికవృద్ధి సంక్షేమంలో ఇపుడు మహిళలు కూడా కీలక పాత్రపోషిస్తున్నారని అన్నారు. 20వ శతాబ్దం స్వాతంత్ర్య సమరయోధులు ఆనాటి స్వాతంత్ర్యపోరాట పటిమను గుర్తుకు తెస్తున్నారని, మహాత్మాగాంధీ, రబీంద్రనాథ్‌ఠాగోర్, బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు చేసిన కృషిని చాటిచెపుతున్నారన్నారు. స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం, సహోదరత్వం వంటివి ఆధునిక ఆచరణీయ విధానాలని నాగరిక వారసత్వ సంపదలో వీటన్నింటినీ ప్రజలు అలవరుచుకోవాలన్నారు. స్వాతంత్ర్యపోరాటంలో పాలుపంచుకున్న గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతిని కూడా నేడు అధికారిక వేడుకగా నిర్వహించుకోగలుగుతున్నామని, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత భారత దేశ అభివృద్ధి ప్రపంచదేశాలకు సైతం తలమానికంగా నిలిచిందని ఆమె కొనియాడారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఖమ్మం

fb.com/vaartha



**శుభాకాంక్షలు**
76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డాక్టర్॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-1-2025 ఆదివారం సంపుటి: 30 సంచిక: 358 పేజీలు: 8+16 వెల: 8.00

## ఒకేసారి 4 కొత్త పథకాలు

**నేడు మండలంలోని ఓ గ్రామంలో అందజేత**

**మార్చి దాకా నిరంతర ప్రక్రియగా కొనసాగింపు**

**అనర్హులకు ఇస్తే చర్యలు తప్పవు: సిఎం రేవంత్**

**ఇందిరమ్మ రాజ్యం సంక్షేమానికి ఆటపట్టు: డి.సిఎం భట్టి**



నాలుగు ప్రజాప్రయోజన పథకాలపై శనివారం మంత్రులతో కలిసి సమీక్ష జరుపుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి25:** తెలంగాణ రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర నాలుగు కొత్త పథకాలు ఆదివారం (జనవరి 26) నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శనివారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలుపై మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఆదివారం నుంచి ప్రారంభించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. గ్రామాల్లోని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మినహా అన్ని మండలాల పరిధిలో ఒక్కో గ్రామాన్ని నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి మార్చి 31లోగా పథకాల అమలు జరిగేలా

>>2

## సుపరిపాలనకు దిక్సూచి భారత్

**దేశ ప్రజలకు రాష్ట్రపతి ముర్ము గణతంత్ర దినోత్సవ సందేశం**



**న్యూఢిల్లీ, జనవరి 25:** స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది గణనీయమైన నిర్ణయాలతో మరింత ముం దుకువెళుతున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. గణతంత్రదినోత్సవం సందర్భంగా ఆమెదేశప్రజలనుద్దేశించి తన సందేశం ఇచ్చారు. ప్రపంచదేశాలకు ధీటుగా ఎదుగుతున్న భారత్ ఆర్థికవృద్ధిలో కూడా పోటీపడుతోందని, దీనివల్ల ఉపాధి అవకాశాలుపెరిగాయని, రైతులు, కార్మికుల ఆదాయవనరులు పెరిగాయని అన్నారు.25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తికల్పించామని రాష్ట్రపతి అన్నారు.ఒకదేశం ఒకేఎన్నిక వ్యవస్థతో విధానాల్లో ఉన్న లోపాలను అరికట్టడంతోపాటు ఆర్థికభారాన్ని తగ్గించుకోగలుగుతామని

>>2

## జగన్ వద్దన్నా.. రాజీనామా చేశా

**అసత్యాలు పలుక లేకే రాజకీయాల నుంచి తప్పుకుంటున్నా..**

**కాకినాడ పోర్టు కేసుతో ఎలాంటి సబంధం లేదు: విజయసాయి రెడ్డి**



శనివారం రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు రాజీనామా పత్రం సమర్పిస్తున్న విజయసాయి రెడ్డి

**విశాఖపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో వైసీపీకి న్యాయం చేయలేక తన సీటు కూటమికి పోతుందని తెలిసినా రాజీనామా చేస్తున్నానని విజయసాయిరెడ్డి ప్రకటించారు. రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా పత్రం ఇచ్చిన తర్వాత మీడియాతో

>>2

## ట్యాంక్‌బండ్ వద్ద గద్దర్ విగ్రహం!

2



డి.నాగేశ్వర్‌రెడ్డి (పద్మవిభూషణ్)



ఎన్.బాలకృష్ణ (పద్మ భూషణ్)

## డి.నాగేశ్వర్‌రెడ్డి సహా ఏడుగురికి పద్మవిభూషణ్

**బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణి శర్మకు పద్మశ్రీ**

**19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ**

**రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు 'పద్మ' పురస్కారాలు**

7



ఎం. నాగఫణిశర్మ (పద్మ శ్రీ)



# తెలుగు రాష్ట్రాలకు దావోస్ పెట్టుబడుల వెల్లువ

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

తెలుగు రాష్ట్రాలు దావోస్‌లో పెట్టుబడుల సమీకరణలో పోటీపడ్డాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఒకే సమయంలో దావోస్ చేరుకుని భారీఎత్తున పెట్టుబడుల సేకరణ విజయవంతం చేశారు. ఈ విషయంలో తెలంగాణ సరికొత్త రికార్డులు నెలకొల్పింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర చరిత్రలో భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో ఇప్పటివరకు రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ.40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి.అప్పటితో పోలిస్తే ఈసారి నాలుగు రెట్లకు మించిపెట్టుబడులు రావటం విశేషం. దావోస్ వేదికపై ఈసారి తెలంగాణ రాష్ట్రం అందరి దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్‌బాబు సారథ్యంలో తెలంగాణ రైజింగ్ బృందం దావోస్‌లో వివిధ పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డునిర్మాణం, మెట్రోవిస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050విజన్ గేమ్ చేంజర్‌గా నిలిచింది. అన్నిరంగాలకు అనుకూలమైన వాతావరణం ఉన్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన 20 ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ,ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీపెట్టుబడులను సాధించింది. దావోస్‌లో వరుసగా మూడు రోజుల పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1,78,950 కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో 49,500 మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి. **సన్ పెట్రో కెమికల్స్:** భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు.



**అమెజాన్ వెబ్ సర్వీసెస్:** ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలోభారీ పెట్టుబడులు.రూ.60,000 కోట్లు. **కంట్రోల్‌ఎస్:** తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్. రూ.10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి. **జెఎస్ డబ్ల్యూ సంస్థ:** రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు. **స్కైరూట్ ఏరో స్పేస్:** తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ.500 కోట్ల పెట్టుబడులు. **మేఘా ఇంజనీరింగ్:** 3 కీలక ఒప్పందాలు రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ.15000 కోట్ల పెట్టుబడులు, 5250 మందికి ఉపాధి. హెచ్‌సిఎల్. **టెక్ సెంటర్:** హైటెక్ సిటీలో3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్. 5000 మందికి ఉపాధి. **విప్రో:** హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్. 5,000మందికి ఉద్యోగాలు. **ఇన్ఫోసిస్:** హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ.750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు.**యూనిలివర్ కంపెనీ:** కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.**టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్:** హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాలు. 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు. **ఉర్సా క్లస్టర్స్:** అమెరికాకు చెందిన మరో కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5000 కోట్ల పెట్టుబడులు. **బ్లాక్‌స్టోన్:** ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు.రూ.4,500 కోట్ల పెట్టుబడులు..**అక్షత్ గ్రీన్ టెక్** (మైత్రా ఎనర్జీ గ్రూప్ కంపెనీ): అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు. రూ.7,000 కోట్ల పెట్టుబడులు.**ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్:** ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులకు సదుపాయం ఉండేలా హైదరాబాద్‌లో కొత్త ఆఫీసు.**సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్:** సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు. దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్ గేట్స్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో మంత్రి నారాలోకేశ్ కూడా పాల్గొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రోసాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని బిల్‌గేట్స్‌కు చంద్రబాబు గుర్తుచేశారు.దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయనున్న ప్రపంచస్థాయి ఏఐ యూనివర్సిటీ సలహా మండలిలో భాగస్వామ్యం వహించాలని కోరారు. మీ అమూల్యమైన సలహాలు ఏపీలో ఐటీ అభివృద్ధికి దోహదం చేస్తాయని బిల్‌గేట్స్‌కి తెలిపారు.సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నోస్టిక్స్‌ని ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరఫున ప్రభుత్వంతో భాగస్వామ్యం వహించాలని కోరారు. ఏపీలో ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టంని నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్‌బోర్డుల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరఫుననైపుణ్య సహకారం అందిచాలని విజ్ఞప్తి చేశారు. ఫౌండేషన్ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచఆవిష్కరణలను అమలుచేసేలా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. చంద్రబాబుని చాలాకాలం తర్వాత కలవడం చాలా ఆనందంగా ఉందని బిల్‌గేట్స్ తెలిపారు. 1995లో ఐటీకోసం 2025లో ఏఐకోసం బిల్‌గేట్స్‌తో భేటీ అయ్యాయని చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్‌చేశారు.ఎన్నో ఏళ్ల తర్వాత బిల్‌గేట్స్‌ని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. గూగుల్ క్లౌడ్,పెప్సీకో, పెట్రోనాస్‌సంస్థ ప్రతినిధులతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెట్టాలనికోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద సముద్ర రవాణా కంపెనీలలో ఒకటైన డెన్మార్క్‌కు చెందిన మెర్‌ఎస్కే సంస్థ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపింది. 130దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, ప్రపంచ రవాణారంగంలో ప్రముఖవాటా కలిగి ఉన్న మెర్‌ఎస్కే రాష్ట్రానికి వస్తే సముద్రరవాణాలో దేశంలోనే ఏపీ అగ్రగామి రాష్ట్రం అవుతుందని సీఎం అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ క్రమంలో మెర్‌ఎస్కే కంపెనీ సీఈవో విన్సెంట్ క్లర్క్‌తో సీఎం చర్చలు జరిపారు.వెయ్యి కిలోమీటర్ల పైగా తీరప్రాంతంకలిగిఉండటం, విస్తారంగా పోర్టులు ఉండటం ఏపీకి బలమని విన్సెంట్ క్లర్క్‌కు సీఎం తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా భారీఉత్పత్తులు, వాణిజ్య వస్తువులు సముద్రమార్గం ద్వారా రవాణా చేయడం లో ఆసంస్థ కీలకంగా ఉందని ఏపీకివస్తే వేలాదిమందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. ●

మరోవైపు ఈథర్‌నెట్, ఆప్టికల్, వైర్‌లెస్, మొబిలిటీ వంటి నెట్‌వర్కింగ్‌లో సాంకేతికతను అందించడం, డేటా సెంటర్లు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌లో పేరున్న మల్టీనేషనల్ టెక్నాలజీ సంస్థ సిస్కో చైర్మన్, సీఈవో చక్ రాబిన్స్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని రాబిన్స్ దగ్గర సీఎంఆకాంక్ష వ్యక్తంచేశారు. విశాఖపట్నం లేదా తిరుపతిలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ఏర్పాటుచేయాలని రాష్ట్రంలో ప్రతిభకు లోటు లేదని చెప్పారు.ఎల్జీకెమ్ లిమిటెడ్ సీఈవో షిన్ హాక్ చియోల్‌తో రాష్ట్రంలో వివిధరంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.లిథియం అయాన్‌బ్యాటరీ రీఫ్లాంట్ ఏర్పాటు యోచనలోఉన్న ఎల్జీ కెమ్ అనుబంధసంస్థ ఎనర్జీని రాష్ట్రంలో నెలకొల్పాల్సిందిగా ముఖ్యమంత్రికోరారు. పెట్రోకెమికల్ రంగంలో యూనిట్ల మూలపెట్టుబడికలలోను సెమీకండక్టర్ యూనిట్ తిరుపతిలోనూ నెలకొల్పేందుకు ఉన్నఅవకాశాలను పరిశీలించమని సూచించారు. రాష్ట్రంలో తయారికి అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటువేగంగా ప్లాంట్ ఏర్పాటుచేయలా పూర్తి మద్దతిస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే ఆంధ్రప్రదేశ్, దక్షిణకొరియా మధ్య పెట్టుబడుల కోసం ఎల్జీ కెమ్ సీఈవోను అంబాసిడర్‌గా ఉండాలని అభ్యర్థించారు.పళ్ల రసాలు, శీతల పానీయాలు, బీర్లు,ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, ఉత్పత్తి చేసే కార్ల్స్‌బర్గ్ గ్రూప్ సీఈవో జాకబ్ ఆరుప్ ఆండర్సన్‌తోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలుజరిపారు.ఇంటిగ్రేటెడ్ బ్రూవరీ, బాట్లింగ్‌యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటుచేయమని కోరారు.ఇందుకోసం విశాఖపట్నం, కృష్ణపట్నం,శ్రీసిటీలోని ఇండస్ట్రియల్ పార్కులను పరిశీలించమని సూచించారు. బార్లీ, మొక్కజొన్న, వరి వంటి అధిక నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సేకరించేందుకు రాష్ట్రంలోని రైతులతో భాగస్వామి కావాల్సిందిగా కోరారు.

రాష్ట్రం

మణిపూర్

# మళ్లీ పక్కచూపులు

**ఎ.వి.వి ప్రసాద్**

గత సంవత్సరం లోక్‌సభ ఎన్నికల ముందు బిజెపితో చేతులు కలిపిన జెడియు అధినేత నితీశ్ కుమార్ మళ్లీ పక్కచూపులు చూస్తున్నారా? మణిపూర్‌లో గతవారం సంభవించిన రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే ఇదే అనుమానం కలుగుతుంది. పక్కచూపులు చూడడం నితీశ్‌కు కొత్త కాకపోయినా అధికార పార్టీచేతులు వదలడం మంచిది కాదని కూడా తెలిసే ఉంటుంది. కొన్ని దశాబ్దాలుగా బీహార్‌లోను, జాతీయ రాజకీయాల్లోను చక్రం తిప్పినవాడే ఆయన. అయితే ఆ చక్రం సరిగా తిరగనప్పుడల్లా పక్కచూపులు చూస్తుంటారు. కొన్నాళ్లు లాలూతో చేతులు కలిపి, మరికొన్నాళ్లు కాంగ్రెస్‌తో కలిసినడచి, ఇప్పుడు బిజెపితో పరుగుపెడుతూ మళ్లీ పక్కచూపులు ఎందుకనేది అర్థం కాని విషయం. కేంద్రంలో అమిత్‌షాతో నితీశ్‌కు పొసగడం లేదనీ, ఎన్డీయె కార్యక్రమాలకు హాజరవడం మానేశారనీ పరిశీలకులు భావిస్తున్నారు. అదే సమయంలో ఆర్‌జెడి అధినేత లాలూయాదవ్ 'మీ కోసం మా తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి' అనే ప్రకటన చేయడం కూడా అందరిలో అనుమానాలను మరింతగా పెంచింది. అయితే నితీశ్ లాలూ ఆహ్వానాన్ని సున్నితంగా తిరస్కరిస్తూ 'నేను ఏ తలుపులవైపు చూడడం లేదు' అంటూ సమాధానమివ్వడంతో అప్పటికి ఆ విషయం తెరమరుగైంది. కానీ గత బుధవారం (22, జనవరి) మణిపూర్ జెడియు అధ్యక్షుడు కెఎస్‌హెచ్ బీరేన్ సింగ్ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకొంటున్నట్లు ప్రకటించి సంచలనం సృష్టించారు. దానితో జెడియు భవిష్యత్తుపై అందరిలో మళ్లీ అనుమానాలు మొదలయ్యాయి. రాష్ట్ర గవర్నర్ అజయ్‌కుమార్ భల్లాకు కూడా బీరేన్‌సింగ్ మద్దతు ఉపసంహరణ లేఖను పంపించారు. బీరేన్‌సింగ్ ప్రకటన రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించడమేగాక, కేంద్రంలోని ఎన్డీయె అధినేతలను కూడా కొంత కలవరపాటుకు గురిచేసింది. నిజానికి జెడియు మద్దతు ఉపసంహరణవల్ల మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏమీలేదు. రాష్ట్రంలో మొత్తం60 అసెంబ్లీ సీట్లు ఉండగా వాటిలో 37బిజెపి బుట్టలోనే ఉన్నాయి. అంటే అసెంబ్లీలో బిజెపి బలం సాధారణ మెజారిటీ కంటె ఎక్కువే. దానికితోడు నాగాపీపుల్స్ ఫ్రంట్‌కు చెందిన ఐదుగురు, మరో ముగ్గురు స్వతంత్రుల మద్దతు కూడా బిజెపికి లభిస్తోంది. అంటేమిత్రులతో కలిసి బిజెపి బలం 45వరకు ఉంది.ఒకరు కాదు ఒకేసారి పదిమంది మద్దతు ఉపసంహరించుకొన్నా బిజెపి ప్రభుత్వానికి నష్టంరాదు గనుక బీరేన్ సింగ్ ప్రకటన తర్వాత కూడా అధికారపార్టీ నిశ్చింతంగానే ఉంది. బీరేన్ నిర్ణయంతో ఉలిక్కిపడిన జెడియు తర్వాత కొద్ది సమయంలోనే ఓ ప్రకటన చేస్తూ ఆయన నిర్ణయంతో పార్టీకి సంబంధం లేదనీ, బీరేన్‌పై క్రమశిక్షణ చర్యగా పార్టీ రాష్ట్ర అధ్యక్ష స్థానం నుండి తొలగిస్తున్నామనీ స్పష్టం చేసింది. ఇక్కడ గమనించవలసిన విషయం మరొకటి ఉంది. గత అసెంబ్లీ ఎన్నికలలో జెడియుకు 6 సీట్లు లభించగా, ఐదుగురు అప్పుడే బిజెపిలోకి ఫిరాయించారు. వారిపై విచారణ స్పీకర్ ట్రిబ్యునల్‌లో పెండింగ్‌లో ఉంది. బీరేన్‌ను జెడియు నుంచి బహిష్కరించి ఉంటే పరిణామాలు ఎలా ఉండేవో గానీ, నితీశ్‌కుమార్ ఆ పనిచేయకుండా బీరేన్‌ను పార్టీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యత నుంచి మాత్రమే తొలగించారు. బిజెపి ప్రభుత్వానికి రాష్ట్రంలోను, కేంద్రంలోను తమ మద్దతు కొనసాగుతుందని నితీశ్ స్పష్టం చేయడంతో ప్రస్తుతానికి జెడియు టీకప్పులో తుఫాను సద్దుమణిగినట్లు కనిపించినా రాజకీయ విశ్లేషకులు మాత్రం నితీశ్ ధోరణిని అనుమానిస్తూనే ఉన్నారు.'ఇండియా కూటమి' నుంచి జెడియు బయటికి వచ్చిన తర్వాతకూడా రాహుల్, సోనియా గాంధీలతో నితీశ్ మంతనాలు జరుపుతూనే ఉన్నారనీ, మళ్లీఏదో ఒక సమయంలో ఆయన కూటమిని మార్చవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. విశ్వవిద్యాలయాలలో వైస్ ఛాన్సలర్ల నియామకానికి సంబంధించి రాష్ట్రాల అధికారాలను కత్తిరించి, గవర్నర్లకు విశేషాధికారాలు ఇస్తూ యుజిసి చేసిన ప్రతిపాదనలను వ్యతిరేకించిన పార్టీలలోజెడియు కూడా ఉంది. నితీశ్‌కుమార్ బహిరంగంగానే యుజిసి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ ప్రకటనలు చేశారు. కేంద్రంతో తాను మాట్లాడుతాననీ, యధాపూర్వ స్థితిని కొనసాగించేట్లు చేస్తానని కూడా ప్రకటించారు. ఈ విషయంలోనే అమిత్‌షాకు, నితీశ్‌కు విభేదాలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఎన్డీయె తీసుకొన్న నిర్ణయాలను మిత్రపక్షాలు గౌరవించాలని అమిత్‌షా అన్నారనీ,అయితే యుజిసినిబంధనల మార్పు ప్రతిపాదనలను మాత్రం తాను అంగీకరించలేనని నితీశ్ కరాఖండిగా చెప్పారనీ అంటున్నారు.ఆ తర్వాత మరికొన్ని పరిణామాలుకూడా సంభవించాయి.ఎన్డీయె మిత్రపక్షాల భేటీకి నితీశ్ కుమార్ హాజరు కాకపోవడం అందరిలో అనుమానాలను పెంచింది.మణిపూర్‌లోని తాజా పరిణామం ఆ అనుమానాలన్నిటికి మరింత బలం చేకూర్చింది. జెడియుకు మణిపూర్‌లో మిగిలిన ఒక్క సభ్యుడు విపక్షంతో చేతులు కలిపినప్పుడు ఇక 'మద్దతు కొనసాగిస్తాం'అని జెడియు అనడంలో అర్థం ఏముంది. ఒక్క సభ్యుడైనా మిగిలితే మద్దతు ఇవ్వడమో, మానడమో జరుగుతుంది. కానీ జెడియుకు రాష్ట్రంలోఇప్పుడు ఒక్కఎమ్మెల్యే కూడాలేనట్లే. అటువంటప్పుడు మద్దతు కొనసాగిస్తామనడం వట్టి మాటే అవుతుంది. మణిపూర్ వరకు బిజెపి జెడియు సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. నితీశ్ కదలికలు ఎప్పుడు ఎటు ఉంటాయో ఎవరూ చెప్పలేరు గనుక కేంద్రంలో బిజెపితో ఆయన పొత్తు ఎంతవరకు కొనసాగుతుందన్నదీ అనుమానమే. మణిపూర్ పరిణామాలను బిజెపి చాలా సీరియస్‌గా తీసుకొన్నదనే అంటున్నారు. జాతీయస్థాయిలో కూడా జెడియు మద్దతుఉన్నా లేకపోయినా ఎన్డీయె ప్రభుత్వానికి నష్టం ఏమీలేదు గనుక త్వరలో మరికొన్ని పరిణామాలు సంభవించగలవనే అభిప్రాయమే వినిపిస్తోంది.ఢిల్లీఎన్నికల ఫలితాల తర్వాత జెడియు నుంచి కొన్ని కీలక నిర్ణయాలు వినిపించవచ్చని కూడా భావిస్తున్నారు. చూడాలి మరి. ●



నితీశ్‌కుమార్


దేశం

బెలారస్

# నాజీ నేతకే మళ్లీ పగ్గాలు!

**గన్ని మోహన్**

ముప్పయి ఏళ్లపాటు ఏకచ్ఛత్రాధిపత్యంలో పాలించిన నాయకుడు మళ్లీ ఈ చిన్న యూరోప్ దేశంలో పాలనాపగ్గాలు చేపట్టేందుకు తనవంతు నియంతృత్వకార్యాచరణ అమలుకు సిద్ధం అవుతున్నాడు. అలెగ్జాండర్ లుకాషెంకో ఈపేరు యూరోప్ దేశాల్లో అందరికీ తెలిసిందే. ఒపక్కరష్యాతో అంటకాగుతూ తనపై ఉన్న అసమ్మతిని రష్యాసాయంతోనే నిర్దాక్షిణ్యంగా అణిచివేస్తూ 30ఏళ్లపాటు నిరాఘాటంగా పాలించిన ఈ నియంత నేత ఇప్పుడు కావాలనే ఈఏడాది ఆగస్టులో జరగాల్సిన ఎన్నికలను మరింత ముందుకు జరిపి జనవరిలో నిర్వహించేందుకు సన్నద్ధం అయ్యాడు. ఈసారి కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలుజరుగుతాయన్న నమ్మకాలు అక్కడి ప్రతిపక్షాలకు లేదు. ఎందుకంటే 2020లో జరిగిన ఎన్నికలప్పుడు 80శాతం ఓటింగ్‌పడి అధికార పగ్గాలు చేపట్టిన అలెగ్జాండర్ లుకాషెంకో ఏడోసారి ఎన్నికయ్యేందుకు తహతహలాడి పోతున్నారు. ఆ దేశ సెంట్రల్ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలన్నీ కూడా ఆయన కన్నుసన్నల్లోనే జరుగుతాయని అక్కడి ప్రతిపక్షాలు ఏకరువు పెడుతుంటాయి. ఇప్పటికే 65వేల మందిని అరెస్టుచేసారు. వేలాదిమందిని పోలీసుల సాయంతో హింసల పాలు చేసాడు. తనకు వ్యతిరేకంగా నిరసన వాణి వినిపించిన ఎవ్వరినైనా వదిలిపెట్టలేదు. స్వతంత్ర మీడియా సంస్థలన్నీ కూడా మూతపడ్డాయి.ఒక విధంగా చెప్పాలంటే జర్మనీ నాజీల పాలనను గుర్తుకు తెచ్చేవిధంగా లుకాషెంకో పాలన కొనసాగుతోంది. ఒకప్పుడు సోవియట్ కూటమిలో భాగంగా ఉన్న ఈదేశం సోవియట్‌పతనం తర్వాత స్వతంత్రదేశంగా ఆవిర్భవించినా ఇప్పటికీ రష్యా కనుసన్నల్లోనే కొనసాగుతోంది. లాత్వియా, లిథువేనియా, పోలాండ్ దేశాలమధ్య ఉన్న ఈ చిన్న దేశంలో ఎన్నికలు నిర్వహించాలంటే అధ్యక్షుడి కనుసన్నల్లోనే జరగాలి. బెలారస్ మాజీ వ్యవసాయ డైరెక్టర్ అయిన లుకాషెంకో మొదటిసారిగా 1994లో ఎన్నికయ్యారు. అస్తవ్యస్తంగా మారిన మార్కెట్ సంస్కరణల తర్వాతజీవన ప్రమాణాల్లో విపత్కర పరిస్థితులు నెలకొనడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు.ప్రజల అసమ్మతిని బుజ్జగించేందుకు అవినీతిపై నిరంతరాయంగా పోరాటంచేస్తామంటూ హామీలు కుమ్మరించాడు. అయినా ప్రజలు లుకాషెంకోను నమ్మలేదు.తనపాలన మొత్తం రష్యానుంచిసబ్సిడీలు, ఆర్థికసాయం వంటి వాటిపైనే ఆధారపడిన లుకాషెంకో చివరకు రాజకీయంగా తననుతాను నిలదొక్కుకునేందుకు కూడా రష్యాపైనే ఆధారపడ్డాడు. ఇందుకోసం 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు బెలారస్ భూభాగాన్ని వినియోగించుకోడానికి అనుమతించాడు. తర్వాత రష్యా వ్యూహాత్మక అణ్వాయుధాలను కూడా తన దేశంలో నిల్వచేసేందుకు అనుమతించాడు. ఆద్యంతం హిట్లర్‌ను పోలిన నియంతృత్వభావాలున్న లుకాషెంకోను పదవీకాలం ప్రారంభంలోనే అతని చేష్టలనుచూసి యూరోప్ చివరి నియంతఅని పిలిచేవారు. అందుకుతగ్గట్లుగానే ఇప్పుడు ఈ బెలారస్ అధినేత వ్యవహార శైలికూడా కొనసాగుతోంది. సోవియట్ రష్యాపైనే ఆధారపడిన లుకాషెంకో పుతిన్‌కు బహిరంగ ఆరాధకుడిగా మారిపోయారు. రష్యాశైలి నియంత్రణలను పునరుద్ధరించాడు. రష్యాకు వ్యతిరేకంగా బెలారస్‌భాషను ఉపయోగించడాన్ని కట్టడిచేసాడు. తమ దేశ ఎరుపుతెలుపు జాతీయ జెండాను వదిలివేయాలని ప్రజలపై ఒత్తిడితెచ్చాడు. బెలారస్ అగ్రశ్రేణిభద్రతాసంస్థ కూడా సోవియట్ కెజిబి తరహాలోనే ఉంది. తలవెనుక బుల్లెట్లు పేల్చి మరణశిక్షలను అమలుచేసే ఐరోపా ఖండంలోని ఏకైకదేశంగా బెలారస్‌కు పేరుతీసుకురావడంలో లుకాషెంకోయే కారకుడనిచెప్పాలి. అణిచివేతలో తనకుతానే సాటి అని నిరూపించుకున్న లుకాషెంకో జనవరి చివరినాటికి ఏడోసారి అధ్యక్షుడుగా ఎన్నికయ్యేందుకు అన్నిహంగులు సిద్ధం చేసుకున్నాడు. మూడు దశాబ్దాల్లో అరెస్టుచేసిన వారిని జైళ్లలో కుక్కారు. వారంతా ఇప్పుడు జీవితపు చివరిక్షణాల్లో అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. వీరిలో 1300 మందికి పైగా రాజకీయ ఖైదీలు కూడా ఉన్నారు. వారిలో నోబెల్‌శాంతి బహుమతి గ్రహీత అలెస్ బియాలియాట్స్కీకూడా ఒకరు.అధికార దాహం, పదవీ కాంక్షతో నిలువెల్లా నియంతృత్వం నింపుకున్న లుకాషెంకో పదవీకాలం ఆగస్టు వరకూ ఉన్నా ముందస్తు ఎన్నికలకు వెళ్లాడు. ఎన్నికల్లో విజయంకోసం యూరోప్ దేశాలను సంతృప్తిపరిచేందుకు అన్నట్లుగా 250మంది రాజకీయ ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాడు. 30ఏళ్లక్రితం నాటి ఎన్నికల వలేకాకుండా ఈసారిఎన్నికల్లో తనకు పతిపక్షమే లేకుండా చేసుకున్నారు. లుకాషెంకోను సవాల్ చేసే ధైర్యంచేసిన నాయకులంతా ఇప్పుడుజైళ్లలో ఉన్నారు.నాటి ఎన్నికల్లో లుకాషెంకోను సవాల్ చేసి ఆతర్వాత దేశంవిడిచి పారిపోయిన ప్రతిపక్ష నేత స్వియాట్లానా సిఖానౌ స్కాయా ప్రస్తుత ఎన్నికలపై విడియో విడుదలచేస్తూ ఈ ఎన్నికలు అంతా ఒకప్రహసనమని ప్రస్తుత అభ్యర్థికి వ్యతిరేకంగా ఓటువేయాలని ఆమె బెలారసియన్లకు పిలుపునిచ్చారు. ఆమె భర్తసయార్హే సిఖా నౌస్కి నాలుగేళ్లక్రితం జరిగిన ఎన్నికల్లో పోటీ చేసేందుకు యత్నించి జైలుపాలయ్యారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లోకూడా పుతిన్ మద్దతు పుష్కలంగా ఉంటుందని లుకాషెంకో విశ్వాసం.రష్యా కూడా అందుకు అనుగుణంగా తనకు కలిసివచ్చే నేతకు అన్నివిధాలా అండదండలందిస్తోంది.కొత్తగారష్యా నుంచి తనకుభద్రతా హామీలు లభించేఒప్పందం కూడా బెలలారస్ నేతకు కలిసొచ్చింది. ఇప్పటికే డజన్లకొద్దీ రష్యన్ వ్యూహాత్మక అణ్వాయుధాలను తన బెలారస్ సరిహద్దులో ఉంచేందుకు లుకాషెంకో అంగీకరించారు. నాటో మిత్రదేశాలను లక్ష్యంగా చేసుకునే రష్యా ఈ విస్తరణ చేపట్టి బెలారస్‌ను స్థావరంచేసుకుంది. ఈ పరిణామాల క్రమంలో జరిగే బెలారస్ ఎన్నికలు మళ్లీ నియంత పాలనకే దారిస్తున్నాయని భావించడంలో ఎలాంటి సందేహంలేదు. బెలారసియన్లకు మళ్లీ నియంతపాలనే దిక్కు అవుతోందని అక్కడితాజా పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి. ●



అలెగ్జాండర్ లుకాషెంకో

# మన రాజ్యాంగం.. మన అంబేద్కర్

**మేకిరి దామోదర్**

భారత రాజ్యాంగానికి 75వసంతాలు నిండినాయి. రాజ్యాంగం అంటే కేవలం దేశ పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమాహారం కాదు!. స్వేచ్ఛ,సమానత్వం, సోదర భావాలు మూలస్తంభాలుగా దేశ ప్రజల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించి సమున్నత ఆశయంతో కూడుకుంది. అలా 75ఏళ్లుగా సామాజిక, ఆర్థిక, లింగ భేదాలకు అతీతంగా దేశ ప్రజలందరి జీవితాలను ప్రభావితం చేస్తూనే ఉంది మన రాజ్యాంగం. ఈరోజు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, సమానత్వం, రాజ్యాంగం నుంచి సంక్రమించినవే. వ్యక్తి నిరక్షరాస్యుడు కానీ, విద్యాధికుడు కానీ, కూటికి లేని నిరుపేద గానీ, ధనవంతులు కానీ అందరూ రాజ్యాంగం పరిధిలో మనుగడ సాగిస్తున్న వారే. చట్టం ముందు అందరూ సమానులే. కూటికి లేని వారు కుబేరులు ఒకే వరుసలో నిల్చొని ఓటు వేస్తున్నారన్నా, ఇష్టం వచ్చిన మతాన్ని అనుసరిస్తున్నారన్నా, స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నారన్నా, వివక్ష లేకుండా చదువుకో గలుగుతున్నారన్నా మెరుగైన జీవనం జన్మ హక్కుగా మారిందన్నా ఇదంతా ముమ్మాటికీ మన రాజ్యాంగం పుణ్యమే. ప్రపంచంలో నాగరిక దేశాలమని తమకు తామే కితాబులిచ్చుకున్న అమెరికా, బ్రిటన్‌లు కూడా వివక్షలేకుండా పౌరులకు ఓటు హక్కు కల్పించలేదు. కానీ భారత రాజ్యాంగం మాత్రం స్వాతంత్రం పొందిన వెంటనే కులం, మతం, లింగభేదం, చదువు, ధనిక పేద లాంటి వివక్ష లేకుండా వయోజనులందరికీ సార్వజనీన ఓటుహక్కు కల్పించింది. మనలాగే వలస పాలనలో మగ్గి, స్వాతంత్రం పొంది ప్రజాస్వామ్య బాటపట్టిన అనేక దేశాలు కాలక్రమంలో నిర్వీర్యమయ్యాయి. నియంతృత్వంలోకో సైనిక పాలనలోకో వెళ్లిపోయాయి. ప్రపంచంలో ఎక్కడా లేనన్ని భాషలు, సంప్రదాయాలు, భిన్న మతాలు, కులాలు ఉన్నప్పటికీ దేశ విభజన అల్లకల్లోల పరిస్థితులు, అస్తవ్యస్త ఆర్థిక స్థితిగతుల్లోనూ పొరుగు దేశాలతో ప్రత్యక్ష పరోక్ష యుద్ధాలు అంతర్గత ఎమర్జెన్సీలా మారిన ఈశాన్య రాష్ట్రా లు, పంజాబ్, కాశ్మీరులో పెచ్చరిల్లిన ఉగ్రవాదం! ఇలా విదేశీ శత్రువులు స్వదేశీ సంక్షోభాలు ఎన్ని ఎదురైనా భారత్‌లో ప్రజాస్వామ్యం నిలబడటమే కాదు బలపడింది. కారణం మన రాజ్యాంగం జాతిని ఐక్యంగా నిలిపి దేశంగా కలిపి ఉంచుతున్న రక్షాబంధన్ మన రాజ్యాంగం. భారత రాజ్యాంగ రచనా కమిటీ చైర్మన్‌గా చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిన పేరు డాక్టర్ భీమ్ రావు రాంజీ అంబేద్కర్. అపార మేధో సంపత్తి, దార్శనికతతో రాజ్యాంగానికి ఆత్మగా, ప్రజలకు పౌర హక్కులు ప్రసాదించిన మహానుభావుడు. సామాన్య దళిత కుటుంబంలో పుట్టి, స్వశక్తితో ఎదిగి తాను ఆర్జించిన జ్ఞానాన్ని దేశపౌరుల అభ్యున్నతి కోసం ధారపోసిన ప్రజాస్వామ్యవాది. ప్రాథమిక హక్కులతో ప్రజలకు శాశ్వత రక్షణను కల్పించారు. సమాజంలోని అన్ని వర్గాలకు రాజ్యాంగ బద్ధమైన రక్షణ కల్పించారు. పౌరులకు విస్తృత స్థాయిలో వ్యక్తిగత స్వేచ్ఛ ప్రసాదించారు. సామాజిక రుగ్మతులను నిర్మొహమాటంగా విమర్శించిన ధైర్యశాలి. భవిష్యత్తులో రాజ్యాంగానికి వచ్చే ప్రమాదాలను ఆనాడే గ్రహించారు. రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలదేనని ఆనాడే హెచ్చరించారు. ప్రజాస్వామ్య మూలాలను పరిరక్షించుకోవడానికి ఏం చేయాలో! ఏం చేయకూడదో? రాజ్యాంగ సభలో దిశా నిర్దేశం చేశారు. దేశం ముఖ్యమా నమ్మిన మత విశ్వాసాలు, సిద్ధాంతాలు ముఖ్యమా అన్న విషయాన్ని భారతీయులు తెలుసుకోవాలన్నారు. దాన్ని బట్టి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. రాజకీయ పార్టీలు దేశం కంటే తమ సిద్ధాంతాలకు ప్రాధాన్యమిస్తే మాత్రం మళ్లీ మనం స్వాతంత్రాన్ని కోల్పోవడం ఖాయం. అలా జరగని వ్వవద్దు. దేశం కోసం చివరి రక్తబొట్టు కూడా ధారపోయడానికి జాతి సిద్ధంగా ఉండాలన్నాడు. సామా జిక ఆర్థిక లక్ష్యాలను సాధించుకోవడానికి రాజ్యాంగ పద్ధతులను మాత్రమే అనుసరించండి. పౌరహక్కుల ఉల్లంఘన, సహాయ నిరాకరణ లాంటి విప్లవ పద్ధతులను తక్షణం విడనాడండి. వీటిని ఎంత తొందరగా త్యజిస్తే మనకు అంత మేలు. దేశానికి జీవితాంతం సేవలందించిన గొప్ప వ్యక్తుల కు కృతజ్ఞత చూపించండి. తప్పులేదు. కానీ అభిమానానికి హద్దులు ఉంటాయని గుర్తించండి. వ్యక్తి ఆరాధన విషయం లో అప్రమత్తంగా ఉండండి. మతంలో మోక్ష సాధనకు భక్తి ఓ సాధనం కావచ్చు.. రాజకీయాల్లో అదే భక్తి పతనానికి అంతిమంగా నియంతత్వానికి దారితీస్తుందని గుర్తుపెట్టుకోం డి అన్నారు. రాజకీయపరంగా సమానత్వం రాజ్యాంగం ఇచ్చింది. ప్రతి ఓటుకు సమాన విలువ ఉంది. సామాజిక ఆర్థిక అంశాల్లో మాత్రం ఈ సమానత్వం లేదు. ఒక మనిషికి ఒక్కటే విలువ అన్న సూత్రాన్ని మనమంతా నిరాకరిస్తున్నాం. ఈ వైరుధ్యాన్ని రూపుమాపాలి. లేకపోతే ఈ అసమానతలతో నష్టపోతున్న వారంతా తిరగబడ తారన్నారు. ఈ ప్రజాస్వామ్య సౌధాన్ని కూల్చివేస్తారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను కలిపి చూడండి. వీటిని విడదీస్తే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం. సమానత్వం నుంచి స్వేచ్ఛను విడదీయలేము. అలాగే స్వేచ్ఛ నుంచి సమానత్వం కూడా. ఇవి విడివిడిగా ఉంటే అందరిపై కొందరు ఆధిపత్యం చెలాయిస్తారు. ఎన్నికల్లో ఒకే పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీనిస్తే నియంతృత్వానికి దారులు తెరుచుకొనే ప్రమాదంఉంది. మన బాధ్యతలు మర్చిపోవద్దు. స్వాతంత్ర్యం మనపై పెద్ద బాధ్యతను పెట్టిందనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏ తప్పు జరిగినా ఇక బ్రిటిష్ వాళ్లను విమర్శించలేం. మనల్ని మనమే నిందించుకోవాలి. "ప్రజల యొక్క, ప్రజల కొరకు, ప్రజల చేత నడిచే ప్రభుత్వం" అనే సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించదలచిన మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే.. ఆ దారిలో ఎదురయ్యే దుష్టశక్తులను ఏరిపారేయాలన్నారు. రాజ్యాంగం విఫలమైతే రాజ్యాంగాన్ని విమర్శించవద్దు. దాన్ని అమలు చేసే వారిని నిందించాలన్నారు. దేశానికి గాని, జాతికి గాని సంఖ్యాబలం ఒక్కటే సరిపోదు. ప్రజలు విద్యావంతులై ఆత్మగౌరవంతో విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగు పడుతుంది. ఏడున్నర దశాబ్దాల రాజ్యాంగ ప్రస్థానంలో దేశ పౌరుల ప్రజాస్వామ్య హక్కులకు రక్షణగా నిలిచిన భారత రాజ్యాంగం పెను సవాళ్లను ఎదుర్కొంది. పలు పరీక్షలకు గురైంది, అలా రాజ్యాంగ ఘర్షణను కేశవానంద భారతి కేసు (1973) మలుపు తిప్పిందనే చెప్పాలి. భారతదేశ చరిత్రలోనే దీన్నో చరిత్రత్మాక తీర్పుగా న్యాయ కోవిదులు పేర్కొంటారు. ఈ కేసులో 13మంది న్యాయమూర్తుల ధర్మాసనం.రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని ( బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్) ప్రతిపాదించింది. ఈ సూత్రం ప్రకంపనలు సృష్టించిందనే చెప్పాలి. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అధికరణాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంటూనే మౌలిక స్వరూపాన్ని మార్చకూడదంటూ కట్టడి చేసింది. అయితే సంక్షోభం ఎదురైన ప్రతిసారి తన మూలాల సహాయంతో మరింత బలోపేతం అవుతూనే ఉంది. నేటి పాలకుల పాలనా విధానాలలో నియంతృత్వం, అధికార దుర్వినియోగం, రాజ్యాంగబద్ధ పాలనను చేయకపోవడం మూలంగా ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించబడలేదు. వారి వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి రాజ్యాంగంపై నెపం మోపడం మంచిది కాదు. రాజ్యాంగబద్ధ పాలనే ముమ్మాటికీ మనదేశానికి శ్రేయస్కరం. ●




రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంతాన్ని( బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్) ప్రతిపాదించింది. ఈ సూత్రం ప్రకంపనలు సృష్టించిందనే చెప్పాలి. ప్రాథమిక హక్కులతో సహా రాజ్యాంగంలోని ఏ అధికరణాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకు ఉందని పేర్కొంటూనే మౌలిక స్వరూపాన్ని మార్చకూడదంటూ కట్టడి చేసింది. అయితే సంక్షోభం ఎదురైన ప్రతిసారి తన మూలాల సహాయంతో మరింత బలోపేతం అవుతూనేఉంది.నేటి పాలకుల పాలనా విధానాలలో నియంతృత్వం, అధికార దుర్వినియో గం, రాజ్యాంగబద్ధ పాలనను చేయకపోవడం మూలంగా ఆర్థిక, సామాజిక సమానత్వం సాధించబడలేదు. వారి వైఫల్యా లను కప్పిపుచ్చుకోవడానికి రాజ్యాంగంపై నెపం మోపడం మంచిది కాదు. రాజ్యాంగబద్ధ పాలనే ముమ్మాటికీ మనదేశానికి శ్రేయస్కరం.



రైతుల ఆమోద పత్రాన్ని స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

## మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం లగచెర్ల రైతులతో కలెక్టర్ ప్రతీక్‌జైన్ చర్చలు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, ప్రభాతవార్త:** మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ కోసం అసైన్డ్ భూములకు సంబంధించి దుద్యాల మండలం లగచెర్ల గ్రామ రైతులతో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చర్చలు జరిపారు. శనివారము వీడియో కాన్ఫరెన్సు హాలులో లగచెర్ల గ్రామ రైతులతో భూసేకరణలో ఏవైనా అభ్యంతరాలు తదితర అంశాలపై సమావేశంలో కూలంకుశంగా చర్చించారు. ఈ సమావేశానికి మొత్తం 30 మంది రైతులు హాజరయ్యారు. దుద్యాల్ మండలం లగచెర్ల గ్రామంలో ఉండే రైతులతో చర్చ నిర్వహించి రైతుల సమ్మతాన్ని పొందినట్లు కలెక్టర్ తెలిపారు. సమ్మతి అవార్డు పొందిన రైతులకు ఎకరానికి రూ.20 లక్షలు నగదు, 150 గజాల ఇంటి స్థలములో ఇందిరమ్మ ఇల్లు, ఇంటికి ఒక ఉద్యోగం కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కలెక్టర్‌ను అవమానించారు..

### మంత్రి పొంగులేటి క్షమాపణ చెప్పాలి: కవిత డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 25:** కరీంనగర్ జిల్లా మహిళా కలెక్టర్‌ను రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవమానించారని, ఇందుకు మంత్రితో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నేతలు తక్షణమే కలెక్టర్‌కు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా పర్యటనలో మహిళా కలెక్టర్ పమేలా సత్పతిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ మీద మంత్రి చేసిన వ్యాఖ్యకు సంబంధించిన వీడియోను పోస్ట్ చేసిన కవిత... తీవ్రంగా స్పందించారు. ఇది కాంగ్రెస్ నాయకుల అహంకారానికి పరాకాష్ఠ అని మండిపడ్డారు. ఇలాంటి సిగ్గుమాలిన వైఖరి ఆమోదయోగ్యం కాదన్నారు. ఇది కేవలం కలెక్టర్‌ను అవమానించడమే కాదని.. మొత్తం అధికార యంత్రాంగాన్నే అవమానించడమన్నారు. మహిళా కలెక్టర్‌కు తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా కలెక్టర్‌కు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మళ్లీ ఉద్యోగులను మోసగించడానికే యుపిఎస్

### ఎన్ఎంఒపిఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఉద్యోగులను మరోసారి మోసగించడానికే కేంద్ర ప్రభుత్వం యూపీఎస్‌ను తీసుకొస్తోందని ఎన్ఎంఓపీఎస్ సెక్రటరీ జనరల్ స్థితప్రజ్ఞ విమర్శించారు. ఉద్యోగులకు యూపీఎస్ వద్దని.. ఓపీఎస్సే ముద్దని అన్నారు. శనివారం జరిగిన సీపీఎస్ ఎంప్లాయీస్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. శనివారం జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, కోశాధికారి నరేష్ గౌడ్ పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏప్రిల్ 1, 2025 నుండి అమలులోనికి రానున్న యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్(యూపీఎస్) గెజిట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిందని తెలిపారు. దీని ద్వారా ఉద్యోగుల యొక్క కంట్రిబ్యూషన్ వసూలు చేసి పెన్షన్ అమలు చేయటాన్ని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్స్ స్కీం(ఎన్ఎంఓపీఎస్) సెక్రటరీ జనరల్ స్థిత ప్రజ్ఞ తీవ్రంగా వ్యతిరేకించారు.

# దేశవ్యాప్తంగా 942 మంది పోలీసులకు గ్యాలంట్రీ, సర్వీసు పతకాలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాలు, పారా మిలటరీ, అగ్నిమాపక విభాగం, హోంగార్డుల విభాగాలలో పనిచేస్తున్న 942 మంది పోలీసు అధికారులకు కేంద్రం గ్యాలంట్రీ, సర్వీసు పతకాలకు ప్రకటించింది. ఇందులో 95 మందికి గ్యాలంట్రీ మెడ ల్స్, ఇద్దరికి రాష్ట్రపతి పోలీసు పతకం, 101 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 746 మందికి పోలీసు విశిష్ట సేవా పతకాలు దక్కాయి. వీరిలో తెలుగు రాష్ట్రాల నుంచి పలువురికి రాష్ట్రపతి గ్యాలంట్రీ పతకాలు, రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, పోలీసు విశిష్ట సేవాపతకాలు దక్కాయి. తెలంగాణ నుంచి హైదరాబాద్ నగర అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్‌తో పాటు ఇంటెలిజెన్స్ వింగ్ ఎస్‌పి మాణిక్ రాజ్‌కు రాష్ట్రపతి పోలీసు పతకం, ఎపిలో చీఫ్‌హెడ్ వార్డర్ కడాలి అర్జున్‌రావు, వార్డర్ వీరవెంకట సత్యనారాయణలకు పోలీసు విశిష్ట సేవాపతకం అందాయి.

**సిటీ అదనపు సిపి విక్రంసింగ్‌మాన్, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి మాణిక్‌రాజ్‌కు రాష్ట్రపతి సేవా మెడల్స్**

దేశవ్యాప్తంగా పోలీసుశాఖలో విశిష్ట సేవలు అందించిన వారికి ఇచ్చే రాష్ట్రపతి పోలీసు పతకాలు, మెరిటోరియస్ సేవా మెడల్స్ తెలంగాణ నుంచి ఈసారి 18 మందికి దక్కాయి. ఇందులో నగర అదనపు సిపి విక్రంసింగ్‌మాన్ (శాంతిభద్రతలు), ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి మాణిక్‌రాజ్‌లకు రాష్ట్రపతి సేవా మెడల్స్ దక్కాయి. వీరితోపాటు ఇంటెలిజెన్స్ ఐజి కార్తికేయ, అక్కడే అద నపు ఎస్‌పిగా వున్న అన్నల ముత్యంరెడ్డి, శంషాబాద్ జోన్ అదనపు డిసిపి రాం కుమార్, సైబరాబాద్ ఎస్‌బి అదనపు డిసిపి ఫజుల్ రహమాన్, నిఘా విభాగం డిఎస్‌పి కె.వి రమణ, డిజిపి కార్యాలయంలో వున్న డిఎస్‌పి వేణుగోపాల్, జగిత్యాల జిల్లా మెట్‌పల్లి సిఐ అనుమల నిరంజన్‌రెడ్డి, టిజిఎస్‌పి ఒకటో బెటాలియన్ ఏఎస్ఐ రన్‌వీర్ సింగ్ ఠాగూర్, ఎనిమదవ బెటా లియన్ ఏఆర్ఎస్ఐ పీటర్ జోసెఫ్ బహదూర్, సిఐ సెల్ ఏఆర్ఎస్ఐ మహమ్మద్ మొయినుల్లా ఖాన్, నిఘా విభాగం హెడ్ కానిస్టేబుల్ పత్యా నాయక్, గ్రే హౌండ్స్ హెడ్ కానిస్టేబుల్ అయూబ్ ఖాన్‌లకు మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ దక్కాయి. వీరితోపాటు రాచకొండలో హోంగార్డుగా పని చేస్తున్న మంత్రి ఈశ్వరయ్య, గ్రేహౌండ్స్‌లో హోంగార్డుగా పనిచేస్తున్న మేడిపల్లి యాదగిరి, కోమటి లక్ష్మణ్, కె. ఐలయ్యలకు కూడా మెరిటోరియస్ సర్వీస్ మెడల్స్ దక్కాయి.పతకాలు దక్కించుకున్న పోలీసు అధికారులు, హోంగార్డులను డిజిపి జితేందర్ అభినందించారు.

# బండి సంజయ్ గారూ.. మీరింతకు సెంట్రల్ మినిస్టరేనా?

### రేవంత్ ప్రజాపాలన చూసి కెటిఆర్, హరీశ్‌కు బుర్ర బ్లాక్ అయిపోయింది

### కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** బండి సంజయ్‌గారూ... మీరింతకు సెంట్రల్ మినిస్టరేనా.. గూండావా? నిధులు ఇవ్వను అని తెలంగాణ ప్రజలనే బ్లాక్ మెయిల్ చేస్తున్నావు అంటూ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయ ప్రకాష్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ప్రశ్నించారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్‌కు రాజకీయ అనుభవం తక్కువ, అనుభవం లేకున్నా మంత్రి పదవులు వస్తున్నాయి. ఏం మాట్లాడాలో తెలియడం లేదు అని జగ్గారెడ్డి ఆవేదన చెందారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఏం మాట్లాడినా చెల్లింది కేంద్రమంత్రిగా ఏం మాట్లాడాలో నేర్చు కుంటే మంచిది అని బండి సంజయ్‌కు హితవు చెప్పారు. కేంద్రం జేబులోంచి ఇస్తుందా కేంద్రానికి నిధులు తెలంగాణ ప్రజలు కట్టిన పన్నుల వల్లనే వస్తున్నాయి. తెలంగాణ ప్రజలు చెల్లించిన వంద రూపాయలుకు కేవలం రెండు రూపాయలు మాత్రమే తిరిగి ఇస్తున్నారనేది మర్చిపోకు బ్రేకింగులు పడాలని ఏది పడితే అది మాట్లాడు తున్నారని ఆరోపించారు. బ్రేకింగ్ న్యూస్ రావాలని మాట్లాడే వాళ్ళ లో బండి సంజయ్ ముందు ఉంటాడు అని ఎద్దేవా చేశారు. రాజకీయంగా ఉనికి పోతుందనే భయంలో ప్రతిపక్షాలు ఉన్నా యని ఆయన అన్నారు. ప్రభుత్వం సమాచారం తీసుకుని గ్రామ సభలకు అధికారం పోవడం తప్పా హరీశ్, కేటీ ఆర్ బుర్రలు పాడై పోయాయి ఏదేదో మాట్లాడు తున్నారని అన్నారు. ఇపుడు ముఖ్యమంత్రి మంత్రులు ప్రజల వద్దకు పోవడానికి బయ పడటం లేదు కెసిఆర్ మాత్రమే భయపడుతు న్నారని ఎద్దేవా చేశారు. కేటిఆర్, హరీశ్‌రావులకు కండ్ల మంట, కడుపుమంట ఏర్పడిందని అన్నారు.



గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

## కిషన్‌రెడ్డి గులాబీ కళ్లజోడు తీసేసి చూడాలి

### బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు స్క్రిప్టులు షేర్ చేసుకుంటున్నాయి

### భువనగిరి కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గులాబీ కళ్లజోడు తీసేసి చూస్తే అన్ని సజావుగానే కనిపిస్తాయని భువనగిరి కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హితవు చెప్పారు. కిషన్‌రెడ్డి మోడీ కేబినెట్‌లో మంత్రివా కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పాలేరువా? అని వ్యాఖ్యానించారు. గాంధీ భవన్‌లో మీడియాతో శనివారం మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధిని రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మొదటి సంవత్సరంలోనే అభివృద్ధి చేసి చూపించారన్నారు. వాళ్ళ తొమ్మిది సంవత్సరాల లో తేలేని పెట్టుబడులను తెచ్చి తెలంగాణ యువతకు ఉద్యోగాల కల్పన చేస్తుంటే చూసి ఓర్వలేక కడుపు మంటతో బిఆర్ఎస్ బిజెపి మండిపోతున్నాయని ఆవేదన వ్యకంచేశారు. టిఆర్ఎస్ నాయకుల కడుపుమంట చల్లార్చడానికి ఇనో ప్యాకెట్లు పంపామని మీకు కూడా పంపుతామని తెలిపారు. ఒకే విధమైన స్క్రిప్టుతో విమర్శలు చేస్తుండటంతో టిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటే అని తెలంగాణ ప్రజలకు అర్థమయి పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 1,78,950 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారని గణాంకాలతో వివరించారు.

# ఐటి దాడులను హైలైట్ చేయడం సరికాదు

### తనిఖీలు నిరంతరం జరిగే ప్రక్రియ

### మీడియాపై ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు ఆగ్రహం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** నా ఒక్కరిపైనే ఐటీ దాడులు జరిగినట్లు మీడియా హైలెట్ చేసిందని, ఇది సరికాదని తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టిజి ఎఫ్‌డిసి) ఛైర్మన్ దిల్‌రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆఫీసులో, ఇంట్లో జరిగిన తనిఖీల్లో డబ్బు దొరికిందని ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. తమ వద్ద ఎక్కడా డబ్బు, డాక్యుమెంట్లు తీసుకోలేదని తెలిపారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఐటీ దాడులు జరగడం ఇప్పుడు కొత్త కాదన్నారు. గతంలో సైతం ఇలాంటి ఐటీ దాడులు జరిగాయని, ఇవన్నీ సర్వసాధారణమన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీలో నాలుగు రోజుల నుంచి ఐటీ దాడులు జరిగాయని చెప్పారు. ఎన్నో ఐటీ దాడులు జరుగుతున్నా, మీడియా తనపైనే ఎక్కువ ఫోకస్ చేసిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. వాటిని మీడియా ఎంత ఫోకస్ చేస్తుందో చూస్తూనే ఉన్నామన్నారు. ఏవేవో తెలిసింది, తెలియని వార్తలు వేస్తూ హైలెట్స్ చేస్తున్నారని విమర్శించారు. తన వద్ద 5 లక్షల రూపాయలు, శిరీశ్ దగ్గర 4.5 లక్షల రూపాయలు, తమ కుమార్తె ఇంట్లో 6 లక్షల రూపాయలు, తమ కర్యాలయ ఆఫీసులో 2.5 లక్షల రూపాయలు, ఇలా అందరి దగ్గర కలిపి 20 లక్షల రూపాయలు మాత్రమే ఉన్నాయని వివరించారు. తమ దగ్గర ఏం తనిఖీ చేశారనేది ఐటీ అధికారులు పంచనామా చేసి లెటర్ ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే తమ తల్లి 19వ తేదీన అస్వస్థతకు గురైతే ఆసుపత్రికి తీసుకెళ్లామని చెప్పారు. అయితే 81 ఏళ్ల ఆమెకు గుండెపోటు వచ్చిందని ప్రచారం చేశారన్నారు. లంగ్స్‌లో ఇన్‌స్పెక్షన్ వల్ల దగ్గు ఎక్కువైతే రెండు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని తెలిపారు. తనను ఐటీ అధికారులు ఎందుకు టార్గెట్ చేస్తారని ప్రశ్నించారు. తనపైనే కాదు మైత్రీ సంస్థ, అభిషేక్ అగర్వాల్‌పై కూడా ఐటీ తనిఖీలు జరిగాయని గుర్తు చేశారు. ఆదాయ పన్ను చెల్లింపు అనేది ఇల్లీగల్ కాదని, ఇలాంటి తనిఖీలు జరిగినప్పుడే తామేంటో ప్రజలకు తెలుస్తుందని అన్నారు. ఈ ఐదేళ్లలో తాము ఎక్కడా ఆస్తులు కొనలేదని, అలాగే పెట్టుబడులు కూడా పెట్టలేదని స్పష్టం చేశారు. గడిచిన ఐదేళ్లలో లావాదేవీలపై తమ ఆడిటర్స్, ఐటీ శాఖ చూసుకుంటారని తెలిపారు. తమ సినిమా వ్యాపారానికి సంబంధించి ఐటీ అధికారులు అన్ని వివరాలు కావాలని అడిగారని చెప్పారు. ఒక్కో సినిమా విషయంలో 24 క్రాఫ్ట్స్ లావాదేవీలకు సంబంధించిన వివరాలు తీసుకున్నారని వెల్లడించారు. తమ సంస్థలో తనిఖీలపై ఐటీ శాఖ ఆశ్చర్యపోయిందన్నారు. తనిఖీల్లో తమ నుంచి ఏమేమో ఊహించుకున్నామని ఐటీ అధికారులే అన్నారన్నారు. తమ సంస్థలో తనిఖీలపై ఐటీ అధికారులు సంతృప్తి చెందారని వివరించారు. ఐటీ తనిఖీలు తమ సంస్థలో 2008లో ఒకసారి జరగ్గా, మళ్లీ దాదాపు 16 ఏళ్ల తర్వాత జరిగాయని వివరణ ఇచ్చారు. ఆ మధ్యలో మూడుసార్లు అకౌంట్స్ బుక్స్‌కు సంబంధించిన సర్వే చేశారని తెలిపారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ తనిఖీలు అనేవి నిరంతరం జరిగే ప్రక్రియ అని వివరించారు. తమతో పాటు, ఇతర నిర్మాణ సంస్థలు, ఫైనాన్సర్స్‌పై కూడా ఐటీ దాడులు జరిగాయని చెప్పారు. మొదటి మూడు రోజులు వ్యక్తిగతంగా తనిఖీలు చేసి స్టేట్‌మెంట్స్ తీసుకున్నారన్నారు. తనిఖీలకు సంబంధించి ఈ నెల 24వ తేదీతో తమ కార్యాలయంలో ముగించారని పేర్కొన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో జరిగే పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలి

### సౌత్ సబ్‌జోనల్ బ్యూరో సమత

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్‌లో జరిగే నకిలీ మూడంచెల పంచాయతీ ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టు సౌత్ సబ్‌జోనల్ బ్యూరో సమత పేరిట శనివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో గ్రామ జనపత్ జిల్లా పరిషత్ నగర పంచాయతీ మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వం సమాయత్తం అవుతుందని, ఈ ఎన్నికలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థులు బహిష్కరించాలని ఆమె లేఖలో పేర్కొన్నారు. గత ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజల్లో బిజెపిపై తీవ్ర వ్యతిరేకత ఉన్నప్పటికి ఈవీఎం మిషన్‌లను ఉపయోగించి మోసపూరితంగా గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొత్త పారిశ్రామిక, మైనింగ్ విధానాలను తీసుకువచ్చి కార్పొరేట్లకు ధారాదత్తం చేసేందుకు పూనుకుందని అన్నారు. దండకారణంలోని ఉన్న సహజ వనరులను ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తుందని విమర్శించారు. కొత్త విద్య, విధానం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు రద్దు కానున్నాయని, విద్యావ్యవస్థ మొత్తం ప్రైవేటు కంపెనీల చేతిలోకి వెళ్తుందని, తద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు విద్య ఖరీదై పోతుందని అన్నారు. అందుకే ఛత్తీస్‌గఢ్‌లో లక్షలాది మంది విద్యార్థులు చదువులకు స్వస్తి పలుకుతున్నారని అన్నారు.

**గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించండి**

గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించాలని, బీజేపీ ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని మద్దతు ధర డిమాండ్ చేస్తూ ఉద్యమిస్తున్న యూనైటెడ్ కిసాన్ మోర్చాకు మద్దతు తెలు పుతూ గణతంత్ర దినోత్సవాన్ని బహిష్కరించాలన్నారు.

## యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకాలపై కసరత్తు

### రేపు ఉన్నత విద్యామండలికి నివేదికను సమర్పించనున్న కమిటీ

### అనంతరం వారంలోపు ముఖ్యమంత్రికి నివేదిక, తర్వాతే నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాష్ట్రీయ యూనివర్సిటీల్లో అధ్యాపకుల నియామకం కోసం మార్గదర్శకాలను రూపొందించడం కోసం ఉన్నత విద్యా మండలి నియమించిన కమిటీ తమ నివేదికను రేపు (సోమవారం) సమర్పించనుంది. వాస్తవంగా కమిటీ తన నివేదికను శనివారం(జనవరి 25)న సమర్పించాల్సి ఉన్నప్పటికీ.. కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఇతర పనుల్లో ఉన్న నేపథ్యంలో శనివారం తన నివేదికను సమర్పించ లేకపోయింది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నేడు(ఆదివారం) 15 అడు గుల అంబేద్కర్ కాంస్యవిగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నందున.. ఆ విగ్రహావిష్కరణకు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి హాజరవుతున్నందున.. ఆ పనుల్లో బిజీగా ఉన్న నేపథ్యంలో కమిటీ నివేదికను శనివారం సమర్పించలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కమిటీ తన నివేదికను రేపు (సోమవారం) ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డికి సమర్పించనుంది. 11 వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం కోసం మార్గదర్శకాలను రూపొందించడం కోసం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఛైర్మన్‌గా, సభ్యులుగా ఉస్మానియా వీసీ ప్రొఫెసర్ కుమార్, మహాత్మా గాంధీ వర్సిటీ వీసీ ప్రొఫెసర్ అల్తాఫ్ హుస్సేన్ కమిటీని ఉన్నత విద్యామండలి ఏర్పాటు చేసింది. కమిటీ నివే దికను ఉన్నత విద్యామండలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారం లోపుగా సమర్పించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. నివేదికను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నియామకాలపై మార్గదర్శ కాలను ప్రకటించే అవకాశం ఉంది.


# బిజెపిలో చేరిన కరీంనగర్ మేయర్

### సామాన్య కార్యకర్తగా పనిచేస్తా: సునీల్‌రావు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** బిజెపి పార్టీలో ఏ పని అప్పగించినా చిత్త శుద్ధితో బాధ్యతలు నిర్వర్తిస్తానని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు అన్నారు...శనివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ యస్ పార్టీని వీడి, సునీల్ రావు బిజెపిలో చేరాడు.ఈ సందర్భంగా సునీల్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏ షరతు లేకుండా బీజేపీలో చేరుతున్నానని, సామాన్య కార్యకర్తగానే పనిచేస్తానని స్పష్టం చేశారు.బండి సంజయ్ నిధులు తెస్తే, ఆ సొమ్మును దండుకున్నది కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అని తెలిపారు.నా జోలికొస్తే గంగుల కమలాకర్ అవినీతి, అక్రమాల బండారం బయటపెడతనని తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన ప్రతి స్కాం వెనుక గంగుల కమలాకర్ ఉన్నారన్నారు. బండి సంజయ్ నాయకత్వంలోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరుగుతోందన్నారు.



కరీంనగర్‌లో జరిగిన ప్రతి అభివృద్ధి పనుల వెనుక బండి సంజయ్ సహాయ సహకారాలు న్నాయన్నారు. శ్రీలంక, బ్యాంకాక్ పోయి పత్తాలాడి తందనాలాడే బతుకు గంగులది అని విమర్శించారు.నగరంలో గంగుల బినామీలతోనే అన్ని రకాల కాంట్రాక్టు పనులు చేయిస్తూ దోచుకుంటున్నరని అన్నారు.ఏ టెండర్ వచ్చినా అందులో ఎంత కమీషన్ వస్తుందన్నదే గంగుల ఆలోచన అని ఆరోపించారు.స్మార్ట్ సిటీ నిధులు బండి సంజయ్ తెచ్చారని వాస్తవాలు చెబితే గంగులకు ఎందుకు కోపం అని ప్రశ్నించారు.నాకు మేయర్ పదవి రావడానికి ప్రధాన కారణం వినోద్ కుమార్ అని అన్నారు.మొదట్లో నాకు మేయర్ పదవి రాకుండా అడ్డుకున్నది గంగుల కమలాకర్ అని తెలిపారు. అన్ని అవమానాలు దిగమింగుకుని బీఆర్ఎస్‌లో 5 ఏళ్లుగా పని చేసినట్లు తెలిపారు. కరీంనగర్‌లో ప్రజల సమస్యలను ప్రస్తావించినప్పడల్లా నిధులు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని కొనియాడారు. గంగులకు, బండి సంజయ్‌కు నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉందన్నారు. బండి సంజయ్ ఏనాడూ పైసలు అడగలేద న్నారు. ఏనాడు నాకు ఫలానా పని కావాలని కూడా అడగని క్లీన్ హిస్టరీ బండి సంజయ్ దని వాఖ్యానించారు. అడుగడుగునా అవినీతి, ప్రతి పనిలో కమిషన్ తీసుకునే నీచ చరిత్ర గంగుల కమలాకర్ ది అని ఆరోపించారు. కరీంనగర్ లో అభివృద్ధి ఆగకూడదనే ఉద్దేశంతోనే బీజేపీలో చేరుతున్నానని చెప్పరు.చాలా మంది కార్పొరేటర్లు బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.



## నేడు ఓపెన్ వర్సిటీలో అంబేద్కర్ కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించనున్న సిఎం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు (ఆదివారం) బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాం గణంలో బీఆర్ అంబేద్కర్ 15 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవి ష్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎంతోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూ నికేషన్లు, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశ్వవిద్యాలయంలో 4 నూతన భవనాలకు, ఆదునిక బస్సు షెల్టర్‌కు శంకు స్థాపన చేయనున్నట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులకు ఫిజికల్‌సైన్స్ టాలెంట్ టెస్ట్

### జనవరిలో స్కూల్, మండల స్థాయిలో.. వచ్చే నెల జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహణ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్‌లో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించాలని పాఠశాల విద్య శాఖ నిర్ణయించింది. జనవరిలో మండల స్థాయిలో.. ఫిబ్రవరిలో జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్నారు. షెడ్యూల్‌ను పాఠశాల విద్య డైరక్టర్ ఇవి నరసింహారెడ్డి జారీ చేశారు. పాఠశాల, మండల స్థాయిల్లో ఈ నెల 28 నుంచి 31 వరకు నిర్వహించాలని డీఈవోలు, ఆర్‌జేడీలను సూచించారు. ఫిబ్రవరి మొదటివారంలో జిల్లా స్థాయిలో.. ఫిబ్రవరి రెండోవారంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని సూచించారు.



## నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

### బిసి కమిషన్ ఆఫీస్‌లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛాయుతంగా, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వేయాలని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ సూచించారు. జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమిషన్ పిలుపుమేరకు తెలంగాణ బీసీ కమిషన్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కమిషన్ ఛైర్మన్‌తోపాటు సభ్యులు మరియు సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ వారితో ప్రతిజ్ఞ చేయిస్తూ జాతి, మత, కుల, వర్గ, భాష ఎటువంటి ఒత్తిడిలకు ప్రభా వితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా, స్వేచ్ఛాయుతంగా, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వేస్తామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను నిర్వహించడానికి ఏర్పాటైన ఎన్నికల కమిషన్ 1950లో ఇదే రోజు(జనవరి 25)న స్థాపించబడినదని వివరించారు. ఈ జనవరిలో ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్ల జాబితాలో సుమారు 99 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని తేలింది. మరి కొద్ది రోజుల్లో ఈ సంఖ్య 100 కోట్లకు దాటి ప్రపంచంలోనే అత్యంత పెద్దప్రజాస్వామ్య వ్యవస్థగా భారతదేశం ఎదగబోతుందన్నారు. ఓటర్లందరూ ప్రతియేటా కొత్త ఓటర్ల జాబితా వచ్చిన తర్వాత అందులో తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకొని విధిగా ఓటువేసి తమ బాధ్యతను నిర్వర్తించాలని బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ విజ్ఞప్తి చేశారు.

## నీట్ యుజిలో ఆప్షనల్ ప్రశ్నలు ఉండవు

### అదనపు సమయం కూడా తొలగింపు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** దేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ సీట్లతోపాటు బీడీఎస్ కోర్సుల్లో సీట్ల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2025లో మార్పులు చేశారు. ఇకపై నీట్ యూజీ పరీక్షను కోవిడ్ కంటే ముందుగా నిర్వహించినట్టే నిర్వహించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఇకపై నీట్ యూజీలో ఆప్షనల్ ప్రశ్నలు ఉండవని.. అలాగే అదనపు సమయం కూడా ఉండదని స్పష్టం చేసింది. మొత్తం 180 ప్రశ్నలను తప్పనిసరిగా చేయాల్సి ఉంటుందని వాటికి 180 నిమిషాలు(3గంటల) సమయాన్ని కేటాయిస్తున్నట్టు తెలిపింది.

## అవినీతిరహిత సమాజం కోసం యువత రాజకీయాల్లోకి రావాలి: ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** రాజకీయాలలోకి యువత రాకపోతే దేశ ప్రతిష్ట దిగజారిపోతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. నేడు దేశానికి నిస్వార్థ రాజకీయాలు అవసరం అని ప్రధాని మోదీ దేశంలో అడుగులు వేస్తూ అవినీతికి తావులేని భారత్ అగ్రరాజ్యంగా నిలపడమే లక్ష్యయమన్నారు. శనివారం భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు నిండిన సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యకుడు వేముల రామకృష్ణ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల విద్యార్థులతో భారీ ఎత్తున తిరంగ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, పారిశ్రామికంగా అగ్రదేశంగా నిలపడానికి ప్రదాని చేస్తున్న కృషికి యువ నాయకత్వం ఎంతో అవసరమని అన్నారు. నేటి యువత జాతీయ భావాలను నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని రాజకీయాలలోకి వస్తే మంచి భారతదేశాన్ని నిర్మించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్ సి.రాజేందర్, నందగోపాల్, ఉదయ నేత. అనంతయ్య రాందేవ్, లింగస్వామి, నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్రం తక్షణమే అమలు చేయాలి

### ఒబిసి జాబితాను కులాలవారీగా వర్గీకరించి న్యాయం చేయాలి: వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్, జనవరి 25,ప్రభాతవార్త:** జస్టిస్ రోహిణి కమిషన్ నివేదిక మేరకు కేం ద్రం ఒబిసి కులాల జాబితాను కులాలవారీగా వర్గీకరించాలని, కులగణనలో బిసి జనాభా గణనను చేపట్టాలని, బిసిలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పా టు చేయాలని జాతీయ బిసి దళ్ ఆధ్వర్యంలో జరిగిన మేధావుల సామాజిక వేత్తల, కులసంఘాల, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అధ్యక్షతన జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర బిసి కమిషన్ మాజీ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కీలక ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం దేశంలోని 3500 బిసి కులాలలో, ఇప్పటికీ 1000 కులాలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో కనీస ప్రాతినిధ్యం లేదని నివేదించినప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఏమి టని ప్రశ్నించారు. జాతీయ బిసి దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటుకు ఈ వర్గాలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అర్హుల జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి



### రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్ష

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను రాష్ట్రంలోని ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అర్హులైన వారందరికీ అందించాలని నిర్ణయించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సి.ఎస్ శాంతి కుమారి సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సి.ఎం కార్యాలయ కార్యదర్శులు శేషా ద్రి, చంద్రశేఖర్ రెడ్డి, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్‌మిట్టల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలో ఈ నాలుగు పథకాలను అర్హులైన లబ్దిదారులందరికీ అందించాలని స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ పథకాల పండుగను ప్రారంభించాలని తెలిపారు. నాలుగు పథకాలకు గాను రేషన్ కార్డులకు సంబంధించి తహసీల్దార్ నేతృత్వంలో ప్రత్యేక టీమ్, ఇందిరమ్మ ఇండ్లకు గాని ఎండిఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి, డిప్యూటీ తహశీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ టీమ్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఉపాధి హామీ పథకం ఏపిఓ టీమ్‌లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని సి.ఎస్ సూచించారు. పథకాల ప్రారంభోత్సవ ఏర్పాట్లు శనివారం సాయంత్రం నుండే మొదలు పెట్టుకోవాలని సూచించారు. ఈ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో నిర్వహించాలని, ఈ సభకు లబ్దిదారులందరూ హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పథకానికి సంబంధించి లబ్దిదారుల జాబితాను ఈ గ్రామసభలో ప్రముఖంగా ప్రదర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభించే ప్రతి గ్రామానికి మండల స్పెషల్ అధికారి ఇంఛార్జిగా నియమించాలన్నారు. జిల్లా కలెక్టర్లు అర్హుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని చెప్పారు.

## కాంగ్రెస్ భావజాల ఆచరణకు జీవితాంతం అంకితమైన ప్రేమ్‌లాల్

### సంతాప సభలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రి ఉత్తమ్

**హైదరబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ భావాజాలం ఆచరణకు జీవితాంతం అంకితమైన ప్రేమ్‌లాల్‌ప్రేమ్ లాల్ లేకపోవడం కాంగ్రెస్‌పార్టీకి తీరని నష్ఠమని పార్టీ కోసమే ఆయన పనిచేశారని వ్యక్తిగత లబ్దికోసం పదవుల కోసం ఏనాడు పని చేయలేదని టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ నీటిపారుదలశాఖ పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొనియాడారు. ఇందిరా భవన్‌లో శనివారం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రేమ్ లాల్ సంతాప సభ జరిగింది. టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు కేశవరావ్, వి. హనుమంతరావు, ఎమ్మెల్యే శామ్యూల్, ఛైర్మన్ చిన్నారెడ్డి, కోదండరెడ్డి, మెట్టు సాయి కుమార్, నర్సింహ రెడ్డి, నూతి శ్రీకాంత్, బొల్లు కిషన్, ఫిరోజ్ ఖాన్, దీపాజ్ జాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రేమ్‌లాల్ మరణానికి సంతాప సూచకంగా 2 నిమిషాలు మోనం పాటించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాయితీగా, పార్టీ కోసం సర్వం త్యాగం చేసిన నాయకులు ప్రేమ్ లాల్ అని అన్నారు. ప్రేమ్ లాల్ పార్టీ చెప్పిన పని చేస్తూ క్రమశిక్షణ గా ఉన్న నాయకులు నాకు పీసీసీ వచ్చింది పీసీసీ కార్యవర్గంలో ఆయనకు మంచి స్థానం దక్కేది అని అన్నారు.ప్రేమ్ లాల్ కుటుంబానికి అండగా పార్టీ నిలబడుతుంది. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ 140 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా నిలబడింది అంటే అది కార్యకర్తల కృషి ఫలితమే అని ఆయన చెప్పారు.

## పెళ్లి చేసుకోవాలన్నందుకే శివనీల హత్య

### షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి

### మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

### కన్హా శాంతివనంలో వార్డెన్‌గా పనిచేస్తున్నాడు

### రెండు హత్యలు, హత్యాయత్నం కేసుల్లో దేవదాసు నిందితుడు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జనవరి 25:** సంగమేశ్వర లాడ్జిలో మహిళను దారుణంగా హత్య చేసిన నిందితుడిని రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించారు. షాద్‌నగర్ డివిజన్ ఎసిపి రంగస్వామి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐలు సుశీల, బలరాం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు. నందిగామ మండలం పిట్టలగూడకు చెందిన మహిళా కూలీ శివనీల (35) చేగూరులోని కన్హా శాంతివనంలో స్వీపర్‌గా పనిచేస్తున్నది. అదే ఆశ్రమంలో ప్రైవేటు వార్డెన్‌గా ఇంటర్ కాలేజీలో పని చేస్తున్న కర్నూలు జిల్లా, గోనెగొండ్ల మండలం బండమీది అగ్రహారం గ్రామానికి చెందిన దేవదాసు మృతురాలిలో సహజీవనం చేస్తున్నాడు. నిందితుడు బీఏ డిగ్రీ, డిప్లొమా ఈసీఈ చదివి 2012లో ఇంద్రసుహాసినిని వివాహం చేసుకున్నాడు. అతనికి ఇద్దరు కూతుళ్లు. అయితే మనస్పర్ధలతో భర్త వదిలేసి పుట్టింటికి వెళ్లింది. భార్య వెళ్లిపోయాక కాంట్రాక్టు బేసిక్‌పై జూనియర్ లైన్‌మెన్‌గా ఆంధ్రప్రదేశ్‌లో పని చేశాడు.నిందితుడి నేర చరితను పరిశీలిస్తే.. బైలుప్పలకు చెందిన మహిళ లక్ష్మిని పరిచయం చేసుకొని సహజీవనం చేశాడు. ఆ తర్వాత ఆమెపై అనుమానంతో మోటర్‌సైకిల్‌పై తీసుకెళ్లి గొంతు నులిమి హత్య చేశాడు. శవాన్ని పెట్రోల్ పోసి తగలబెట్టాడని ఏసీపీ రంగస్వామి వివరిం చారు. అలాగే మరో కేసులో కర్నూలు జిల్లా కేంద్రంలో 2023 డిసెంబర్‌లో సిల్వర్ జూబ్లీ కాలేజీ వద్ద టిఫిన్ సెంటర్‌లో ఉండే మరో మహిళ లక్ష్మితో వివాహేతర బంధం పెట్టుకున్నాడు. ఆమె భర్త రమేశ్ వారిని కలవనీయకపోవడంతో 2024లో నిందితుడు వాళ్ల ఇంటికి వెళ్లి రమేష్‌పై హత్య ప్రయత్నం చేశాడు. ఈ కేసుల్లో త్రీటౌన్ కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు రౌడీ షీటర్ ఓపెన్ చేశారని ఏసీపీ తెలిపారు. ఆ తర్వాత అక్కడి నుంచి తన మకాం మార్చి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామకు వచ్చాడు. కన్హా శాంతివనంలోని కేసీసీ కాలేజీలో వార్డెన్‌గా పనిచేస్తూ హౌస్‌కీపింగ్ చేస్తున్న మృతురాలు పిట్టల శివనీలతో పరిచయం పెంచుకోగా ఆమె నిందితుడి మాటలు నమ్మి మోస పోయింది. పెళ్లి చేసుకుంటానని ఆమెను నమ్మించి మోసం చేశాడు. ఈ నెల 20న ఉదయం షాద్‌నగర్‌కు పిలిచి స్థానిక సంగమేశ్వర లాడ్జిలో 202 రూమ్ బుక్ చేసుకొని ఆమెను చీర కొంగుతో ముడివేసి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడని ఏసీపీ తెలిపారు. ఆమె శరీరంపై గల బంగారం, వెండి వస్తువులను దొంగిలించి బైక్‌పై పారి పోయా డు. వీటిని పోలీసులు స్వాధీనం చేసు కున్నట్లు తెలిపారు. ఈ కేసు దర్యాప్తును కమి షనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి ఆదేశాలతో శంషాబాద్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్‌కుమార్, స్థానిక ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో పట్టణ సీఐ విజయ్‌కుమార్, ఎస్‌ఐలు బల రాం, సిబ్బంది జాకీర్, కరుణాకర్, నరేందర్, రాజేష్, సాయిచంద్ర, రఫీ, రాఘవేందర్ సహకారంతో నిందితుడిని పట్టుకున్నట్లు తెలిపారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎసిపి రంగస్వామి

## వరద ప్రవాహంతో సీకెంట్‌పైల్ మధ్య రంధ్రాలు

### ఎన్‌డిఎస్‌ఎ సూచన ప్రకారం శాశ్వత మరమ్మతులు చేపట్టాం

### అఫ్కాన్స్-విజేత-పిఇఎస్ జాయింట్ వెంచర్ ప్రతినిధులు జస్టిస్ ముందు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** అన్నారం డిజైన్ లోపం వల్లే వరద ప్రవాహంలో సీకెంట్‌పైల్ మధ్య గ్యాప్‌లతో రంధ్రాలు పడ్డాయని అఫ్కాన్-విజేత-పిఇఎస్ జాయింట్ వెంచర్ ప్రతినిధులు జస్టిస్ పిసిఘోష్ ఎదుట వాగ్మూలం ఇచ్చారు. శనివారం బిఆర్‌కెభవన్‌లో పిసిఘోష్ ఆధ్వర్యంలో బహిరంగ విచారణ జరుపగా ఇద్దరు ప్రతినిధులు హాజరై బ్యారేజి ప్రమాదంలో పడటానికి తాము ఎంత మాత్రం బాధ్యులం కాదని తెలిపారు. 2016 జూన్‌లో బ్యారేజి నిర్మాణం చేపట్టగా 2019లో పూర్తిచేశామని 2021డిసెంబర్ వరకు డిఫెక్ట్ లాయబిలిటి పీరియడ్ పూర్తైయిందని వివరించారు. బ్యారేజీ తీవ్రంగా దెబ్బతిన్నందున మోడల్ స్టడీస్ ఆధారంగా శాశ్వత మరమ్మ తులే పరిష్కార మని నిర్మాణ సంస్థ ప్రతి నిధులు వివరించారు. అన్నారంలో బుంగలు ఎప్పుడు గుర్తించారనే అంశంతోపాటు అన్నారం బ్యారేజీ వద్ద 28, 38, 35, 48 పియర్ల వద్ద ఏర్పడిన నాలుగు బుంగలపై జస్టిస్ పిసి ఘోష్ సంస్థ ప్రతినిధుల నుంచి వాగ్మూలం తీసుకొన్నారు. 2020 నుంచి బుంగలు పడుతూ వచ్చాయని వారు బదులిచ్చారు. 35వ పియర్ వద్ద పడిన పెద్ద గుంతకు చేపట్టిన కెమికల్ గ్రౌటింగ్‌పై నిపుణులు ప్రశ్నించారు.మరమ్మతుల కోసం 13 టన్నుల రసాయనాలు వినియో గించి నట్లు ఇంజినీర్ అధికారులు చెప్పిదానికి భిన్నంగా నిర్మాణ సంస్థ ప్రతినిధులు 7 టన్నులే వాడినట్లు చెప్పడం వంటి అంశాలపై జస్టిస్ ఆరా తీశారు. వరదలకు సీసీ బ్లాక్స్ కొట్టుకుపోవడంపై వివరాలు తెలుసుకున్నారు. ఆపరేషన్ షెడ్యూల్ ఎవరిచ్చారని అడిగారు. పియర్స్ వద్ద వరద నీరు దిగువకు దూకే విధానానికి సంబంధించిన వివరాలను ఆరా తీశారు. పియర్ల వద్ద వెంట్‌లు, గేట్లను పగుళ్ల ఏమైనా ఏర్పడటం అనే వివరాలు సేకరించారు. బ్యారేజీకి సంబంధించిన డ్రాయింగ్స్, అండర్ కవర్ డ్రాయింగ్స్, డిజైన్ల తదితరమైన వాటిని సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వహణపైనా ఆరా తీశారు.

## ఫార్ములా-ఇ కార్ రేసులో ఎసిబి దూకుడు

### హెచ్‌ఎండిఎ నుంచి రూ.55 కోట్లు అందుకున్న ఎఫ్‌ఇఒకు నోటీసులు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎసిబి దూకుడు పెంచింది. ఈ కేసులో హెచ్‌ఎండిఎ నుంచి 55 కోట్ల రూపాయల నిధులను అందుకున్న ఫార్ములా ఈ ఆపరేషన్ (ఎఫ్‌ఈఓ) సంస్థకు ఎసిబి శనివారం నాడు నోటీసులు జారీ చేసింది. హెచ్‌ఎండిఎ నుంచి 55 కోట్ల రూపాయలను చట్ట వ్యతిరేకంగా, ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా ఎఫ్‌ఈఓ అందుకున్నట్లు ఎసిబి ఆరోపిస్తుండడం తెలిసిందే. దీనిపై వెంటనే సమాధానం ఇవ్వాలని ఎసిబి అధికారులు ఎఫ్‌ఈఓ సిఎఓకు నోటీసులు జారీ చేశారు. అయితే దీనిపై సమాధానం ఇచ్చేందుకు తనకు నాలుగు వారాల గడువు కావాలని ఎఫ్‌ఈఓ సిఎఓ కోరగా అందుకు ఎసిబి అధికారులు సానుకూలంగా స్పందించారు. కాగా ఈ కేసులో ఎసిబి ఇప్పటికే మొదటి ముద్దాయిగా వున్న మాజీ మంత్రి కెటిఆర్, రెండ వ ముద్దాయిగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, మూడవ ముద్దాయిగా వున్న హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్‌ఎన్ రెడ్డి, గ్రీన్ కో, ఎస్ నెక్స్‌ట్ జెన్ కంపెనీల ప్రతినిధుల నుంచి వాంగ్మూలం తీసుకోవడం తెలిసిందే. ఈ కేసులో నిధులు అందుకున్న ఎఫ్‌ఈఓ కంపెనీకి సిఎఓగా వున్న వ్యక్తి వాంగ్మూలం నమోదు చేయాలని నిర్ణయించిన ఎసిబి ఈ మేరకు నోటీసులు జారీ చేసింది.

## కిషన్‌రెడ్డి కొత్త ప్రాజెక్టులు ఎన్ని తెచ్చారు?

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ అభివృద్ధిపై శాపనార్థాలు పెట్టడం కాదు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేతనైతే కేంద్రం నుంచి కొత్త ప్రాజెక్టులు పట్టుకొని రావాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనవాస్ హితవు చెప్పారు. శనివారం సిఎల్‌పి కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కిషన్‌రెడ్డి పదేళ్లు మంత్రిగా ఉండి తెలంగాణకు కొత్త ప్రాజెక్టు తీసుకు వచ్చాడా..? ప్రభుత్వ విప్ ప్రశ్నించారు. బీఆర్‌ఎస్‌తో లోపాయికారీ ఒప్పందంతో కిషన్‌రెడ్డి పనిచేస్తున్నాడని ఆది శ్రీనివాస్ ఆపాదించారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను ప్రపంచ ఆర్థిక దిగ్గజాల ముందు ఉంచి లక్షా 79 వేల కోట్ల పెట్టుబడులు తీసుకువస్తే కిషన్‌రెడ్డికి ఏం నొప్పి అని నిలదీశారు. బీఆర్‌ఎస్ పాటనే కిషన్ రెడ్డి పాడుతున్నాడని వారు రాసిచ్చిన స్క్రిప్టును వల్లిస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు కూడా తీసుకురాని నువ్వు మా సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తావా అని అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దావోస్‌కు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు పెట్టుబడుల కోసం వెళ్లలేదా? అని అడిగారు. బీజేపీ ముఖ్యమంత్రులతో పోటీ పడి కంపెనీలను ఆకట్టుకొని సిఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చారని ఆయన వివరించారు. తన ప్రసంగంతో పెట్టుబడి దారులను సీఎం రేవంత్ రెడ్డి ఆకట్టుకున్నారని ఆయన తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్ కు పెట్టుబడిదారులు ఫిదా అయ్యారని తెలిపారు. దావోస్ నుంచి తీసుకువచ్చిన పెట్టుబడులను చూసి కిషన్‌రెడ్డి గర్వించాలని హితవు చెప్పారు.



ఎపిటిబిఇఎఫ్ త్రైవార్షిక మహాసభలో మాట్లాడుతున్న ఎఐబిఇఎ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం, చిత్రంలో ప్రొఫెసర్ బాబుమాధ్యుస్, బిఎస్ రాంబాబు తదితరులు

## జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని హామీ ఇవ్వాలి

### ఎఐబిఇఎ ప్రధాన కార్యదర్శి సిహెచ్.వెంకటాచలం

### పెట్టుబడిదారి విధానం పెరిగితే దేశానికి అత్యంత ప్రమాదం: ప్రొ. బాబుమాధ్యుస్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** దేశంలో జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరించబోమని 2025-26 బడ్జెట్ కేంద్రం హామీ ఇవ్వాలని అఖిల భారత బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) ప్రధాన కార్యదర్శి సిహెచ్. వెంకటాచలం డిమాండ్ చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలను పాలకులు విడనాడనట్లయితే ఉధృతమైన పోరాటాలు, సమ్మెలు చేపట్టడానికి బ్యాంకింగ్ ఉద్యోగులు వెనుకాడబోరని ఆయన హెచ్చరించారు. బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న ఈ కొత్త తరహా ప్రమాదాలకు వ్యతిరేకంగా వాణిజ్య బ్యాంకులతోపాటు సహకార, గ్రామీణ బ్యాంకుల ఉద్యోగులు ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలో రెండు రోజులపాటు జరగనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎపిటిబిఇఎఫ్) 30వ త్రైవార్షిక మహాసభలను వెంకటాచలం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రభుత్వ రంగ బ్యాంకులను ప్రైవేటీకరించడమంటే ప్రజలు పొదుపు చేసిన దాదాపు రూ.280 లక్షల కోట్ల ప్రజాధనాన్ని ప్రైవేటీకరించడమేనన్నారు. నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ (బెంగళూరు) ప్రొఫెసర్ బాబు మాధ్యూస్ మాట్లాడుతూ దేశంలో అసాధారణమైన అసమానతలు కొనసాగుతున్నాయని, ఒక శాతం ఉన్న సంపన్నులు 70 శాతం మంది ప్రజలను శాసిస్తున్నారన్నారు. ఇప్పటికే నయా ఉదారవాద విధానాలు ప్రపంచాన్ని తన నియంత్రణలోకి తీసుకున్నాయని, దేశంలో ఏకీకృత పెట్టుబడిదారి విధానం మరింత పెరిగితే దేశానికి, ప్రజలకు అత్యంత ప్రమాదమని ఆయన హెచ్చరించారు.ఆలిండియా ప్రొగ్రెసివ్ ఫోరం జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ యుగల్ కిషోర్ రాయలు మాట్లాడుతూ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం చేయడంతో ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు సామాజిక భద్రత కూడా లేకుండా పోతున్నదన్నారు.

## పోచారంలో హైడ్రా కూల్చివేతలు షురూ



పోచారం మున్సిపల్ కాచవాని సింగారం దివ్యానగర్‌లో మల్లారెడ్డికి చెందిన ప్రధాన ద్వారం గేట్లు తొలగిస్తున్న హైడ్రా అధికారులు

### రోడ్డును అక్రమించిన ప్రహరీగోడ, గేట్లు కూల్చివేత

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 25, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ కాచవాని సింగారం దివ్యానగర్‌లో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాలు కూల్చివేశారు. శనివారం తెల్లవారుజామునుండే హైడ్రా అధికారులు పూర్తి బందోబస్తుతో సంఘటనాస్థలికి చేరుకుని కూల్చివేయడం ప్రారంభించారు. దివ్యానగర్‌లో నల్లమల్లారెడ్డి విద్యా సంస్థల్లో రోడ్లను ఆక్రమించి నిర్మించిన ప్రహరిగోడ, గేట్లను గేటెడ్ కమ్యూనిటీ కాకపోవడంతో కూల్చివేతకు పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఉదయం తెల్లవారు జామునుండే హైడ్రాకు చెందిన 8 టీంలు నాలుగు బృం దాలుగా విడిపోయి ఒకేసారి కూల్చివేతలు ప్రారం భించారు. దాదాపు 150 మంది హైడ్రా సిబ్బందితో పాటు మరో వంద మందికిపైగా పోలీసులు పాల్గొన్నారు. పాతిక సంవత్సరాల క్రితం ఘట్‌కేసర్ మండలం పోచారం మున్సిపాల్టిలోని కాచవాని సింగారంలో రెండు వందల ఎకరాలకుపైగా స్థలంలో పంచాయతీ లే అవుట్ ఏర్పాటు చేశారు. ఇక్కడి ప్లాట్లను అధికంగా సింగరేణి కార్మికులు కొనుగోలుచేసి సొసైటీ ఏర్పాటు చేశా రు. అయితే సొసైటీ ఆధ్వర్యంలో మల్లారెడ్డి వెంచర్‌ను తన అదుపులో పెట్టుకుని అభివృద్ధి పనులు చేపడతానని ప్లాట్ల యాజ మానులకు తెలిపారు. అయితే వెంచర్‌ను అనుకున్న స్థాయిలో అభివృద్ధి చేయకపోవడంతో ఆయా శాఖల అధికారులకు అప్పట్లోనే ఫిర్యాదులు చేశారు. అప్పట్లో ఎవరు పట్టించుకోలేదు. వారే తిరిగి ఇటీవల ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేయడంతో హైడ్రాకు ఫిర్యాదు చేశారు. వారితోపాటు స్థానికంగా ఆయా కాలనీల్లో నివాసం ఉంటున్నవారు. కాచవాని సింగారం గ్రామస్తులు తమ రాకపోకలకు అడ్డుగా ప్రహారిగోడ నిర్మించారని ముక్కుమ్మడిగా హైడ్రాను కలిసి ఫిర్యాదు చేయడంతో ఇటీవల హైడ్రా కమిషనర్ రంగనాథ్ దివ్యానగర్‌ను సందర్శించారు. కూల్చివేత సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి బందో బస్తు మధ్యన హైడ్రా అధికారులు గేట్లు, ప్రహారిగోడ కూల్చివేశారు. అయితే ఇది అన్యాయం, అక్రమం అంటూ తమకు ఎలాంటి నోటీస్ ఇవ్వకుండా హైడ్రా అధికారులు కూల్చివేతకు పాల్పడుతున్నారని నల్లా మల్లారెడ్డి కళాశాల చైర్మన్ నల్లమల్లారెడ్డి, నల్ల దివ్య, సంపత్‌రెడ్డిలతో పాటు స్థానిక ప్రజలు ఆవేదన వెలిబుచ్చిన పట్టించుకోలేదు. అడ్డుతగిలిన వారిని పోలీసులు పక్కకు తప్పించి జేసీబీ యంత్ర సహాయంతో కూల్చివేత కొనసాగించారు. మల్లారెడ్డి ఇంటి వద్ద గల రోడ్లకు అడ్డుగా నిర్మించిన ప్రధాన గేటు, ప్రహారీగోడతో పాటు కాచవాని సింగారం మహేశ్వర్‌నగర్ కాలనీ రోడ్డుతో పాటు మల్లారెడ్డి వెంచర్ చుట్టూ నిర్మించిన ప్రహారిగోడను కొంత మేరకు కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు.

**కూల్చివేత అక్రమం, అన్యాయం: చైర్మన్ మల్లారెడ్డి**

దివ్యానగర్‌లో తన పట్టా భూమిలో నిర్మించిన ప్రహరి గోడను హైడ్రా అధికారులు కూల్చివేయడం దారుణమని నల్ల మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్మన్ మల్లారెడ్డి అన్నారు. అన్యాయంగా తన పట్టా భూమిలో ఇంటి రక్షణ కొరకు నిర్మించుకున్న ప్రహారీగోడ, గేట్లు కూల్చివేశారని అన్నారు. దివ్యానగర్ ప్లాట్ల ఓనర్స్ అసోసియేషన్ వారు తమ రక్షణ కొరకు కాలనీచుట్టూ ప్రహారిగోడను కూల్చివేశారని కోర్టు ఉత్తర్వులు కూల్చి వేయవద్దని స్పష్టంగా ఉన్నా హైడ్రా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

# గణతంత్ర రాజ్యంగా భారత్ వర్ధిల్లాలి: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** ప్రజాస్వామిక, సార్వభౌమ గణతంత్ర రాజ్యంగా భారతదేశం వర్ధిల్లాలని అందుకు మూలాధారమైన రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలను స్మరిస్తూ సంవిధానాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వం ఏర్పడినపుడే కాలంలోనే అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముఖ్యంగా మహిళల సాధి కారత కోసం వారికి ఉచిత బస్సు సౌకర్యం, రూ.500లకే సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సహాయాన్ని రూ.10లక్షలకు పెంపు వంటి సంక్షేమ పథకాలతో పాటు ఉద్యోగాల భర్తీవంటి కార్యక్రమాలు చేపట్టిన విషయాన్ని సిఎం గుర్తుచేశారు.

## పోలీసులు ఎదుట లొంగిపోయిన మహిళామావోయిస్టు

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాతవార్త:** ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ పర్య వేక్షణలో ప్రభుత్వనిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన భద్రాద్రి కొత్త గూడెం మణుగూరు ఏరియాకమిటీకి చెందిన పార్టీ సభ్యురాలు శనివారం పోలీసుల ఎదుట లొంగిపోయారని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం, ఉసూర్ పిఎస్‌పరిధిలోని మల్లంపేట గ్రామానికి చెందిన పార్టీ సభ్యురాలు మడవి మంగ్లీ నవ్వ(26),మహేష్ బాబాసాహెబ్, ఓఎస్డి ములుగు ఎదుట లొంగిపోవడం జరిగింది.లొంగిపోయిన మడవి.మంగ్లీ తన చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయింది. కొరుగుట్ట గ్రామానికి చెందిన బోటి అనే మిలిషియా కమాండర్ ప్రోత్సాహంతో ఈమే మిలిషియా సభ్యురాలిగా పార్టీలో చేరారు.

## బాండ్ల మీద అప్పు రూ.3.49 లక్షల కోట్లు

### ఈ అప్పులు 2060 నాటికి చెల్లించాల్సిందే

### రాష్ట్ర సర్కార్‌కు స్పష్టం చేసిన రిజర్వ్ బ్యాంక్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణ సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా సేకరించిన అప్పులను 2060 నాటికి పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని రాష్ట్ర సర్కార్‌కు రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు బాండ్ల ద్వారా బహిరంగ మార్కెట్‌లో చేసిన అప్పులను తిరిగి చెల్లింపులు చేసే విషయమై రిజర్వ్ బ్యాంక్ స్పష్టత నిచ్చింది. జనవరి 2015 నుండి ఈ నెల 15వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వాలు సెక్యూరిటీ బాండ్ల ద్వారా చేసిన మొత్తం అప్పు 3,49,137 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు తెలిపింది. ఈ అప్పులన్నీ గరిష్టంగా 45ఏళ్ల కాల పరిమితితో సమీకరించారని,ఈ లెక్కన 2060నాటికి వీటన్నింటినీ తీర్చాల్సి ఉంటుందని తాజాగా విడుదల చేసిన ఔట్ స్టాండింగ్‌స్టేట్ గవర్నమెంట్స్ సెక్యూరిటీస్ నివేదికలో తెలిపింది. వచ్చే నాలుగేళ్లలో రూ.60,947.18కోట్ల చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది.

## రాజ్యాంగ నిర్మాతల ఆశయాలు నెరవేర్చేందుకు పాలకులు మరింత కృషి చేయాలి

**రాష్ట్ర ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** రిపబ్లిక్ డే, జనవరి 26, సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బిఆర్‌ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాకాంక్షలు తెలిపారు.స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామిక స్వయంపాలనను అమలులోకి తెచ్చి, భారతదేశాన్ని సార్వభౌమాధికార, సర్వసత్తాక, గణతంత్ర దేశంగా నిలుపుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 ఏండ్లయిందని కేసీఆర్ అన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.



అంత్యక్రియల్లో పాల్గొని సోదరి సకలమ్మకు నివాళులర్పిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్

## కెసిఆర్ సోదరి సకలమ్మ అంత్యక్రియలు

### హాజరైన మాజీ సీఎం కేసీఆర్

**మేడ్చల్, జనవరి 25, ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్ సోదరి చీటి సకలమ్మ అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుతో రాష్ట్ర ప్రముఖ నేతలు పాల్గొని నివాళులర్పించారు. మేడ్చల్ మండలంలోని పూడూర్ మునీరాబాద్ గ్రామాల మధ్యలో గల సుభిక్ష విల్లాలో నివాసముంటున్న సకలమ్మ శుక్రవారం మృతి చెందగా శనివారం ఉద యం స్థానిక స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. అంత్యక్రియలకు శనివారం ఉదయమే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కుటుంబ కుటుంబ సభ్యులతో వచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ తన సోదరి ఇంటికి వచ్చి ముందుగా నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన స్మశానవాటిక వద్దకు అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్సీలు కవిత, శంభీపూర్ రాజు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, నాయకులు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, నంది కంటి శ్రీధర్, ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక నేతలు నందారెడ్డి, భాస్కర్ యాదవ్, రాజమల్లారెడ్డి, బాబుయాదవ్,గణేష్,భాగ్యరెడ్డి, జగన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో సహకారం

### సింగరేణి, ఐఐటీ మధ్య సమావేశం

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** సింగరేణికి మేధో విజ్ఞానాన్ని, సాంకేతికతను అందించేందుకు ఐఐటీ ముందుకొచ్చింది. బొగ్గు మైనింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి కాలరీస్ లిథియం లాంటి క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించాలన్న ఉద్దేశ్యంతో ఐటీఐల రెండు సంస్థల మధ్య ఒప్పందం జరిగిన నేపథ్యంలో హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో శనివారం సంబంధిత అధికారులు సమావేశమయ్యారు.ఈ సమావేశంలో క్రిటికల్ మిన రల్స్ మైనింగ్ రంగంలో సంయుక్త పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది.క్రిటికల్ మినరల్స్ రంగంలోకి ప్రవేశించేందుకు సింగరేణి చేస్తున్న ప్రయత్నాలకు హైదరాబాద్ ఐఐటీపూర్తి సహకారం అందిస్తుందని ఆ సంస్థ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరామ్‌కు హామీ ఇచ్చారు.

## ఇద్దరికి కీర్తిచక్ర, 14మందికి శౌర్యచక్ర అవార్డులు

**న్యూఢిల్లీ, జనవరి25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం కీర్తిచక్ర, శౌర్య చక్ర అవార్డులను ప్రకటించింది వీటితోపాటు 93 గ్యాలంట్రీ అవార్డులను కూడా రాష్ట్రపతిద్రౌపది ముర్ము ఆమోదించారు. త్రివిధదళాలకుచెందినవారిని గ్యాలంట్రీ అవార్డులకు ఎంపికచేస్తున్నసంగతి తెలిసిందే. కీర్తిచక్ర అవార్డుకు ఒకరు, ముగ్గురిశౌర్యచక్ర అవార్డులకు మరణానంతరం ఎంపికచేసారు. పంజాబ్‌రెజిమెంట్‌కు చెందిన 22 రాష్ట్రా రైఫిల్స్ లోపనిచేస్తున్న మేజర్‌మంజిత్‌కు కీర్తిచక్ర అవార్డు లభించింది. ఆర్టిలరీ రెజిమెంట్‌కుచెందిన నాయక్ దిల్వార్ ఖాన్‌కు మరణానంతరం కీర్తిచక్ర అవార్డునిచ్చారు. ఇక శౌర్యచక్ర అవార్డుల్లో రాష్ట్రీ రైఫిల్స్‌నుంచి ఇద్దరు మేజర్లు ఆశిష్ దహియాతోపాటు మేజర్‌కునాల్, మేజర్‌సతేంద్రధంకర్, కెప్టెన్ దీపక్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ ఏమన్‌సింగ్ హన్సి, సుబేదార్ వికాస్ తోమర్, సుబేదార్ మోహన్‌రామ్, హవల్దార్‌రోహిత్‌కుమార్,హవల్దార్‌ప్రకాష్ తమాంగ్‌లకు శౌర్యచక్ర అవార్డులు లభించాయి. వీరుకాకుండా 93 మందికి ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, నావికాదళాలనుంచి అత్యున్నతపురస్కారాలు ప్రకటించింది.

# అలరించిన 'భారత్‌మాత హారతి'ర్యాలీ

### నేటి నుంచి వచ్చే రిపబ్లిక్‌డే దాకా యాత్రకొనసాగింపు: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట), జనవరి 25,ప్రభాతవార్త:** నెక్లెస్ రోడ్డులో ఆదివారం జరగనున్న భారత మాత హారతి కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం ప్రసాద్ ఐ మ్యాక్స్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు జరిగే విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారతమాత విగ్రహం ఊరేగింపు ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ట్రాక్టర్ ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీజేపీ కార్యకర్తలు హాజరయ్యారు.భారత మాత హారతి కార్యక్రమం లో భాగంగా ర్యాలీ అనంతరం నెక్లెస్‌రోడ్డులోని కార్యక్రమ ప్రాంగణంలో భరతమాత విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసారు.ప్రతి ఏటా గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే భారత మాత మహా హారతిని ఈ సారి కూడా అంతే వైభవంగా నిర్వహి స్తామని నిర్వహకులు తెలియజేసారు. ఆదివారం నుంచి ఈ యాత్రను ప్రారంభించి వచ్చే ఏడాది 2026 జనవరి 26వరకు నిర్వహిస్తామని తెలంగాణా రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ హాజరు అవుతారని అన్నారు. గతంలో కూడా అనేక మంది ప్రముఖులు హాజరయ్యారని అన్నారు. ఈ సారి కూడా వారం దరూ హాజరవుతారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.దేశ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని కిషన్ రెడ్డి స్పష్టం చేసారు.



భారత మాత హారతి ర్యాలీలో ట్రాక్టర్ నడుపుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# యువత ఓటుహక్కు వినియోగించుకోవాలి

### తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 25 ప్రభాతవార్త:** 18 ఏళ్లు నిండిన ప్రతీఒక్క యువత ఓటరుగా తమ పేరును నమోదు చేసుకొని ఎన్నికల్లో తమవంతు బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకొని ప్రజాస్వామ్యానికి ప్రగతి బాటలు వేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నరు జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ తెలంగాణ ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుము దిని, రాష్ట్ర చీఫ్ ఎన్నికల అధికారి సి.సుద ర్శన్‌రెడ్డి, హైదరాబాద్ జిల్లా అదనపు ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్టేట్ ఐకాన్ లఘుచిత్రాన్ని తిలకించారు.

అనంతరం గవర్నరు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉం దన్నారు. సభకుముందు భారత చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వీడియో సందేశాన్ని అందించారు.కొత్తగా ఓటరుగా నమోదు చేసుకొన్న పలువురికి ఎన్నికల గుర్తింపు కార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న అధికారు లలో రాజర్షి షా, ఆశీష్ సంగవాన్, వెంకటేష్, పి.ప్రవీణ్య, అనుదీప్ దురిశెట్టి, బి.రాహుల్, అగర్వాల్, రమణకుమార్, జితేందర్‌రెడ్డి, జగదీ శ్వర్‌రెడ్డి, బి.తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, విజయ కుమార్ తదితరులున్నారు.




గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ నుండి అవార్డు అందుకుంటున్న పోలీస్ ఉన్నతాధికారి తదితర అతిథులు

# తిలక్ వర్మ జోష్‌తో రెండో మ్యాచ్ భారత్ కైవశం

### 2-0తో ఇంగ్లండ్‌పై భారత్ ఆధిక్యం

**చెన్నై, జనవరి 25:** చెన్నైవేదికగా ఇంగ్లండ్‌తో ఉత్కంఠభరితంగాసాగిన రెండో టి20 మ్యాచ్‌లో కూడా భారత్ విజయం సాధించింది. చివరి ఓవర్ వరకూ విజయం దోబూచులాటగా సాగిన ఈమ్యాచ్‌లో చివరకు భారత్ గెలిచింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 165 పరుగులు చేసింది. అనంతరం ఒక మోస్తరు లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా మరో 4 బంతులు మిగిలి ఉం డగానే విజయం సాధించింది. తిలక్‌వర్మ అర్ధ సెంచరీతో అజేయంగా నిలిచి జట్టును ఒంటిచేత్తో గెలిపించాడు. భారత్‌కు అద్భుత విజయం ఇచ్చి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్‌ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు అర్షదీప్‌సింగ్ ఆదిలోనే షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్‌లోనే ఫిలిప్ సాల్ట్‌ను ఔట్ చేసాడు. మరో ఓపెనర్ బెన్‌డకెటన్ కూడా ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు. ఈ దశలో కెప్టెన్ జోస్‌బట్లర్(45) నిలబడి రాణించాడు. ఇతర బ్యాటర్లసాయంతో స్కోరుబోర్డును 150 పరుగుల మార్కు దాటించాడు. తుది జట్టులో చోటు సంపాదించిన బ్రైడెన్‌కేర్‌నస 31, జెమీ స్మిత్ 22లు రాణించడంతో ఇంగ్లండ్ 20 ఓవర్లలో 9వికెట్లనష్టానికి 165 పరుగులుచేసింది. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి రెండు, అక్షర్ పటేల్ రెండు వికెట్లుతీస్తే అర్షదీప్‌సింగ్, హార్దిక్ పాండ్యా, వాషింగ్టన్ సుందర్, అభిషేక్‌శర్మలు ఒక్కో వికెట్ చొప్పున తీసారు. 166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. గత మ్యాచ్ హీరో అభిషేక్‌శర్మ 12తో పాటు సంజూశాంసన్ ఐదు, సూర్యకుమార్ యాదవ్12, ధ్రువ్‌జురేల్ నాలుగు, హార్దిక్ పాండ్యా ఏడు పరుగులతో పూర్తిగా విఫలం అయి 78 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది. ఈ దశలో టెయిలెండర్లతో కలిసి తెలుగు క్రికెటర్ తిలక్ వర్మ జట్టును గెలిపించాడు. 55 బంతుల్లో 72పరుగులతో నాటౌట్‌గా నిలిచి భారత్‌కు విజ యం తెచ్చాడు. మూడో టి20 మ్యాచ్ ఈనెల 28న రాజ్‌కోట్ వేదికగా జరగనున్నది.





జస్టిస్ జగదీష్ సింగ్ ఖేహర్ (పద్మవిభూషణ్)



వాసుదేవన్ నాయర్ (పద్మవిభూషణ్)



నల్లి కుప్పుస్వామి శెట్టి (పద్మ భూషణ్)



ఒసాము సుజికీ (పద్మ భూషణ్)



ఎ.సూర్యప్రకాష్ (పద్మ భూషణ్)



పంకజ్ ఉదాస్ (పద్మ భూషణ్)

# బాలకృష్ణకు పద్మభూషణ్, నాగఫణిశర్మకు పద్మశ్రీ

### డి.నాగేశ్వర్ రెడ్డి సహా 7 గురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ, రెండు తెలుగు రాష్ట్రాలకు ఏడు 'పద్మ'పురస్కారాలు

**న్యూఢిల్లీ, జనవరి 25:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికిగాను పద్మ పురస్కారాలనుప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ ప్రతిష్టాత్మక అవార్డులకు ఎంపికచేసింది.రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటుచేసే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వీరందరికీ స్వయంగా ఈపురస్కారాలను అందచేస్తారు. మొత్తం 139 మందిని పద్మ అవార్డులకు ఎంపికచేస్తే వారిలో ఏడుగురికిపద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్ పురస్కారాలు లభించాయి. వీరుకాకుండా 113 మందికి పద్మశ్రీ అవార్డులు లభించాయి. వీరిలో 23 మంది మహిళలున్నారు. పది మంది విదేశీ ప్రముఖులు కాగా 13 మందికి మరణానంతరం పురస్కారాలు ప్రకటించారు.

**పద్మవిభూషణులు వీరే:** తెలంగాణలోని ఏసియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎ ంటరాలజీ అధినేత డాక్టర్ దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మవిభూషణ్‌పురస్కారం వరించింది. చండీఘర్‌కు చెందిన రిటైర్డ్ జస్టిస్‌జగదీష్‌సింగ్ ఖేహార్‌కు ప్రజావ్యవహారాలు విభాగంలో లభిస్తే గుజరాత్‌కు చెందిన కుముదిని రజినికాంత్ లఖియాకు కళలవిభాగంలో లభించింది. ఇదేవిభాగంలో కర్ణాటకకు చెందిన లక్ష్మీనారాయణ సుబ్రహ్మణియన్‌కు కూడా లభించింది. ఇక సాహిత్యం, విద్యకు సంబంధించి కేరళకు చెందిన ఎంటి వాసుదేవన్ నాయర్‌కు మరణానంతరం పురస్కారం లభించింది. అలాగే వాణిజ్యం పరిశ్రమకు సంబంధించి జపాన్‌కు చెందిన ఒసాము సుజుకికి మరణానంతర పురస్కారం అందించారు.అలాగే బీహార్‌కు చెందిన శారదా సిన్హాకు కూడా కళల విభాగంలోమరణానంతర పురస్కారం లభించింది.

**19 మందికి పద్మభూషణ్:**ఇకపద్మభూషణ్‌పురస్కారాలకు సంబంధించి నలుగురికి మరణానంతరం పద్మభూషణ్ పురస్కారాలు ప్రకటించారు. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌నుంచి చలనచిత్రరంగంలో విశేష సేవలందించినందుకుగాను ప్రముఖనటుడు దివంగత ముఖ్యమంత్రి తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించారు. ఆయనతోపాటు మాదిగహక్కులపరిరక్షణకు నిరంతర పోరాటంచేసిన మాది గరిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం వరించింది. ఇక పద్మభూషణ్‌పరంగాచూస్తే సాహిత్యం విద్య, జర్నలిజంలో కర్ణాటకకు చెందిన ఎ సూర్యప్రకాష్, కర్ణాటకనుంచి నటుడు అనంత్‌నాగ్, దేశరాజధానిఢిల్లీనుంచి సాహిత్యం విద్యవిభాగంలో బిబేక్ దేబ్రాయ్‌కు మరణానంతరం లభించింది. అస్సాంలో జతిన్‌గోస్వామి, కేరళ వైద్యుడు జోస్ చాకో పెరియప్పురం, ఎన్సీటీ ఢిల్లీకి చెందిన కైలాష్ నాథ్ దీక్షిత్, మహారాష్ట్రకు చెందిన మనోహర్ జోషిలకు వరించింది. జోషికి మరణానంతరం అవార్డునుప్రకటించారు. వర్తకం పారిశ్రామిక రంగంలో తమిళనాడునుంచి నల్లికుప్పుస్వామిచెట్టికేరళనుంచి క్రీడావిభాగంలో పిఆర్‌శ్రీజేష్, గుజరాత్‌కు చెందిన పంకజ్‌పటేల్‌మహారాష్ట్రకు చెందిన దివంగత కళాకారుడు పంకజ్ ఉధాస్‌కు ఉత్తరప్రదేశ్‌కు చెందిన రామ్ బహాదుర్‌రాయ్‌కు సాహిత్యం, విద్య,జ ర్నలిజంలలో పద్మభూషణ్ పురస్కారాలు వరించాయి. సంఘసేవలో సాధ్వీరితంబర, తమిళనాడుకు చెందిన ఎస్ అజిత్‌కుమార్, మహారాష్ట్రనుంచి శేఖర్‌కపూర్, తమిలనాడునుంచిశోభన చంద్రకుమార్, బీహార్‌నుంచి ప్రజావ్యవహారాల్లో దివంగతనేత సుశీల్‌కుమార్‌మోడీ, అమెరికాకు చెందిన వినోద్‌ధామ్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లలో పద్మభూషణ్ పురస్కారాలను కేంద్రంప్రకటించింది.

**113 మందికి పద్మశ్రీ పురస్కారాలు:** ఇక పద్మశ్రీ పురస్కారాలపరంగా మొత్తం 113 మందిని ఎంపికచేసారు. ఒడిశాకు చెందిన అద్వైత చరణ్ గడనాయక్, మహారాష్ట్రకు చెందిన అచ్యుత్ రామచంద్రపాలవ్‌లకు కళల్లో లభించింది. ఇక అమెరికాకు చెందిన అజయ్‌విభట్‌కు సైన్స్ ఇంజనీరింగ్‌లోను, అస్సాంకు చెందిన అనిల్‌కుమార్ బోరోకు సాహిత్యం విద్య,కళల్లో పశ్చిమబెంగాల్‌కు చెందిన అరిజిత్‌సింగ్‌మహారాష్ట్రనుంచి వాణిజ్యంపరిశ్రమల్లో అరుంధతీ భట్టాచార్య, త్రిపురనుంచి సాహిత్యంలో అరుణోదయ్‌సాహా, కెనడాకు చెందిన అరవింద్‌శర్మలకు సాహిత్యంలో పద్మశ్రీ వరించింది. ఒడిశా వైద్యుడు అశోక్‌కుమార్ మహాపాత్రకువైద్యంలోను, యుపినుంచి అశుతోష్‌శర్మకు సైన్స్ ఇంజనీరింగ్‌లోనూ కళల్లో మహారాష్ట్రకు సంబందించి అశ్వినిభిడే దేశ్‌పాండే, రాజస్థాన్‌నుంచి బైజ్‌నాథ్‌మహరాజ్‌కు ఆధ్యాత్మిక రంగంనుంచి పద్మశ్రీ లభించింది. ఇక ఢిల్లీనుంచి బ్యారీ గాడ్‌ఫ్రేజాన్, రాజస్థాన్‌నుంచి బేగం బాతూల్, ఢిల్లీనుంచి భరత్‌గుప్త్, మధ్యప్రదేశ్‌నుంచి బేరుసింగ్ చౌహాన్‌లకు పద్మశ్రీ లభించగా బీహార్‌నుంచి భీమ్‌సింగ్ భవేష్, కర్ణాటకనుంచి భిమవ్వదొడ్డబాలప్ప షిల్లేఖ్యతరాకు కళల్లోను అవార్డు వరించింది. ఎంపినుంచి భుదేంద్రకుమార్‌జైన్, ఢిల్లీనుంచి సిఎస్ వైద్యనాధన్, మహారాష్ట్రనుంచి చైత్రం దేవ్‌చంద్‌పవార్‌లకు లభిస్తే దివంగతనేత చంద్రకాంత్‌సేథ్,గుజరాత్‌కు చెందిన పురావస్తువిభాగంలో చంద్రకాంత్ సోంపురలను పద్మశ్రీ పురస్కారం లభించింది. ఫ్రాన్స్ నుంచి సైన్స్ ఇంజనీరింగ్‌లో చేతన్ ఇ చిట్నిస్, మేఘాలయకు చెందిన డేవిడ్ ఆర్ స్యీమిలేహ్, ఒడిశా కళాకారుడు దుర్గాచరణ్ రణ్‌బీర్, జమ్ముకాశ్మీర్‌నుంచి ఫరూక్ అహ్మద్‌మీర్,యూపినుంచి గణేశ్వర్‌శాస్త్రి ద్రవిడ్, అసానసంనుంచి గీతా ఉపాధ్యాయ్‌లకు కళలు, సాహిత్యం, విద్యలో పద్మశ్రీ లభించింది. బెంగాల్‌నుంచి గోకుల్ చంద్రదాస్, తమిళనాడునుంచి గురువాయూర్ దొరై, మధ్యప్రదేశ్‌నుంచి హరిచందన్‌సింగ్ భాట్టి హిమాచల్‌ప్రదేశ్‌నుంచి హరిమాన్‌శర్మ, పంజాబ్‌నుంచి హర్జీందర్‌సింగ్ శ్రీనగర్ వాలే, క్రీడల్లో హర్యానానుంచి హర్వీందర్‌సింగ్‌కు రాగా కర్ణాటక కళాకారుడు హసన్‌రఘుకు పద్మశ్రీ వచ్చింది. బీహార్‌వైద్యుడు హేమంత్‌కుమార్, యూపికి చెందిన హృదయనారాయణ్ దీక్షిత్,ఉత్తరాఖండ్‌కు చెందిన దివంగత ప్రతినిధి హగ్ కొల్లీన్ గాంట్జర్‌కు జర్నలిజంలోను అవార్డులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సాహితీవేత్త కెఎల్‌కృష్ణ, కేరళకు చెందిన కె ఓంమనకుట్టి అమ్మ, దివంగత సివిల్‌సర్వీస్ ప్రతినిధి బీహార్‌కు చెందిన కిశోర్‌కునాల్, నాగాలాండ్‌నుంచి వ్యవసాయంలో హాంథింగ్,తమిళనాడునుంచి లక్ష్మీపతి రామ సుబ్బయ్యర్ పద్మశ్రీలులభించాయి. గోవాకు చెందిన లిబియా లోబో సర్దేశాయి, తమిళనాడు ఎండి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మాడుగుల నాగఫణిశర్మ, జార్ఖండ్‌నుంచి మహాబీర్ నాయక్, బెంగాల్‌నుంచి మమతా శంకర్,తెలంగాణనుంచి ప్రజావ్యవహారాల్లో మందా కృష్ణమాదిగ, మహారాష్ట్రలో సాహితీవేత్త మారుతిభుజంగరావు చితం పల్లి, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన కళాకారుడు దివంగత మిరియాల అప్పారావు, బెంగాల్‌నుంచి నాగేంద్రనాథ్‌రాయ్,యూపినుంచి నారాయణ్ భూలయ్‌భాయ్‌కు మరణానంతరం అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్‌నుంచి వదిరాజ్ రాఘవేంద్రచార్య పంచముఖి పద్మశ్రీపురస్కారాలకు ఎంపిక చేసారు.

## నేడు మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేస్తూ పోలీసు శాఖ ఆదేశాలు జారీ చేసింది. మిలటరీ క్యాన్‌టీలు, కల్లు దుకాణాలు కూడా ఆదివారం మూసి వుంచుతారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసిలకు టిక్కెట్లు ఇవ్వాలి

**బిసి మేధావులు ఉద్యోగ,ఉపాధ్యాయ కులసంఘాల సమావేశం డిమాండ్**

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 25 ప్రభాతవార్త :**తెలంగాణ రాష్ట్రంలో మార్చి నెలలో జరగబోయే శాసనమండలి పట్టభద్రులు, ఉపాధ్యాయుల కోటాకింద జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు కూడా బిసిలకు జనాభా ప్రాతిపదిక టికెట్లు కేటాయించాలని, లేనిపక్షంలో ఆయా పార్టీలకు రాజకీయ పతనం, సమాధి తప్పదని వందలాదిమంది ప్రముఖులతో పెద్దయెత్తున సాగిన సమావేశం పలు సంయుక్తంగా హెచ్చరించాయి. రాష్ట్రం లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులు పూల రవీందర్, ప్రసన్న, హరికృష్ణలను బరిలో దింపుతున్నట్లు బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం లకిడీ కాపూల్‌లో జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శాసనమండలి ఎన్నికలు బిసిల పాత్రపై పలువురు పాల్గొని ప్రసంగించారు.



రాష్ట్ర మహాసభ సమావేశంలో మాట్లాడుతున్న బృందా కరత్

## ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

### సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కరత్

**సంగారెడ్డి బ్యూరో జనవరి 25 ప్రభాతవార్త :** రైతులు, కార్మికులు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల కొరకు నిరంతరం పోరాటం చేసేది సిపిఎం పార్టీని సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృంద కరత్ అన్నారు. సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు శనివారం సంగారెడ్డి లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బృందాకారత్ మాట్లాడుతూ ఎంతోమంది పోరాటయోధుల త్యాగ ఫలితమే, సిపిఎం ముందుకు నడిపిస్తున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు రాయితల కొరకు బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, గత 8 సంవత్సరాల కాలంలో 12 లక్షల రూపాయల రాయితీలను పెట్టుబడిదారులకు ఇచ్చిందని అన్నారు. కానీ అంగన్వాడి వర్కర్లకు మధ్యాహ్న భోజన కార్మికులకు ఆశా వర్కర్లకు ఇతర వర్గాల ప్రజలకు మేలు చేసే ఆలోచన చేయలేదని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో సిపిఎం చేపడుతున్న ప్రజా సమస్యలపై పోరాటం అభినందనీయమని అన్నారు. 12,500 ఎకరాల గురించి పోరాటం చేయడం అద్భుతం అని అన్నారు. సమావేశంలో సిపిఎం నాయకులు బీవీ రాఘవులు తమ్మినేని వీరభద్రం. రాములు వీరయ్య. నాగయ్య పాల్గొన్నారు.




## స్వచ్ఛంద సంస్థకు స్కూలు బస్సు అందించిన ఎల్ఐసీ

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** మేడ్చల్‌లోని స్ఫూర్తి ఫౌండేషన్‌కు ఎల్ఐసీ స్కూల్ బస్సు అందించింది. శనివారం జరిగిన ఒక కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ తేజస్వినికి ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్ స్కూల్ బస్సును అందజేశారు. ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ ఎల్ ఐసీ గోల్డెన్ జూబ్లీ ఫౌండేషన్ 2006 సంవత్సరంలో స్థాపించబడి విద్య మరియు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. ఆసుపత్రులు, పాఠశాల భవనాలు, లైబ్రరీ, కంప్యూటర్ సెంటర్, వృద్ధాశ్రమాలు, హాస్టల్ భవనాలు మొదలైన వాటి నిర్మాణాలకు సహకారాన్ని అందించినట్లు చెప్పారు. ఎల్ఐసీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఫౌండేషన్‌తో కలిసి పనిచేయడం సంతోషంగా ఉందన్నారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీవ్యాల్ మాట్లాడుత, ఈ పాఠశాలలో 180 మంది విద్యార్థులు ఉన్నారని, వారిలో 60 మంది అనాథలు క్యాంపస్‌లోనే ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయ్య, మధుసుధన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

### స్విస్ కంపెనీలను కోరిన మంత్రి శ్రీధర్‌బాబు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి25:** భారత్‌లో పరిశ్రమలను స్థాపించేందుకు అన్ని రకాలుగా తెలంగాణ అనుకూల రాష్ట్రమని, ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. శనివారం జూరిచ్ ఇన్నోవేషన్ పార్క్ వద్ద 40కి పైగా స్విస్ కంపెనీల ప్రతినిధులతో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూల పరిస్థితులు, ప్రభుత్వం తరఫున అందించే ప్రోత్సాహకాలను ఆయన పారిశ్రామికవేత్తలకు వివరించారు. కార్యక్రమంలో స్విస్ నేషనల్ కౌన్సిల్ సభ్యుడు నికోలస్ గుగ్గర్, భారత్‌లో స్విట్జర్లాండ్ రాయబారి హెచ్‌ఈ మాయా టిస్సాఫీ తదితరులు పాల్గొన్నారు.

## సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే

### బెనిఫిట్ షోల అనుమతిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కొత్త సినిమాల విడుదల సందర్భంగా ప్రదర్శించే బెనిఫిట్ షోలపై హైకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బెనిఫిట్ షోల అనుమతి విషయంలో ప్రభుత్వం సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం నడుచుకోవాలని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది. ప్రభుత్వం తరుపు న్యాయవాది వాదనలు విన్న హైకోర్టు సినిమాటోగ్రఫీ చట్టం ప్రకారం అర్ధరాత్రి 1.30గంటల నుంచి ఉదయం 8.40 గంటల మధ్య ఎలాంటిషోలకు అనుమతివద్దని, అలాగేఈకేసులో తదుపరి విచారణ ఫిబ్రవరి 21వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

## ముగిసిన ఎస్సీ వర్గీకరణ అధ్యయన పర్యటన

### ఫిబ్రవరి మొదట్లో ఏక సభ్య కమిషన్ నివేదిక

**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ, వారి స్థితి గతుల అధ్యయనం కోసం ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఆధ్వర్యంలోని ఏక సభ్య కమిషన్ తన విచారణను ముగించింది. రాష్ట్ర వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి తమ బహిరంగ విచారణను పూర్తి చేసింది. కమిషన్ బహిరంగ విచారణలో 9వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సాంఘిక సంక్షేమ శాఖకు 2 వేలు, కమిషన్ ఏర్పాటైన తర్వాత మరో 2 వేలు, జిల్లాల్లో 5 వేలకుపైగా దరఖాస్తులు అందాయి. వీటిలో ఎక్కువ భాగం తాము ఉన్నత విద్యకు దూరం అవుతున్న అంశం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో ఎస్సీ కులాల వర్గీకరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను ఫిబ్రవరి మొదటి వారంలో అందజేసేందుకు కమిషన్ కసరత్తు ప్రారంభించింది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్లు జారీ చేసేందుకు ఈ నివేదిక కీలకం కావడంతో తమకు ఇచ్చిన గడువు లోపే నివేదికను అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని అధికారులు వెల్లడించారు.

# 'అఖండ 2: తాండవం' సంయుక్త ఆన్ బోర్డ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ అఖండ 2: తాండవం కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. వారి మునుపటి బ్లాక్ బస్టర్ అఖండకు ఈ సీక్వెల్ యాక్షన్, ఇంటెన్స్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లనుంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట నిర్మించిన ఈ చిత్రాన్ని ఎం తేజస్విని నందమూరి సమర్పిస్తున్నారు. వెరీ ట్యాలెంటెడ్ సంయుక్త ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్‌గా ఎంపికయ్యారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న సంయుక్త కొన్ని హైప్రొఫైల్ ప్రాజెక్టుల్లో నటిస్తున్నారు. తన హీరోయిన్స్‌ని అద్భుతమైన పాత్రల్లో చూపించే బోయపాటి శ్రీను, సంయుక్తను చాలా క్రూషియల్ క్యారెక్టర్‌లో చూపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం జరుగుతోంది. సీక్వెల్‌ను భారీ బడ్జెట్‌తో బిగ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఎఎస్ ప్రకాష్. బాలకృష్ణ, బోయపాటి శ్రీను ఇద్దరికీ పాన్ ఇండియా స్థాయిలో మేడిన్ మూవీ అఖండ 2 ఇండియా అంతటా విడుదల కానుంది. సెప్టెంబర్ 25, 2025న దసరా సందర్భంగా థియేటర్లలోకి రానుంది.

నటీనటులు: గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, సంయుక్త, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: బోయపాటి శ్రీను, నిర్మాతలు: రామ్ ఆచంట, గోపీ ఆచంట బ్యానర్: 14రీల్స్ ప్లస్, సమర్పణ: ఎం తేజస్విని నందమూరి, సంగీతం: థమన్ ఎస్ డీఓపీ: సి రాంప్రసాద్, సంతోష్ డి డిటాకె ఆర్ట్: ఏఎస్‌ప్రకాష్, ఎడిటర్: తమ్మి రాజు, ఫైట్స్: రామ్‌లక్ష్మణ్, పీఆర్వో: వంశీ శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.




# 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్

మహంకాళి పిక్చర్స్ పతాకంపై భరత్‌చౌదరి, ప్రియాంక నాంది హీరో హీరోయిన్లుగా జె.మోహన్‌కాంత్ దర్శకత్వంలో మహంకాళి నాగ మహేష్ నిర్మించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మిషన్ 007' ట్రైలర్ లాంచ్ హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు మోహన్ కాంత్ మాట్లాడుతూ, మా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు విచ్చేసిన అందరికీ ధన్యవాదాలు. మధ్యప్రదేశ్ టూరిజం బోర్డ్ ఇక్కడ ఒక మీటింగ్ పెట్టారు. చిన్న సినిమాలు అక్కడకు వచ్చి షూటింగ్ చేసుకుంటే సబ్సిడీ కూడా ఇస్తామని చెప్పారు. నేను వెళ్లి లోకేషన్లు కూడా చూసుకున్నాను. ఆర్.వి. నన్ను చక్కగా గైడ్ చేశారు. లైన్ ప్రొడ్యూసర్ క్రియేటర్ డ్రీమ్స్ అధినేత సాఫ్‌ఖాన్ లేకపోతే మేం ఇంత హ్యాపీగా సినిమా కంప్లీట్ చేసుకునే వాళ్లం కాదు. హీరోయిన్ ప్రియాంకా అక్కడ పెట్టిన స్క్రీన్ టెస్ట్‌కు హాజరయ్యారు. తెలుగులో సింగిల్ టేక్‌లో 7డైలాగులు చెప్పి మమ్మల్ని ఆశ్చర్య పరిచారు. ఇక అమితాభ్ హిందీలో పెద్ద సినిమాలు చేస్తున్నా.. మా సినిమా అంగీకరించడం గొప్ప విషయం. నటి తనూ హట్కర్ అయితే నేపాలాలికి కోసం నిజంగా దెబ్బలు తిన్నది. సంగీత దర్శకుడు సుభాష్ చాలా కష్టపడ్డారు. మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన టూరిజం మినిస్టర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు. హీరో భరత్ అయితే సినిమా మొత్తం రిస్క్ తీసుకుని చేశారు. ఎందుకంటే దాదాపు అన్నీ రిస్క్ షాట్సే. సెకండ్ హీరోగా చేసిన వంశీకృష్ణ కూడా ఆమేజింగ్ హార్డ్ వర్కర్. ప్రతి ఆర్టిస్ట్, టెక్నీషియన్ ఇది తమ స్వంత ప్రొడక్షన్ అన్నట్టుగా పనిచేశారు. అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. మా నిర్మాత మహంకాళి నాగమహేష్ తొలి ప్రొడక్షన్ అయినప్పటికీ చెప్పిన దానికన్నా ఎక్కువ బడ్జెట్ అయినా, కాంప్రమైజ్ కాకుండా నిలబడ్డారు. అందరికీ నచ్చే మూవీ ఇది అన్నారు. నిర్మాత నాగమహేష్ మాట్లాడుతూ, ముందుగా మమ్మల్ని ఆశీర్వదించడానికి ఈ ఈవెంట్‌కు విచ్చేసిన పెద్దలకు నా ధన్యవాదాలు. మోహన్‌గారు లైన్ చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ ఫీలయ్యా.ముందుగా అనుకున్న బడ్జెట్‌ను క్రాస్ చేసి వెళుతున్నా.. సినిమా అవుట్‌పుట్ మీద ఉన్న నమ్మకంతో వెనక్కు తగ్గలేదు. యూనిట్ మొత్తం తమ స్వంత సినిమా భావించి పని చేశారు. ఖచ్చితంగా ప్రేక్షకుల్ని థ్రిల్‌కు గురి చేసే సినిమా అవుతుంది. మాకు అన్ని విధాలా సహకరించిన మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. హీరో భరత్ మాట్లాడుతూ, దర్శకులు మోహన్ గారు స్టోరీ చెప్పినప్పుడు ఆర్మీ బ్యాక్‌డ్రాప్ అనగానే భయం వేసింది. కానీ ఆయనలోని కాన్ఫిడెన్స్ చూసి నేను డేర్ చేశాను. ఆయన వెరీ ప్యాషనేట్. నిర్మాత నాగ మహేష్ దీన్ని ఒక హైబడ్జెట్ మూవీ రేంజ్‌కు తీసుకువెళ్లారు. వేరే నిర్మాత అయితే ఇంత క్వాలిటీగా అవుట్ పుట్ రావడం అసాధ్యం. ఆయన డైర్యానికి హ్యాట్సాఫ్. హీరోయిన్ ప్రియాంక, తను, వంశీకృష్ణ ఇలాఅందరూ ప్రాణం పెట్టి చేశారు.



# 'ఎల్.వై.ఎఫ్' టీజర్ లాంచ్

శ్రీహర్ష, కశిక కపూర్ జంటగా నటిస్తూ మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్ బ్యానర్లపై కిషోర్ రాఠి, మహేష్ రాఠి, ఏ రామస్వామి రెడ్డి నిర్మాతలుగా పవన్ కేతరాజు దర్శకత్వంలో వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. ఎస్పీ చరణ్, ప్రవీణ్, భద్రం, నవాబ్ షా, షకలక శంకర్, రఘుబాబు, రియాజ్, సంధ్య తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు. కథ తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ చిత్ర టీజర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, "శ్రీహర్ష, కశిక కపూర్ యువ జంటగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు వస్తున్న చిత్రం ఎల్ వై ఎఫ్. మంచికథతో వస్తున్న ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలి అని కోరుకుంటున్నాను. తీసే సినిమాలు ఎక్కువ బడ్జెట్లో కాకుండా మంచి కంటెంట్‌తో తక్కువ బడ్జెట్‌తో ఉంటే సినిమాలు బాగుంటాయి. ఎక్కువ బడ్జెట్ పెట్టి తర్వాత టికెట్ రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అడగడం కంటే తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ ఉన్న చిత్రాలు



ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం మంచిది. ఈ ఎల్ వై ఎఫ్ అనే చిత్రం అలా తక్కువ బడ్జెట్లో మంచి కంటెంట్ తో వస్తున్న చిత్రం. ఇటువంటి చిత్రాలను ప్రోత్సహించడంలో సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను ముందుంటాను. ఓటిటిలో అయినా థియేటర్లో అయినా తక్కువ బడ్జెట్‌తో వచ్చే చిన్న సినిమాలు మంచి విజయాన్ని సాధిస్తున్నాయి. కొత్త సినిమాలతో పోటీపడుతూ కలెక్షన్స్ వసూలు చేస్తున్నాయి. ఈ చిత్రం కూడా అదే విధంగా సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను" అన్నారు.

నటీనటులు: శ్రీహర్ష, కశిక కపూర్, ఎస్. పి. చరణ్, నవాబ్ షా, ప్రవీణ్, భద్రం, రఘుబాబు, షకలక శంకర్, రియాజ్, సంధ్య తదితరులు. టెక్నీషియన్స్: నిర్మాణం: మనీషా ఆర్ట్స్ అండ్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, అన్నపరెడ్డి స్టూడియోస్, నిర్మాతలు: కిషోర్ రాఠి, మహేష్ రాఠి మరియు ఏ. రామస్వామి రెడ్డి, రచన, దర్శకత్వం: పవన్ కేతరాజు సినిమాటోగ్రఫీ: శ్యామ్ కె నాయుడు సంగీతం: మణిశర్మ, యాక్షన్: కార్తిక్ క్రౌడర్ ఎడిటర్: ఆర్. కె కొరియోగ్రాఫీ: మోయిన్.

# వాస్తవాలు తెలుసుకుని రాయండి..

గత మూడు, నాలుగు రోజులుగా తెలుగు చిత్ర పరిశ్రమలోని కొందరు నిర్మాతల మీద ఐటీ దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ నిర్మాత దిల్ రాజు తన మీద జరిగిన ఐటీ దాడులు, మీడియాలో వచ్చిన ఆరోపణలు, కొందరు రాసిన రూమర్ల మీద స్పందించారు. ఈ క్రమంలో ఆయన ఏం చెప్పారంటే.. 'ఐటీ రైడ్స్ అనేవి కామన్‌గా జరుగుతుంటాయి. గతంలో అంటే 2008లో మాపై ఐటీ రైడ్స్ జరిగాయి. మళ్లీ ఇప్పుడు జరిగాయి. ఏ వ్యాపారంలో ఉన్న ఇలాంటి రైడ్స్ అప్పుడప్పుడు జరుగుతూనే ఉంటాయి. కానీ మీడియాలో కొందరు తెలిసీ తెలియక ఇష్టమొచ్చినట్టుగా వార్తలు రాశారు. ఖరీదైన డాక్యుమెంట్లు లభ్యం అయ్యాయని, కోట్ల రూపాయల నగదు లభ్యం అయ్యిందనే ప్రచారాలు చేశారు. కానీ అవన్నీ అవాస్తవాలే. మా అందరి దగ్గర కలిపి రూ.20 లక్షల నగదు మాత్రమే దొరికింది. వాటికి కూడా అన్నీ లెక్కలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ ఇలా అన్నింటికి సంబంధించిన పత్రాలు అడిగారు. అన్నింటినీ చూపించాం. అలాగే బంగారానికి లెక్కలు చూపించాం. ఎవరి దగ్గర ఎంత ఉండాలో అంతే ఉంది. గత ఐదేళ్లలో మేము ఎలాంటి ఆస్తులను కొనుగోలు చేయలేదు. ఆ విషయాన్ని ఐటీ అధికారులకు తెలియజేశాం.ఐటీ రైడ్స్‌కి పూర్తిగా సహకరించాం. సినీ పరిశ్రమలో బ్లాక్ మనీ అనేది లేదు. దాదాపుగా ఎనభై శాతం మంది ఆడియన్స్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటున్నారు. ఇక బ్లాక్‌మనీ ఎక్కడి నుండి వస్తుంది. అమ్మకు గత కొన్ని రోజులుగా జలుబు, దగ్గు ఉంది. ఐటీవాళ్ల దగ్గు ఎక్కువ కావడంతో ఆసుపత్రిలో జాయిన్ చేశాం. దాంతో ఆమెకు గుండెపోటు అంటూ వార్తలు రాశారు. లంగ్స్ ఇన్‌ఫెక్షన్ వల్ల కాస్త దగ్గు ఎక్కువైంది. ఆమె వయసు 81 ఏళ్లు, ఆమె పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. ఆసుపత్రి నుంచి ఇప్పటికే ఆమె డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చారు. మీడియాలో ఇలా తెలిసీ తెలియక ఇష్ట మొచ్చినట్టుగా రాస్తున్నారు. సెలెబ్రిటీలం కాబట్టి మా మీద ఎక్కువ క్యూరియాసిటీ ఉంటుంది. కానీ నిజాలు తెలుసుకుని రాయండి' అని అన్నారు.



నిర్మాత దిల్ రాజు



గాయత్రీ భరద్వాజ్ నయా లుక్

# 'గార్డ్-రివెంజ్ ఫర్ లవ్' టీజర్ రిలీజ్

అను ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అనసూయ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించగా.. జగ పెద్ది దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలోనూ ఆసక్తిని పెంచిన సంగతి తెలిసిందే. సీట్ ఎడ్జ్ థ్రిల్లర్, స్పైన్ చిల్లింగ్ అంశాలతో ఈ చిత్రం తెరకెక్కింది. ఇక తాజాగా రిలీజ్ చేసిన ఈ టీజర్‌లో సుశాంత్ పాత్రలో సెక్యూరిటీ గార్డుగా విరాజ్ రెడ్డి కనిపిస్తున్నాడు. ల్యాబ్, అందులోని దెయ్యం అంటూ ఇలా హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్ చేసిన టీజర్ అంద రినీ భయపెట్టేలా ఉంది. ఇక ఈ టీజర్‌లోని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ వెన్నులో వణుకు పుట్టించేలా ఉంది. విరాజ్ రెడ్డి లీలం యాక్షన్, డైలాగ్ డెలివరీ ఆకట్టుకునేలా ఉంది. టీజర్ చూస్తుంటే యాక్షన్‌ప్యాక్డ్ డ్రామాగా ఈ చిత్రం ఉండబోతోందని తెలుస్తోంది. లవ్ ట్రాక్‌ను కూడా ఈ టీజర్‌లో చూపించారు. సామ్‌సుశాంత్ ట్రాక్ యూత్‌కు నచ్చేలా, వారు మెచ్చేలా నే ఉంది. ప్రేమ పేరుతో ఊహించని శక్తులపై హీరో చేసే పోరాటాలు ఈ సినిమాకు హైలెట్ అయ్యేలా ఉన్నాయి. ఈ నుంచి ఫిబ్రవరిలో నెలలో 'గార్డ్ – రివెంజ్ ఫర్ లవ్' అనే చిత్రం రానుంది. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమా థ్రిల్లర్, హారర్ వంటి అంశాలతో రూపొందింది. విరాజ్ రెడ్డి లీలం ఈ మూవీలో హీరోగా నటించారు. ఈ సినిమాలో మిమీ లియొనార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. అను ప్రొడక్షన్స్ చిత్రానికి మార్క్ కెన్‌ఫీల్డ్ సినిమాటోగ్రాఫర్‌గా, సిద్ధార్థ్ సదాశివుని నేపథ్య సంగీత దర్శకుడిగా, రాజ్ మేడ ఎడిటర్‌గా పని చేశారు. ఈ మూవీకి ప్రణయ్ కాలేరు పాటలకు బాణీలను అందించారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో షూటింగ్ చేశారు. ప్రస్తు తం ఈ చిత్రం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకుంటోంది.

నటీనటులు: విరాజ్‌రెడ్డి లీలం, మిమీ లియోర్డ్, శిల్పా బాలకృష్ణ తదితరులు, సాంకేతిక బృందం: బ్యానర్: అను ప్రొడక్షన్స్, నిర్మాత: అనసూయ రెడ్డి, దర్శకుడు: జగ పెద్ది, నేపథ్య సంగీత దర్శకుడు: సిద్ధార్థ్ సదాశివుని, సంగీత దర్శకుడు: ప్రణయ్ కాలేరు, సినిమాటోగ్రాఫర్: మార్క్ కెన్‌ఫీల్డ్, మిక్సింగ్ అండ్ మాస్టర్: విస్టార్ అండ్ వాల్యూమ్ స్టూడియోస్, స్టంట్ డైరెక్టర్: పువెన్ పాండర్, ఎడిటర్: రాజ్ మేడ పీఆర్వో: వంశీ కాకా.



# నువ్వే కావాలి సాంగ్ విడుదల

మహబూబ్ దిల్ సే, శ్రీ సత్య కలిసి చేసిన ప్రైవేట్ ఆల్బమ్ యూత్ ఫుల్ సాంగ్ నువ్వే కావాలి లాంచ్ ఘనంగా జరిగింది. ఈ పాటకి సురేష్ బనిశెట్టి లిరిక్స్ అందించగా, భార్గవ్ రవడ డిఓపి, ఎడిటింగ్ మరియు డైరెక్షన్ అన్ని తానే అయ్యి ఈ సాంగ్‌ను చిత్రీకరించారు. ఈ సాంగ్ మనీష్ కుమార్ మ్యూజిక్ అందించి పాట పాడగా, వైష్ణ మాయ ఫిమేల్ వాయిస్‌కి ఆయనతో జతకట్టారు. యూరోప్‌లోని బార్సిలోన, మెక్సికో మరియు పారిస్ వంటి అద్భుతమైన లోకేషన్స్‌లో అందంగా చిత్రీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోహెల్, నోయెల్, రాహుల్ సిప్లిగంజ్, రోల్ రైడా, గౌతమ్ కృష్ణ, ప్రియాంక, సిరి హనుమంత్, గీతు రాయల్ మరియు ఇతర బిగ్ బాస్ సెలబ్రిటీలు మరియు క్రియేటివ్ హెడ్ క్రాఫ్ట్ చందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత చక్కగా ఆర్గనైజ్ చేసింది డైస్ ఆర్ట్ ఫిలిమ్స్. ఈ సందర్భంగా గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ, నాకు మెహబూబ్, శ్రీ సత్య బిగ్ బాస్ ముందు నుంచే తెలుసు. అదేవిధంగా భార్గవ్ తో నాకు ముందు నుంచే పరిచయం ఉంది. ఈ సాంగ్ చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఇప్పటివరకు నేను చూసిన ప్రైవేట్ ఆల్బమ్ సాంగ్స్ అన్నిట్లో కల్లా ఇది కచ్చితంగా బెస్ట్‌గా నిలబడుతుంది. అద్భుతమైన లోకేషన్స్‌లో చాలా బాగా ఈ సాంగ్‌ని చిత్రీకరించారు. మహబూబ్ టిక్ టాక్ మొదలుపెట్టి యూట్యూబ్ వరకు ఎన్నో వీడియోస్, సాంగ్స్ కష్టపడి చేసి ఈ స్థాయికి వచ్చాడు. ఈ టీం అందరికీ ఆల్ ద బెస్ట్ మరియు కంగ్రాట్స్ తెలియజేస్తున్నాను అన్నారు. సిరి హనుమంత్ మాట్లాడుతూ, మెహబూబ్ ది ముందు నుంచి కష్టపడే తత్వం. భాయ్ దొరికితే ఏ వీడియో సాంగ్ చేయాలనే ఆలోచిస్తూ ఉంటాడు. శ్రీ సత్య, మెహబూబ్ కలిసి సాంగ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సాంగ్‌ని నాకు ముందే చూపించారు. మంచి లోకేషన్స్‌లో చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఈ సాంగ్‌తో మెహబూబ్, శ్రీ సత్య, భార్గవ్, మనీష్‌కి మంచి మంచి పేరు తీసుకురావాలని ఇంకా పెద్ద పెద్ద ప్రాజెక్ట్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. ప్రియాంక జైన్ మాట్లాడుతూ, సాంగ్ చాలా బాగా ఉంది. ఈ సాంగ్ రిలీజ్ కోసం ఎంతో కాలం నుంచి వెయిట్ చేస్తున్నా. ఇవాళ ఈ సాంగ్ ఇంత గ్రాండ్‌గా లాంచ్ అవడం చాలా ఆనందంగా ఉంది. వాళ్లు ఈ సాంగ్ తీయడానికి ఎంత కష్టపడ్డారు నాకు తెలుసు. ప్రతిప్రేమ చాలా ఫ్రెష్‌గా అందంగా ఉంది.



# ఫిబ్రవరి 26న 'రాక్షస'

కన్నడ డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం రాక్షస. ఈ చిత్రాన్ని శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26న ఒరిజినల్ వెర్షన్ కన్నడతో పాటు తెలుగులోనూ రిలీజ్ చేయనున్నారు. గతంలో శివరాజ్ కుమార్ నటించిన వేద చిత్రాన్ని విడుదల చేసిన ఎంవీఆర్ కృష్ణ రాక్షస తెలుగు రైట్స్‌ను దక్కించుకున్నారు. కంచి కామాక్షి కోల్‌కతా కాళీ క్రియేషన్స్ బ్యానర్‌పై రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్‌ను శనివారం రిలీజ్ చేశారు. ఇందులో ప్రజ్వల్ దేవరాజ్ డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకున్నారు. కూతురుపై ఉన్న ప్రేమతో ఇందులో హీరో చేసిన చర్యలు సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నోబిన్ పాల్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా నిలిచింది. లోహిత్ హెచ్ దర్శకత్వం వహించిన ఈ టైమ్ లూప్ హారర్ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ సినిమాపై అంచనాలను పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేలా ఉంది.

ఈ సందర్భంగా నిర్మాత ఎంవీఆర్ కృష్ణ మాట్లాడుతూ, ఈ చిత్రం ప్రేక్షకులకు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుంది. ప్రజ్వల్ దేవరాజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పుడు ట్రైలర్‌కు మంచి ఆదరణ దక్కుతోంది. సినిమా కూడా అందరూ ఇష్టపడేలా ఉంటుంది. మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారు. బాగా ఈ చిత్రానికి కూడా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని నమ్మకం ఉంది అని చెప్పారు. ఈ చిత్రంలో అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం: నోబిన్ పాల్, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్.

చిత్రం: రాక్షస, నటీనటులు: డైనమిక్ ప్రిన్స్ ప్రజ్వల్ దేవరాజ్, అరుణ్ రాథోడ్, శ్రీధర్, గౌతమ్, సోమశేఖర్, విహాన్ కృష్ణ, జయంత్ తదితరులు. బ్యానర్: కంచి కామాక్షి కోల్‌కతా కాళి క్రియేషన్స్, నిర్మాత: ఎం వి ఆర్ కృష్ణ, సినిమాటోగ్రఫీ: జైబిన్ పి జాకబ్, సంగీత దర్శకుడు: నోబిన్ పాల్ దర్శకుడు: లోహిత్ హెచ్ పీఆర్వో: హర్ష



# మై సౌత్ దివా కేలండర్ 2025 లాంచింగ్ ఈవెంట్

ప్రముఖ ఫోటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటోకర్ రూపొందించిన ప్రతిష్టాత్మకమైన సౌత్ దివా కేలండర్ ద్వారా ఇప్పటికే పలువురు హీరోయిన్స్ పరిచయమై.. అగ్రతేణిలో ఉన్నారు. తాజాగా 2025 కేలండర్‌ను 12 మంది స్టార్స్‌తో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరోయిన్స్ శ్రియా శరన్, కేథరిన్ థెరిస్సా, కాజల్ అగర్వాల్, మాళవికా శర్మ, తాన్య హోప్, ఐశ్వర్య కృష్ణ, కుషిత కొల్లాపు, వినాలీ భట్నాగర్, రియా సచ్ దేవ్, కనిక మాన్, పలక్ అగర్వాల్‌తో ఈ కేలండర్‌ను హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కేలండర్ ఫౌండర్ మనోజ్ కుమార్ కటోకర్, భారతి సిమెంట్స్ మార్కెటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డితోపాటు ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్, దర్శకులు కరుణ కుమార్, సుజనా రావు ముఖ్య అతిథులుగా హాజరై తమ విషెస్ తెలియజేశారు. ఈ సందర్భంగా, మై సౌత్ దివా క్యాలెండర్ ఫౌండర్, ఫోటోగ్రాఫర్ మనోజ్ కుమార్ కటోకర్ మాట్లాడుతూ, 'మా క్యాలెండర్‌ను తొమ్మిది ఏళ్లుగా సపోర్ట్ చేస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. 12 మంది హీరోయిన్స్‌తో కూడిన ఈ కేలండర్ అందరికీ నచ్చుతుందని భావిస్తున్నా. మా కేలండర్ ద్వారా ఇప్పటికే కొత్తవారిని మోడల్స్‌గా పరిచయం చేశాం. అలాగే కొంత మంది హీరోయిన్స్‌గా మంచి గుర్తింపును అందుకున్నారు. ఈ ఏడాది మరో ఐదుగురిని ఇంట్రడ్యూస్ చేస్తున్నాం. ఈ జర్నీలో నాకు సపోర్ట్‌గా నిలిచిన మా పార్ట్‌నర్స్ భారతి సిమెంట్స్, కియారా జ్యువెలర్, ఈరా క్లినిక్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు" అని చెప్పారు. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ జ్ఞాన శేఖర్ మాట్లాడుతూ, 'ఈ కేలండర్‌లోని కలర్స్ చాలా బాగున్నాయి. మనోజ్ చాలా డెడికేటెడ్‌గా వర్క్ చేస్తారు' అని చెప్పారు. డైరెక్టర్ కరుణ కుమార్ మాట్లాడుతూ, 'పలాస' మూవీ ట్రైలర్ మనోజ్ నాకు చేసిన సపోర్ట్ మర్చిపోలేనిది. ఆయనతో నాకు పదేళ్ల జర్నీ ఉంది.



ఇప్పటికీ నా సినిమాల్లో హీరోయిన్స్ కోసం ఆయన రిఫరెన్స్ తీసుకుంటాను. ఈ సందర్భంగా 'పలాస' చిత్రాన్ని మార్చి 6న రీ రిలీజ్ చేయాలని ప్రకటిస్తున్నా' అని చెప్పారు. దర్శకురాలు సుజనారావు మనోజ్‌కి బెస్ట్ విషెస్ తెలియజేశారు.



# ప్రపంచానికి దిక్సూచిగా భారత్ ఎన్నికల వ్యవస్థ

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత ప్రజాస్వామ్య వ్యవస్థప్రపంచంలోనే అత్యంత ప్రాచీనమైన వ్యవస్థ అని అభివర్ణిస్తూ ఇపుడు మనదేశాన్నే అనుసరిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆమె ఎన్నికల ప్రక్రియను సజావుగా సాఫీగా నిర్వహించిన అధికారులకు అవార్డులు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఎన్నికల వ్యవస్థను ఇపుడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయని ఆమె గుర్తుచేసారు. ఆధునిక ప్రపంచంలో భారతప్రజాస్వామ్య వ్యవస్థ విశిష్ట గుర్తింపు కలిగిన వ్యవస్థ అని అన్నారు. మన ప్రజాస్వామ్యవ్యవస్థ ప్రాచీనకాలం ఎన్నికల్లోనే రుజువయిందన్నారు. ఈసారి ఎన్నికల్లో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారని ఇదే మన సమాజానికి దేశాభివృద్ధికి నిదర్శనమన్నారు. 85 ఏళ్ల దాటిన వారికి కూడా ఈసారి ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లుచేయడం, దివ్యాంగ ఓటర్లు, మారుమూల గ్రామాల్లోని గిరిజనులుసైతం ఓటుహక్కు వేసుకునే విధంగా ఏర్పాట్లుచేయడం మన ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు నిదర్శనమని ముర్ము పేర్కొన్నారు. ఎన్నికలసంఘం స్థాపించిన రోజును ప్రతి ఏటా కూడా 2011నుంచి జాతీయ ఓటర్ల దినోత్సవంగా పరిగణిస్తున్నారు. ఓటర్లను చైతన్య పరచడం, యువ ఓటర్లకు ఓటుహక్కు ప్రాధాన్యతవివరించడం వంటివి ఎన్నికల సంఘం కొనసాగిస్తోంది. ఈ ఎన్నికల ప్రక్రియకు అను సంధానం అయిన బాధ్యతలు, ఆలోచనలు అన్నీ కూడా మనప్రజాస్వామ్య వ్యవస్థ వివిధ కోణాలకు నిదర్శనమని అన్నారు. ఎన్నికల సంఘం విడుదలచేసిన ప్రతిజ్ఞ ఈసందర్భంగా పౌరులకు మార్గనిర్దేశనంచేస్తుందన్నారు. ఓటర్లు కూడా చైతన్యవంతులయి తమకు నచ్చినవారిని ఎన్నుకోవాలనుకోవడం కంటే సమాజాభివృద్ధికి కృషిచేసేవారన్న నమ్మకం ఉన్నవారిని ఎన్నుకునేందుకు ప్రాధాన్యత నివ్వాలనిసూచించారు. ఎలాంటిప్రలోభాలకు లొంగకూడదని ఆమె హితబోధ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్, ఇతర కమిషనర్లు, జిల్లాలు, రాష్ట్రాల ముఖ్య కార్యనిర్వహణాధికారులు పాల్గొన్నారు.



# యమునా నది మూడేళ్లలో ప్రక్షాళన

## ఢిల్లీ కోసం బిజెపి మూడో మేనిఫెస్టో

**న్యూఢిల్లీ, జనవరి 26:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ఎవరికి వారు హామీల వర్షం కురిపిస్తున్నారు. బిజెపి అయితే ఎట్టి పరిస్థితులోనూ ఈ సారి పాలన పగ్గాలుచేపట్టేందుకు అన్ని శక్తియుక్తులు ఉపయోగిస్తోంది. సీనియర్ బిజెపినాయకుడు కేంద్ర హోం మంత్రి బిజెపి చివరి హామీ పత్రాన్నిశనివారం విడుదలచేసారు. యమునా నదిని మూడేళ్లలోనే ప్రక్షాళనచేయడం 1700 అనధికార కాలనీలకు యాజమాన్య హక్కులు కల్పించడం, గిగ్‌వర్కర్లు, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలుచేస్తామని ప్రకటించారు. ఈసందర్భంగా అమిత్‌షా ఆప్ సుప్రీమో అరవింద్ కేజ్రీవాల్‌పై విమర్శలు చేసారు. ఆయనొక అబద్ధాల పుట్ట అని ఎన్నికల హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని, ప్రజలకు ద్రోహంచేస్తున్నారని ఇలాంటి అబద్ధాల కోరులు, విద్రోహకారులను ఎన్నికల్లో తొలగించాలని కోరారు. బిజెపి తనమేనిఫెస్టోలో ఏడాదికి నాలుగువేలరూపాయల వరకూ ఉచిత రవాణాకు హామీ ఇచ్చింది. ఢిల్లీ మెట్రోలో ఈసౌకర్యం కల్పిస్తోంది. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డు వ్యవస్థనుప్రవేశపెడుతోంది. కేంద్రమంత్రి తన హామీల్లో కాలనీలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు అవసరమైన లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థికసాయం అందిస్తామని ప్రకటించారు. అలాగే మరికొన్ని కొత్త పథకాలను కూడా గిగ్ వర్కర్లు, కార్మికులకోసం ప్రకటించారు. గిగ్ వర్కర్స్ సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి పదిలక్షల బీమాతోపాటు ఐదులక్షల ప్రమాద బీమా కూడా కల్పిస్తామని ప్రకటించారు. 50వేల ఉద్యోగాల ఖాళీలను పారదర్శక విధానంలో భర్తీచేస్తామని, 20 లక్షలకుపైగా స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంతేకాకుండా ఢిల్లీలో గ్రాండ్ మహాభారత్ కారిడార్‌ను ఏర్పాటుచేస్తామని తెలిపారు. కేంద్రం ఇప్పటివరకూ ఢిల్లీలోని రోడ్లు భవనాలపై రూ.15వేలకోట్లు ఖర్చుచేసిందని, ఎయిర్‌పోర్టులను ఆధునీకరణకే రూ.21వేల కోట్లు వ్యయంచేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం భారీ మొత్తం ఖర్చుచేయకపోతే ఢిల్లీలో నివసించే మౌలికవసరులే ఉండేవికాదని అమిత్‌షా చెప్పారు. కేజ్రీవాల్ హయాంలో మున్నెన్నడూ లేని విధంగా అవినీతి పెరిగిపోయిందన్నారు. కుంభకోణాలమయం అయిందన్నారు.

# మమతాకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇస్తారు?

## ట్రాన్స్‌జెండర్ సన్యాసిని హేమాంగి సఖి ప్రశ్నలు



**మహాకుంభ్‌నగర్(యుపి), జనవరి 25:** ఒకప్పటి బాలివుడ్ అందాల తార మమతా కులకర్ణి సన్యాసం తీసుకున్న సంగతి తెలిసిందే. ప్రయాగ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ఆమె సన్యాస దీక్షను స్వీకరించారు. కాషాయ వస్త్రాలు నుదుటిపై తిలకం, కాంతిమాల ధరించి మమతా కులకర్ణి కొత్తలుక్‌లో దర్శనమించారు. మహామండలేశ్వర్‌గా పట్టాభిషేక సమయంలో మమతా కులకర్ణి చాలాఎమోషనల్‌గా కనిపించారు. ఆమె మహాదేవుడు, వమాకాళి ఆజ్ఞమేరకు సన్యాసం స్వీకరించినట్లు తెలిపారు. ఇకపై ఆమెను శ్రీమాయి మమతానంద్‌గిరిగా కూడా పేరును ప్రకటించారు. కిన్నార్ అఖారాలో ఆచార్య మహామండలేశ్వర్ లక్ష్మీనారాయణ త్రిపాఠి సమక్షంలో మమతా కులకర్ణి సన్యాసినిగా దీక్ష తీసుకున్నారు. అయితే ఆమెను మహామండలేశ్వర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి. కిన్నార్ అఖారాలోమమతను చేర్చుకోవడంపై ట్రాన్స్‌జెండర్ జగద్గురు కిన్నార్ మహామండలేశ్వర్ హేమాంగి సఖి ప్రశ్నలు లేవనెత్తారు. మమతా కులకర్ణి గత వివాదాలతోపాటు మహామండలేశ్వర్‌గా నియమించడంపై ఆమె పట్టుబట్టారు. మమతా పబ్లిసిటీకోసమే ఇదంతాచేస్తున్నారన్నారు. ఆమె గతమంతా అందరికీ తెలుసునని, డ్రగ్స్ కేసులో జైలుకు వెళ్లివచ్చారని గుర్తుచేసారు. చాలాకాలం తర్వాత ఆమె భారత్‌కు రావడం మహాకుంభమేళాలో పాల్గొనడం సన్యాసిగా ఎందుకు మారిందో తెలియాలని సమగ్ర దర్యాప్తుచేయాలని హిమాంగి డిమాండ్ చేసారు. ఆమెకు మహామండలేశ్వర్ హోదా ఎలా ఇచ్చారని సనాతన ధర్మానికి ఏంచెప్పాలనుకుంటున్నారని హేమాంగి సఖి ప్రశ్నించారు. మమతా కులకర్ణిఇకి ఆ అర్హత లేదని ఆమెకు ఆ హోదా ఎందుకు వచ్చారని అనైతికచర్య అని ఆగ్రహం వ్యక్తంచేసారు. మమతా కులకర్ణి 90వ దశకంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. 1991లో నాన్బరల్ తమిళసినిమాతో రంగప్రవేశంచేసింది. తర్వాత హిందీ, కన్నడ, తెలుగు, బెంగాలీ, మలయాళ సినిమాల్లోను నటించింది. 2016లో రూ. 2వేల కోట్లడ్రగ్స్ కేసులో ఇరుక్కుంది. చాలాసంవత్స రాలపాటు గడిచిన కేసులో మమతా కులకర్ణికి గత ఏడాది ఆగస్టులో బాంబే హైకోర్టు ఊరట కల్పించింది. 2016లో కెన్యాలోని అంతర్జాతీయ డ్రగ్ రింగ్‌లో జరిగిన సమావేశానికి కులకర్ణి తన భాగస్వామి విక్కీగోస్వామి ఇతర సహనిందితులతో కలిసి హాజరయ్యారన్న ఆరోపణలున్నాయి. ఈకేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించగా సుదీర్ఘ విచారణ తర్వాత కోర్టు క్లీన్‌చిట్ ఇచ్చింది.

# హమాస్ చెర నుంచి మరో నలుగురు బందీలు విడుదల

**జెరూసలేం, జనవరి 25:** గాజా కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం నలుగురు మహిళా బందీలను శనివారం హమాస్ విడుదల చేసింది. ఆ నలుగురి పేర్లు కరీనా అరీవ్, డానియెల్ గిల్‌బోవా, నామా లెవి, లిరిఅల్బాజ్. ఇందుకు ప్రతిగా 100కుపైగా పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ విడిచిపెట్టనుంది. ప్రస్తుతం విడుదలైన వారు మహిళా సైనికులు. గాజా సరిహద్దుకు సమీపంలోని నహల్ ఓజ్ మిలిటరీ బేస్‌నుంచి వారిని 2023,అక్టోబరు7న హమాస్ బంధించి తీసు





కెళ్లింది. తాజాగా ఆ నలుగురుని మిలిటరీ యూనిఫామ్‌లో తీసుకొచ్చి, రెడ్‌క్రాస్‌కు అప్పగించగా వారిని ఇజ్రాయెల్‌కు తీసుకెళ్తున్న వాహనం గాజాను వీడిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

# అమెరికా రక్షణశాఖ మంత్రిగా పీట్ హెగ్సెత్

## ధ్రువీకరించిన సెనెట్




**వాషింగ్టన్, జనవరి 25:** ఫాక్స్ న్యూస్ అధినేతల్లో ఒకరైన పీట్ హెగ్సెత్‌ను అమెరికా రక్షణ శాఖ మంత్రిగా యుఎస్ సెనేట్ ధ్రువీకరించింది. ఎంపిక కోసం జరిగిన ఓటింగ్‌లో అనుకూలంగా 50ఓట్లు రాగా, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ హెగ్సెత్‌కు టై బ్రేకింగ్ ఓటు వేయడంతో నాటకీయ పరిణామాల మధ్య ఆయన రక్షణశాఖ మంత్రిగా ఎంపికయ్యారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆయన అధికారం చేపట్టకముందే నవంబర్‌లోనే పీట్ హెగ్సెత్‌ను రక్షణ మంత్రిగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలోనే హెగ్సెత్‌పై ఆయన తల్లి గతంలో చేసిన విమర్శలు ఇప్పుడు తెరపైకి వచ్చాయి. మహిళలతో తన కుమారుడి ప్రవర్తనపై ఆమె సంచనల ఆరోపణలు చేశారు. స్వలాభం కోసం స్త్రీలను చులకన భావంతో చూస్తూ వారిపై అవాస్తవాలు మాట్లాడే వ్యక్తి అని దుయ్యబట్టారు. పీట్ హెగ్సెత్ రెండో భార్య సమంతను చాలా హించేవాడని,అతడి ప్రవర్తతో తామంతా ఎంతో విసిగిపోయామని పేర్కొన్నారు. హెగ్సెత్ తనను లైంగికంగా వేధించాడని ఓ మహిళ ఆరోపణలు చేయడంతో ఆయన ఎన్నిక వివాదాస్పదమయింది. 2017 అక్టోబర్‌లో పీట్ హెగ్సెత్ తనను లైంగికంగా వేధించారని ఓ మహిళ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. కాలిఫోర్నియాలోని ఓ హోటల్‌లో తన ఫోన్‌ను హెగ్సెత్ లాక్కున్నారని, తలుపులు మూసివేశారని, బయటకు వెళ్లనీయలేదని వివరించారు. తనపై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలను ఆయన ఖండించారు. ఇద్దరి మధ్య అంగీకారంతోనే కలిశామని, అక్కడ తప్పేమీ జరగలేదని వివరణ ఇచ్చారు. మరోవైపు ఆయన ఆర్థిక దుర్వినియోగం, మద్యపానంచేసి ఉద్యోగానికి రావడం వంటి ఆరోపణలు వచ్చాయి. ఆయన మాజీ కోడలు సైతం హెగ్సెత్‌పై పలు ఆరోపణలు చేశారు. తనను, తన అత్తగారిని ఆయన తరచూ అసభ్య పదజాలంతో దూషించేవారని రక్షణమంత్రి బాధ్యతలు చేపట్టే అర్హత హెగ్సెత్‌కు లేదని దుయ్యబట్టారు. కాగా ఒకప్పుడు తాను తప్పులు చేసినప్పటికీ ప్రస్తుతం తనలో మార్పు వచ్చిందని ఆయన సంజాయిషీ ఇచ్చుకున్నారు. రక్షణమంత్రిగా అమెరికా సైన్యాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతానన్నారు.

# రాణాతోపాటే మరికొందరు నిందితులపై భారత్ నజర్!



**న్యూఢిల్లీ, జనవరి 25:** ముంబయి ఉగ్రదాడుల సూత్రధారి తహావ్వుర్ హుస్సేన్‌రాణాను భారత్‌కు రప్పించేందుకు మార్గం సులువయింది. ఇదే క్రమంలో మరికొందరు ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారులు, ఆర్థిక నిందితులను కూడా భారత్‌కు రప్పించాల్సిన అవసరం ఎంతో ఉంది. అమెరికా సుప్రీంకోర్టు రాణా అప్పగింతను ఆమోదించిన క్రమంలో ఇటు బ్రిటన్, కెనడా, ఇతర దేశాల్లో తలదాచుకుంటున్న ఉద్దేశ్యపూర్వక నిందితులను భారత్‌కు రప్పించాల్సిన అవసరం కూడా ఎంతో ఉంది. అమెరికాతోపాటుమరికొన్ని దేశాలు ఆర్థికనేరగాళ్లకు స్వర్గధామాలుగా నిలిచాయి. రాణాతోపాటే భారత్‌కు ఇప్పటికీ అనేకమంది విదేశాల్లో తలదాచుకుంటున్న నేరగాళ్లను రప్పించేందుకు అన్ని రకాల మార్గాలను అనుసరిస్తోంది. భారత్‌చట్టాల్లోని లొసుగుల ఆధారంగా వారు పరారయి ఇతర దేశాల్లో తలదాచుకుంటున్నారు. మొత్తం నిందితుల్లో మూడోవంతు అమెరికాలోనే తలదాచుకుంటున్నారు. వీరిలో ఆరుగురు కీలక నిందితులున్నారు. పాకిస్తానీ కెనడా వ్యాపారి రాణా ముంబయి దాడులకు కీలక సూత్రధారి. నాటిదాడుల్లో 160 మందికిపైగా చనిపోయారు. 2008 దాడులపట్ల ఆయనకు పూర్తి సమాచారం ఉంది. 2009లో ఆయన్ను డెన్మార్క్‌లోని ఆయన ప్లాట్‌లోనే అరెస్టు చేసారు. లష్కరేతాయిబాకు మద్దతుగా ఉంటున్నారన్న ఆరోపణలపై శిక్ష కూడా పడింది. ఇక తాజాగా అమెరికా కోర్టు భారత్‌కు అప్పగించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఖలిస్తానీ ఉగ్రవాది అర్షదీప్‌సింగ్ గిల్ అలియాస్ అర్షదల్లా పైనా భారత్ నజర్ ఉంది. కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. 50 హత్యకేసుల్లో నిందితుడు. హత్య, సొమ్ములకోసం దాడ దౌర్జన్యం వంటి కేసులున్నాయి. 2004లోనే ఆతడిని ఉగ్రవాదిగా ప్రకటించారు. ఐఎస్ఐ పాకిస్థానీ నిఘా సంస్థకు అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తున్నాడు. గత అక్టోబరులో దల్లాను అరెస్టు చేసారు. అప్పటినుంచి భారత్ ఆతడిని తమ అధీనంలోకి తీసుకురావాలన్న పట్టుదలతో ఉంది. అన్మోల్ బిష్ణోయ్ ఈపేరు భారత్‌లోనే కాదు విదేశాల్లోకూడా మారుమోగుతోంది. లారెన్స్ బిష్ణోయ్ తమ్ముడు అయిన అన్మోల బిష్ణోయ్ మాఫియా గ్యాంగ్‌నే నడుపుతున్నాడు. జైలునుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాడు. పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా, రాజకీయ నేత బాబా సిద్దికీ కేసుల్లో నిందితుడు. అమెరికాలో ఎలాంటి డాక్యుమెంట్లులేకుండా ఉన్నాడన్న అభియోగాలపై అరెస్టుచేసారు. ఇపుడు ఆకేసు ఆధారంగానే భారత్‌కు రప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అదేవిధంగా మద్యం వ్యాపారి కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ అధినేతగా నడిచిన విజయ్‌మాల్యా 9వేల కోట్ల రుణ ఎగవేత కేసు ఎదుర్కొంటున్నాడు. 2016లోనే భారత్ వదిలి లండన్‌కు పరారయ్యారు. 2019లో ఉద్దేశ్యపూర్వక ఎగవేతదారుగా కేంద్రం ప్రకటించింది. సుదీర్ఘ న్యాయపోరాటం జరుగుతోంది. సిబిఐ కోర్టు మరో 180 కోట్ల రుణ బకాయిల ఎగవేతకేసులో మళ్లీకేసు నమోదు చేసింది. ఇక వజ్రాల వ్యాపారి నీరవ్‌మోడీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. ఆయన మేనమామ మెహుల్‌చోక్సీ ఇద్దరూ కలిసి పంజాబ్‌నేషనల్ బ్యాంకులో 14వేల కోట్ల రూపాయల మేరకు మోసంచేసినట్లు తేలింది. కేసులు నమోదయ్యే నాటికే ఆయన లండన్‌లో కనిపించాడు. 2018లో భారత్‌ను వదిలివెళ్లిన నీరవ్ అప్పటినుంచి లండన్‌లోనే ఉంటూ అక్కడ అరెస్టు అయ్యాడు. ఇపుడు యుకె జైలు ఊచలు లెక్కపెడుతున్నాడు. అదేవిధంగా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ప్రమోటర్ సౌరభ్‌చంద్రాకర్ కూడా విదేశాల్లోనే తలదాచుకుంటున్నాడు. 2023లో ఆతడిని మనీలాండరింగ్ ఆరోపణలకింద అరెస్టు చేసారు. అయితే ఆతడిని అప్పటినుంచి గృహనిర్బంధంలో మాత్రమే దుబాయ్ అధికారులు ఉంచినట్లు తేలింది. ఈ సాకుతో ఇపుడు ఆతడిని భారత్‌కు రప్పించేందుకు దౌత్యపరమైన ప్రయత్నాలు ప్రారంభించారు.

# గ్రీన్‌లాండ్ కోసం ట్రంప్ తీవ్ర ప్రయత్నం



## డెన్మార్క్ ప్రధానికి బెదిరింపులు

**వాషింగ్టన్, జనవరి 25:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్, డెన్మార్క్ ప్రధానమంత్రి మెటె ఫ్రెడెరిక్సన్ మధ్య వాగ్వాదం జరిగిందని తెలుస్తోంది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాలపాటు సాగిన ఫోన్‌కాల్‌లో తన అభిప్రాయాలను అధ్యక్షుడు ట్రంప్ ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనం వెల్లడించింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్ ఆలోచన చేస్తున్నామని ట్రంప్ పేర్కొనగా దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని అమ్మడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చి చెప్పారు. తన ప్రతిపాదనను తిరస్కరించడంతో ట్రంప్ ఆమెతో దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని అధికారులు తెలిపారు. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని వెల్ల డించగా మరికొందరు మాత్రం డెన్మార్క్ తిర స్కరణతో అమెరికా నుంచి చర్యలు ఉండవచ్చు నేమో అనే ఆందోళన వ్యక్తం చేశారు. డెన్మార్క్ ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఈ ఫోన్ కాల్‌లో హెచ్చరించినట్లు ఆ కథనం పేర్కొంది. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయం ప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవాలన్న తన మన సులో మాటను ట్రంప్ చెప్పడం ఇదే తొలిసారి కాదు. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. అంతకు ముందు అధ్యక్షుడు హ్యారీ ట్రుమాన్ ఈ ద్వీపం కొనుగోలును ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేం దుకు సిద్ధమైనా, డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదు. భవిష్యత్తులో అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. గ్రీన్‌లాండ్‌లో రాగి,లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగాఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. గ్రీన్‌లాండ్ ఖనిజ సంపద విలువసుమారు 1.1ట్రిలియన్ డాలర్లుగా ఉండవచ్చని ఫైనాన్షియల్ టైమ్స్ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో జాతీయవాదం, ప్రజాస్వామ్యం, అంతర్జాతీయ చట్టాల దృష్ట్యా ఒక దేశాన్ని కొనుగోలు చేయడం అంత సులభమేమీ కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



# హర్యానాలో బిఎస్పీ నేత హత్య

## కారులో వెళ్తుండగా దారుణం

**చండీగఢ్, జనవరి 25:** కారులో వెళుతున్న బిఎస్పీ నేతపై కొందరు సాయుధులు కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. దీంతో బిఎస్పీ నేత హత్యపై ఆ పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హర్యానాలోని నరైన్‌గఢ్‌లో ఈ సంఘటన జరిగింది. హర్యానాలోని అంబాలాకు చెందిన బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి హర్బిలాస్‌సింగ్ రజ్జుమజ్రా శుక్రవారం రాత్రి తన స్నేహితులైన పునీత్, గుగల్‌తో కలిసి కారులో ప్రయాణించారు. కాగా, నరైన్‌గఢ్ ప్రాంతంలో సాయుధ వ్యక్తులు ఆ కారుపై కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో హర్బిలాస్‌సంగ్ రజ్జుమజ్రా, ఆయన స్నేహితుడు పునీత్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. చండీగఢ్‌లోని పిజిఐఎంఇఆర్‌కు వారిని తరలించారు. చికిత్స పొందుతూ హర్బిలాస్‌సింగ్ అర్థరాత్రి వేళ మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. పునీత్‌కు ప్రాణాపాయం లేదని చెప్పారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో నరైన్‌గఢ్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన రజ్జుమాజ్రా హత్యపై బిఎస్పీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. హంతకులను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హర్యానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాగా, హర్బిలాస్‌సింగ్‌పై కాల్పులకు సంబంధించిన విడియోక్లిప్‌ను కాంగ్రెస్‌నేత రణ దీప్ సింగ్‌సుర్జేవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హర్యానా సిఎం నయాబ్‌సింగ్‌సైనీని ఆయన విమర్శించారు. బిజెపి ఎక్కడ అధికారంలో ఉంటే అక్కడ నేరాలు ప్రబలుతాయని ఆరోపించారు.

# మహాయుతి ఎన్నికలు చట్టబద్ధం కానేకాదు: కాంగ్రెస్ నేతల ధ్వజం



**ముంబయి, జనవరి 25:** బిజెపి ఆధ్వర్యంలోని మహాయుతి ప్రభుత్వం మహారాష్ట్రలో సహేతుకంగా ఎన్నికయిన ప్రభుత్వం కాదని అనేకమంది ఓటర్లను తప్పించారని, ఓటర్ల జాబితాల్లో అనేక అవకతవకలకు పాల్పడి ఇతర పార్టీల ఓటరు పేర్లను తొలగించి గద్దెనెక్కారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గత ఏడాది నవంబరులో జరిగిన ఎన్నికలు ఎంతమాత్రం చట్టబద్ధంగా జరిగిన ఎన్నికలు కాదన్నారు. కాంగ్రెస్ డేటా అనలిటిక్స్ విభాగం ఛైర్‌పర్సన్ ప్రవీణ్ చక్రవర్తి మహారాష్ట్ర మాజీ సీఎం పృథ్వీరాజ్ చవాన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం కానేకాదన్నారు. సహేతుకమైన ఎన్నికల ప్రక్రియ అనుసరించలేదని అన్నారు. శతాధికవర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ మాత్రమే భారతకు స్వాతంత్ర్యసముపార్జనకోసం పోరాటం చేసిందని అంతేకాకుండా భారత్‌కు రాజ్యాంగబద్ధమైన గణతంత్ర దేశంగా తీర్చిదిద్దింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. 48 లక్షల కొత్త ఓటర్లు జాబితాలోకి వచ్చారని, అదే 2019 ఎన్నికల్లో అయితే కేవలం 32 లక్షలమంది మాత్రమే చేరారని గుర్తుచేసారు. ఈ కొత్త ఓటర్లందరూ కేవలం ఒకే ఒక్క పార్టీకోసం చేరినవారని వారంతా కూడా మహాయుతి తరపున ఓటుహక్కు నమోదుచేసుకున్నవారన్నారు. ఇదొక మిష్టరీ అని ఎంతమాత్రం సరైన పద్ధతి కాదని చక్రవర్తి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో చూస్తే మహాయుతికి అసెంబ్లీ ఎన్నికల్లో 72 లక్షలకుపైగా ఓట్లు వచ్చాయని అన్నారు. కేవలం 24 లక్షలమంది మాత్రమే ఎంవిఎకు ఓటువేసారన్నారు. అయితే మహాయుతికి 72లక్షల ఓట్లు రావడం వింతగా ఉందన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎంవిఎకు 48 సీట్లలో 30 స్థానాలు లభించాయని, అదే శాసనసభ ఎన్నికల్లో అధికార మహాయుతికి 288స్థానాల్లో 230 స్థానాలు వచ్చాయని గుర్తుచేసారు. బిజెపి 132స్థానాలు, శివసేన 57, ఎన్సీపీ41 స్థానాల్లోను గెలిచిన సంగతి తెలిసిందే. ఓట్ల మాయాజాలంతోనే మహాయుతి అధికారంలోకి వచ్చిందని, ప్రజల మనస్సులను గెలుచుకోలేకపోయిందని కాంగ్రెస నేతలు దుయ్యబట్టారు.



# భారతీయులను కాపాడిన పాక్ అధికారికి పౌర పురస్కారం

**ఇస్లామాబాద్, జనవరి 25:** గత సంవత్సరం జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా తీవ్ర ఇక్కట్లు కలగడంతో దాదాపు 1,300 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి ఎందరో యాత్రికులను కాపాడిన పాకిస్థాన్‌కు చెందిన అధికారి ఆసిఫ్ బషీర్‌కు ఆ దేశం మూడో అత్యున్నత పౌర పురస్కారం 'సితారే-ఇంతియాజ్' ప్రదానం చేసింది. పాకిస్థాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఈ అవార్డును ఆయనకు బహూకరించారు. గతేడాది నిర్వహించిన హజ్ యాత్రకు ప్రపంచ దేశాల నుంచి ఎందరో యాత్రికులు హాజర య్యారు. తీవ్రమైన ఎండలు, ఉక్కపోత, వడ గాలుల వల్ల వారిలో చాలామంది అనారోగ్యానికి గురయ్యారు. 1,300 మందికిపైగా మృతి చెందినట్లు సౌదీ అధికారిక వర్గాలు ప్రకటించాయి. ఆ సమయంలో ఆసిఫ్ బషీర్.. మీనాలో హజ్ అసిస్టెంట్‌గా విధుల్లో ఉన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లిన పలువురు యాత్రికులకు ఆయన తన బృందంతో కలిసి ప్రథమ చికిత్స అందించారు. 17 మంది భారతీయులు సహా 26 మందిని ఆయనతోపాటు బృంద సభ్యులు భుజాలపై ఎత్తుకుని ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలను నిలిపారు. ఇందుకుగానూ పాకిస్థాన్ మూడో అత్యున్నత పౌర పురస్కారం అందుకున్నారు.

# భారత్ కస్టడీకి ముంబయి దాడుల సూత్రధారి తహవూర్ రాణా..

## అప్పగింతకు యుఎస్ సుప్రీంకోర్టు గ్రీన్ సిగ్నల్



**వాషింగ్టన్, జనవరి 25:** దేశ వాణిజ్య రాజధాని ముంబయిలో భీకర ఉగ్రదాడి తలుచుకుంటే ఇప్పటికీ వణుకు పుడుతుంది. నాటి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను అమెరికా నుంచి భారత్ తీసుకొచ్చే ప్రయత్నం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. అతడిని న్యూఢిల్లీకి అప్పగించేందుకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ మేరకు రాణా రివ్యూ పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. తహవూర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. 26/11 ముంబయి దాడుల్లో కీలక సూత్రధారి. ప్రస్తుతం లాస్‌ఏంజెలెస్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని తమకు అప్పగించాలంటూ కొంతకాలంగా భారత్ పోరాడుతోంది. దీన్ని సవాల్ చేస్తూ తహవూర్ రాణా పలు ఫెడరల్ కోర్టులను ఆశ్రయించగా ఆయా న్యాయస్థానాలు అతడి అభ్యర్థనను తిరస్కరించాయి. శాన్‌ఫ్రాన్సిస్కోలోని యుఎస్ కోర్టు ఆఫ్ అప్పీల్‌లోనూ చుక్కెదురైంది. దీంతో చివరి ప్రయత్నంగా గతేడాది నవంబరు 13న అమెరికా సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్ వేశాడు. ఈ పిటిషన్‌ను కొట్టివేయాలని ఇటీవల అమెరికా ప్రభుత్వం న్యాయస్థానానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు 20 పేజీల అఫిడవిట్ దాఖలు చేసింది. దీన్ని పరిశీలించిన సుప్రీంకోర్టు రాణా అభ్యర్థనను తిరస్కరించింది. దీంతో అతడిని భారత్‌కు అప్పగించేందుకు మార్గం సుగమమైంది. న్యాయపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత మరికొన్ని నెలల్లో అతడిని భారత్‌కు అప్పగించే అవకాశాలున్నాయి.

26/11 దాడులకు ముందు ఆ కుట్రకు మాస్టర్ మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి రాణా సహకరించినట్లు చెబుతున్నారు. దాదాపు 15 యేళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయం. ముంబయిలో ఉగ్ర వాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది. ఉగ్ర దాడులు, కుట్రపై రాణా, హెడ్లీపై కేసులు నమోదు చేశారు. 26/11 దాడులు జరిగిన యేడాది తర్వాత షికాగో ఎఫ్‌బిఐ అధికా రులు రాణాను అదుపులోకి తీసుకొన్నారు.

పాకిస్థాన్ ఉగ్రవాదులు 2008 నవంబరు 26న రాత్రి పాక్ నుంచి కొలాబా సముద్రతీరానికి చేరి ముంబయిలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత బృందాలుగా విడిపోయిన ఉగ్రవాదులు అత్యంత రద్దీగా ఉండే ఛత్రపతిశివాజీ మహారాజ్ టెర్మినస్ రైల్వేస్టేషన్‌లోకి చొరబడ్డారు.వెంటనే వారి చేతుల్లో ఉన్న ఎకె-47 తుపాకులతో తూటాల వర్షం కురిపించారు.వరుసగా 12చోట్ల దాడులు జరిగాయి. దాదాపు 60గంటలపాటు సాగిన ఆ మారణహోమంలో 166మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 18మంది భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. మృతుల్లో కొందరు విదేశీయులు ఉన్నారు.

# భారత్ స్టార్‌ల మధ్య పోటీ





## డేంజర్‌లో ముగ్గురు ఆటగాళ్ల కెరీర్


### టీ20లో ఇకపై వీరి రీఎంట్రీ డౌట్


**న్యూఢిల్లీ:** భారత జట్టులో స్థానం సంపాదించడం ఎల్లప్పుడూ కష్టమే. టీమిండియాలో చోటు కోసం ఎంతోమంది ప్లేయర్లు ఎదురుచూస్తున్నారు. ఐపీఎల్ వచ్చినప్పటి నుంచి ఆటగాళ్ల మధ్య చాలా పోటీ ఉంది. ఇప్పుడు ప్రతి స్థానానికి అనేక ఎంపికలు ఉన్నాయి. అందుకే ప్రతి ఆటగాడు తన స్థానాన్ని కాపాడుకోవడానికి స్థిరమైన ఆటను ప్రదర్శించాల్సిన అవసరం ఏర్పడింది. ఇప్పటికే స్థానం సంపాదించిన ప్లేయర్లు తమ స్థానాన్ని కాపాడుకోవడానికి తంటాలు పడుతున్నారు. రీప్లేస్‌మెంట్స్‌గా ఎంపికైన ఆటగాళ్లు టీ20 టీమ్‌లో తమకు వచ్చిన అవకాశాలను చక్కగా ఉపయోగించుకున్నారు. అందుకే వారు ఇప్పుడు ప్రధాన ఆటగాళ్లకు సమస్యగా మారారు. ఎందుకంటే, ఇప్పుడు వారి పునరాగమనం అంత సులభం కాదు. ఈ క్రమంలో ప్రస్తుతం టీ20 జట్టులో తిరిగి రీ ఎంట్రీ ఇచ్చేందుకు కష్టపడుతున్న ముగ్గురు ఆటగాళ్ల గూర్చి తెలుసుకుంటే టీమిండియాలో సంజు శాంసన్‌కు, రిషబ్ పంత్‌కు మధ్య పోటీ ఎదురైంది. సంజు రాకతో రిషబ్ పంత్ రీ ఎంట్రీని కష్టంగా మార్చుతోంది. టెస్టు ఫార్మాట్‌లో రిషబ్ పంత్ సాధించినంత విజయాలు వన్డే, టీ20ల్లో అందుకోలేకపోయాడు. అయినప్పటికీ, టీ20లో ఈ ఆటగాడిపై భారత్ నిరంతరం విశ్వాసం వ్యక్తం చేసింది. అయితే, ఇప్పుడు టీమిండియాకు సంజూ శాంసన్ రూపంలో అద్భుతమైన వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ దొరికాడు. శాంసన్‌కి ఇప్పుడు రెగ్యులర్ అవకాశాలు అందుకుంటూ ఓపెనర్‌గా దూసుకుపోతున్నాడు. గతేడాది కూడా ఈ ఫార్మాట్‌లో భారత్ తరపున మూడు సెంచరీలు సాధించాడు. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణ రికార్డు ఉన్న పంత్ మళ్లీ టీ20 జట్టులోకి రావడం అంత సులువు కాదు. ఇక యశస్వి జైస్వాల్‌కు అభిషేక్ శర్మ నుండి ఇబ్బందులు పెరుగుతున్నాయి.

యశస్వి ఒకప్పుడు టీ20లో క్రమం తప్పకుండా ఆడేవాడు. అయితే కొంతకాలంగా అతను కూడా భారతదేశం కోసం పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. అతని స్థానంలో అభిషేక్ శర్మకు అవకాశం లభిస్తోంది. ఈ ఆటగాడు తన ప్రదర్శనతో నిరంతరం అందరినీ ఆకట్టుకుంటున్నాడు. అభిషేక్‌కు ఆరంభం నుంచి వేగంగా పరుగులు సాధించే సత్తా ఉంది. తాజా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టీ20 అద్భుత ప్రదర్శన చేశాడు. ఇటువంటి పరిస్థితిలో ఇప్పుడు యశస్వి తిరిగి రావడానికి అభిషేక్ సవాలును అధిగమించవలసి ఉంటుంది. కాగా కుల్దీప్ యాదవ్‌కు వరుణ్ చక్రవర్తి ముప్పుగా తయారయ్యాడు. కుల్దీప్ యాదవ్ చివరిసారిగా గతేడాది ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ తరపున టీ20 మ్యాచ్ ఆడాడు.









Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.